RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

శనివారం 23.03.2024 | సంపుటి : 10 సంచిక : 253 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

స్కామ్‌లో భారీ మొత్తంలో చేతులు మారాయి • కేసులో ప్రధాన సూత్రధారి కేజ్రీవాల్

కవితతో నేరుగా మాట్లాడినట్టు ఈడీ అధికారుల వెల్లడి • కేజ్రీవాల్‌ను కోర్టులో ప్రవేశ పెట్టిన అధికారులు దేశసేవకే నా జీవితం అంకితం • కోర్టుకు వెళుతూ కేజ్రీవాల్ వ్యాఖ్య • అరెస్ట్‌పై సుప్రీంలో కేసు ఉపసంహరణ ఢిల్లీ సీఎం అరెస్ట్‌తో హస్తినలో ఉత్కంఠ • అసెంబ్లీ సమావేశాలు రద్దుచేసిన ఆ రాష్ట్ర ప్రభుత్వం

ఢిల్లీ మద్యం కేసులో కోర్టు తీర్పు అనంతరం ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను కస్టడీలోకి తీసుకున్న ఈడీ అధికారులు

న్యూఢిల్లీ(జనంసాక్షి): లిక్కర్ కేసులో అరెస్టయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు రౌస్ అవెన్యూ కోర్టు ఆరు రోజుల కస్టడీ విధించింది. దీంతో ఈ నెల 28 వరకు కేజ్రీవాల్‌ను ఈడీ కస్టడీకి తీసుకుని విచారించనుంది. ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించి విచారణ నిమిత్తం గురువారం నాడు కేజ్రీవాల్ నివాసానికి వెళ్లిన ఈడీ అధికారులు.. రాత్రి వరకు విచారణ జరిపి ఆయన్ను అరెస్టు చేశారు. శుక్రవారం ఉదయం రౌస్ అవెన్యూ కోర్టులో కేజ్రీవాల్‌ను హాజరుపరిచారు. ఈ సందర్భంగా విచారణ నిమిత్తం కేజ్రీవాల్‌ను 10 రోజుల పాటు కస్టడీకి అప్పగించాలని ఈడీ కోరింది. కాగా, ఆరు రోజుల కస్టడీకే

మిగతా 2లో..

అరెస్టుపై సీఈసీని కలవాలని ఇండియా కూటమి నేతల నిర్ణయం

దిల్లీ(జనంసాక్షి): మద్యం విధానానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టు చేయడం చర్చనీయాంశమైంది. ఈ అరెస్టును విపక్ష 'ఇండియా' కూటమి నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ క్రమంలోనే వీరు

మిగతా 2లో..

కవితకు బెయిల్ ఇవ్వలేం

ట్రయల్ కోర్టుకు వెళ్లాలని సూచించిన సుప్రీం ధర్మాసనం

న్యూఢిల్లీ(జనంసాక్షి): సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవితకు ఎదురుదెబ్బ తగిలింది. బెయిల్ కోసం ట్రయల్ కోర్టునే ఆశ్రయించాలని సుప్రీం ధర్మాసనం సూచించింది. తన అరెస్ట్ చట్టవిరుద్ధమంటూ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం ధర్మాసనం విచారణ నిర్వహించింది. రాజ్యాంగ ఉల్లంఘనలకు సంబంధించి కవిత లేవనెత్తిన అంశాలను గతంలో విజయ్ మదన్ లాల్ కేసుకు సుప్రీం ధర్మాసనం జత చేసింది. రాజ్యాంగ ఉల్లంఘనలకు సంబంధించిన అంశాలను మాత్రమే విచారణ జరుపుతామని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రతివాదులకు

మిగతా 2లో..

ప్రతిపక్షాలు లేకుండా చేసేందుకే కేంద్రం కుట్ర

కేజ్రీవాల్ అరెస్టుపై స్పందించిన మాజీ సీఎం కేసీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): దిల్లీ ముఖ్యమంత్రి కేజీవ్రాల్ అరెస్టు రాజకీయ ప్రేరేపితమని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. ఆయన అరెస్టు..దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి రోజుగా అభివర్ణించారు. ప్రతిపక్షాలను లేకుండా చేయాలనే ఏకైక లక్ష్యంతో భాజపా పనిచేస్తోందని విమర్శించారు. హేమంత్ సోరెన్, కవిత అరెస్టులు ఇందుకు నిదర్శనమన్నారు. ఈడీ, సీబీఐ, ఐటీలను కేంద్రం పావులుగా వాడుకుంటోందని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటి చర్యలను భారాస తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. అక్రమ కేసులను వెనక్కి తీసుకొని, అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మద్యం విధానంతో ముడిపడిన మనీలాండరింగ్ కేసులో అరవింద్ కేజీవ్రాల్‌ను గురువారం రాత్రి ఆయన అధికార నివాసంలో

పునర్వినియోగం దిశగా ఇస్రో కీలక అడుగు

'రీయూజబుల్ లాంచ్ వెహికల్' ప్రయోగం సక్సెస్

బెంగళూరు(జనంసాక్షి): అంతరిక్షంలోకి ఉపగ్రహాలను ప్రయోగించిన వాహక నౌకలను మళ్లీ వినియోగించే ప్రక్రియలో ఇస్రో మరో ముందడుగు వేసింది. ఇస్రో తయారు చేసిన 'రీయూజబుల్ లాంచ్ వెహికల్' అటానమస్ ల్యాండింగ్ ప్రయోగాన్ని విజయవంతంగా చేపట్టింది. శుక్రవారం ఉదయం కర్ణాటకలోని చిత్రదుర్గ జిల్లా ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్ (ఏటీఆర్) దీనికి వేదికైంది. దీంతో దేశ సాంకేతిక సామర్థ్యాలను విస్తృతం చేసుకోవడంతో పాటు అంతరిక్ష యాత్రల ఖర్చును భారీగా తగ్గించుకునేందుకు

మిగతా 2లో..

అధికారం మత్తు లాంటిదే

చట్టబద్ధ అరెస్టులపై మాట్లాడలేం • అన్నా హజారే సన్నాయి నొక్కులు

దిల్లీ(జనంసాక్షి): మద్యం విధానం కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు కావడంపై ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నా హజారే స్పందించారు. మద్యం అంశానికి దూరంగా ఉండాలని గతంలో పలుమార్లు హెచ్చరించానని చెప్పారు. కానీ, మరింత సంపాదించాలన్న ఉద్దేశంతో ఆయన ఏకంగా ప్రత్యేక విధానాన్నే తీసుకొచ్చారని తెలిపారు. కేజ్రీవాల్ అరెస్టును నిరసిస్తూ, పలు విపక్ష పార్టీలు ఆయనకు మద్దతు ప్రకటిస్తున్న తరుణంలో హజారే వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. కేజ్రీవాల్ గతంలో నాతో కలిసి పని చేశారు. మద్యానికి వ్యతిరేకంగా తన గళం వినిపించారు. అలాంటిది ఇవాళ మద్యం విధానాన్ని తీసుకొచ్చి చిక్కుల్లో పడ్డారు. ఆయన అరెస్టు కావడం చాలా బాధగా ఉంది. కానీ, ఇప్పుడేం చేయగలం. చట్టం ప్రకారం ఏది జరిగినా ఎదురుచెప్పలేం" అని హజారే పేర్కొన్నారు. 2011లో హజారే నేతృత్వంలో అవినీతి వ్యతిరేక ఉద్యమం జరిగింది. ఈ పోరాటం నుంచే ఆమ్‌ఆద్మీ పార్టీ ఆవిర్భవించింది. హజారే మాత్రం మొదటి నుంచి పార్టీకి దూరంగా ఉంటూ వచ్చారు. పలు అంశాల్లో బహిరంగంగానే విమర్శలు గుప్పించారు. కానీ, ఆయనకు కేజ్రీవాల్ ఎలాంటి కౌంటర్లు ఇచ్చేవారు కాదు. దిల్లీ మద్యం విధానం గురించి అన్నాహజారే గతంలోనూ తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. ఈ మేరకు తన బాధను వివరిస్తూ 2022లో సీఎం కేజ్రీవాల్‌కు లేఖ కూడా రాశారు. " మీరు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నేను రాస్తున్న మొదటి లేఖ ఇది.

మిగతా9లో..

మెదక్ నుంచి

వెంకట్రామిరెడ్డి..

నాగర్ కర్నూల్ నుంచి

ప్రవీణ్ కుమార్

లోకసభకు మరో ఇద్దరు బీఆర్ఎస్ అభ్యర్థులను ఖరారు చేసిన గులాబీ బాస్ కేసీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో కచ్చితంగా గులాబీ జెండా పాతాల్సిందేనని భావిస్తున్న బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వ్యూహ రచన చేస్తున్నారు. ఓ వైపు సిట్టింగ్ ఎంపీలు.. మరోవైపు ఎమ్మెల్యేలు, కీలక నేతలు కారు దిగి హస్తం, కాషాయ గూటికి వెళ్లిపోతున్న పరిస్థితిలో ఆచితూచి అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. మరోవైపు అభ్యర్థుల దొరక్క బీఆర్ఎస్ నానా తిప్పలు పడాల్సి వచ్చింది. దీంతో ఎమ్మెల్యేలుగా ఓడిన, మాజీ మంత్రులను.. ఇతర పార్టీల నుంచి వచ్చిన.. అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు ఆశించి భంగపడిన నేతలకు టికెట్లు ఇచ్చే పనిలో బీఆర్ఎస్ నిమగ్నమైంది. ఇప్పటికే పలువురు ఎంపీ

మిగతా9లో..

లంచానికి మరిగి

రెవెన్యూ అధికారుల వేధింపులు

రైతు బలవన్మరణం

జనగామ జిల్లాలో ఘటన

జనగామ(జనంసాక్షి): జనగామ జిల్లాలో రెవెన్యూ అధికారుల వేధింపులకు ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన బచ్చన్నపేట మండలం పడమటి కేశవాపురం గ్రామంలో చోటు చేసుకుంది. పడమటి కేశావపురం గ్రామానికి చెందిన రైతు రఘుపతి తన ఎకరం భూమి రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. రిజిస్ట్రేషన్ కోసం సీనియర్ అసిస్టెంట్ సుమన్, సర్వేయర్ రవీందర్ కలిసి రూ. 4 లక్షలు వసూళ్లు చేశారు. రైతు రఘుపతి నుంచి రూ. 4 లక్షలు తీసుకొని రెండేండ్లు గడుస్తున్నప్పటికీ రిజిస్ట్రేషన్ చేయలేదు. అప్పుగా డబ్బులు తెచ్చానని, తిరిగి

మిగతా 2లో..

ఎన్నికల నేపథ్యంలో ప్రవేశ పరీక్షల్లో మార్పులు

మే 7, 8వ తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షల నిర్వహణ

9,10,11తేదీల్లో ఇంజనీరింగ్ విభాగం పరీక్షలు

జూన్ 5, 6వ తేదీల్లో ఐసెట్ పరీక్ష

హైదరాబాద్(జనంసాక్షి): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో జరగాల్సిన పలు ఎంట్రన్స్ టెస్టుల తేదీల్లో మార్పులు జరిగాయి. తెలంగాణ ఎంసెట్ పరీక్షను షెడ్యూల్ కంటే ముందుగానే నిర్వహించాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. అలాగే ఐసెట్ పరీక్షను ఒక్క రోజు పోస్ట్‌పోన్ చేసింది. ముందుగా అనుకున్న

మిగతా 2లో..

దానం నాగేందర్‌కు హైకోర్టు నోటీసులు

మరో ఐదుగురు ఎమ్మెల్యేలకు కూడా

ఎన్నికల్లో తప్పుడు అఫిడవిట్లు

కాంగ్రెస్ పిటిషన్‌ను కొట్టేసిన హైకోర్టు

న్యూఢిల్లీ(జనంసాక్షి): తమ పార్టీ ఆదాయపు పన్ను చెల్లింపుపై ఐటీ విభాగం చేపట్టిన పునఃపరిశీలనను కొట్టివేయాలని కోరుతూ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్‌ను దిల్లీ హైకోర్టు నేడు కొట్టేసింది. దీన్ని జస్టిస్ యశ్వంత్ వర్మ, జస్టిస్ పురుషీంద్ర కుమార్ కౌరవ్‌లతో కూడిన బెంచ్ విచారించింది. అనంతరం తీర్పు వెలువరిస్తూ

మిగతా 2లో..

బీజేపీ నాలుగో జాబితా

తమిళనాడు విరుధునగర్ నుంచి నటి రాధిక పోటీ

న్యూఢిల్లీ(జనంసాక్షి): సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో భారతీయ జనతా పార్టీ స్పీడ్ పెంచింది. తమ పార్టీ అభ్యర్థులను వరుసగా ప్రకటిస్తోంది. ఇప్పటికే మూడు విడతలుగా 275 మంది అభ్యర్థుల పేర్లను ఖరారు చేసిన బీజేపీ.. ఇప్పుడు నాలుగో విడత అభ్యర్థులను ప్రకటించింది. నాలుగో విడతలో 15 మంది ఎంపీ అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఈ జాబితాలో ముఖ్య

మిగతా 2లో..

మోదీకి భూటాన్ అత్యున్నత పౌర పురస్కారం

తొలి విదేశీ ప్రభుత్వాధినేతగా ఘనత

థింపూ(జనంసాక్షి): భారత ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం భూటాన్ అత్యున్నత పౌర పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ ది డ్రూక్ గ్యాల్పో'ను అందుకున్నారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యేల్ వాంగ్‌చుక్ దీన్ని ప్రదానం చేశారు. దీంతో ఈ పురస్కారాన్ని అందుకున్న తొలి విదేశీ ప్రభుత్వాధినేతగా నిలిచారు. ఈ అవార్డును మోదీకి 2021లోనే ప్రకటించారు. ఇరుదేశాల సంబంధాలను బలోపేతం చేయడంతోపాటు కొవిడ్ సమయంలో 5 లక్షల టీకాలను అందజేయడం వంటి చర్యలకు గుర్తింపుగా ఇచ్చారు. ఈ అవార్డు అందుకోవడం గౌరవంగా ఉందని,

మిగతా 2లో..

హైదరాబాద్‌లో డ్రగ్స్ సరఫరా గోడౌన్‌పై దాడులు

రూ.9 కోట్ల విలువైన నిషేధిత మెపీడ్రిన్ స్వాధీనం • సిగరెట్లలో పెట్టి విదేశాలకు తరలిస్తున్నట్లు గుర్తింపు

హైదరాబాద్(జనంసాక్షి): ఇటీవల కాలంలో నిషేధిత డ్రగ్స్ సరఫరాపై డ్రంగ్ కంట్రోల్ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. నగరంలో పలు చోట్ల తనిఖీలు చేసిన అధికారులు నకిలీ మందులు తయారు చేస్తూ విక్రయిస్తున్న గోడౌన్‌లపై దాడులు నిర్వహించి మందులను సీజ్ చేస్తున్నారు. తాజాగా నిషేధిత డ్రగ్స్ తయారు చేస్తున్న కంపెనీపై డ్రంగ్ కంట్రోల్ అధికారులు దాడులు చేశారు. హైదరాబాద్ శివారులో ఈ ఘటన

మిగతా 2లో..

అవి డ్రగ్స్ కాదు.. రొయ్యల మేత

బ్రెజిల్ నుంచి కొనుగోలు చేశాం

సంధ్యా ఆక్వా ఎక్స్‌పోర్టు వెల్లడి

విశాఖ కేసులో కీలక మలుపు

విశాఖపట్టణం(జనంసాక్షి): వైజాగ్ డ్రగ్స్ కంటైనర్ కేసు కీలక మలుపు తిరిగింది. కంటైనర్‌లో ఉన్న స్టాక్ డ్రగ్స్ కాదని సంధ్యా ఆక్వా ఎక్స్‌పోర్టు యాజమాన్యం తెలుపుతోంది. రొయ్యల మేత కోసం బ్రెజిల్‌లో ఈస్ట్ కొనుగోలు చేశామని.. కంటైనర్‌లో

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
23.03.2024

హైదరాబాద్‌లో డ్రగ్స్ సరఫరా గోడౌన్‌పై దాడులు

చోటు చేసుకుంది. దాదాపు 9 కోట్ల రూపాయల విలువు చేసే డ్రగ్స్‌ను డ్రగ్ కంట్రోల్ అధికారులు స్వాధీనం పరుచుకున్నారు. బొల్లారంలోని ఫ్యాక్టరీలో డ్రగ్స్ తయారు చేస్తున్నట్లుగా ఇంటర్ పోల్ సమాచారం అందింది. వెంటనే ఇంటర్ పోల్ సహాయంతో పీఎస్ఎన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో డ్రగ్ కంట్రోల్ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ క్రమంలో కంపెనీలో నిషేధిత డ్రగ్స్ తయారు చేస్తున్నట్లుగా అధికారులు గుర్తించారు. దాదాపు 90 కిలోల మెపీడ్రిన్ డ్రగ్స్‌ను డ్రగ్ కంట్రోల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గత పది సంవత్సరాల నుంచి డ్రగ్స్ తయారు చేసి విదేశాలకి తరలిస్తున్న కస్తూరి రెడ్డి నల్లపొడిని అరెస్ట్ చేశారు. సిగరెట్ ప్యాకెట్లలో డ్రగ్స్‌ను పెట్టి విదేశాలకు తరలిస్తున్నట్లు గుర్తించారు. కొంత వరకు హైదరాబాదులో కూడా డ్రగ్స్ సప్లై చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. డ్రగ్స్ పట్టుబడటంపై డ్రగ్ కంట్రోల్ అధికారి కమలహాసన్ రెడ్డి మాట్లాడుతూ.. ఇంటర్ పోల్ సహాయంతో డ్రగ్స్ రాకెట్టు గుట్టురట్టు చేశామని తెలిపారు. పీఎస్ఎన్ కంపెనీ పలు దేశాలకు డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నట్లుగా సమాచారం ఉందని కమలహాసన్ రెడ్డి వెల్లడించారు. సిగరెట్ ప్యాకెట్లలో డ్రగ్స్‌ను పెట్టి పదేళ్ల నుండి విదేశాలకు, బయటకు సప్లయి చేస్తున్నట్లు గుర్తించారు. నిందితుడిని డ్రగ్స్ కంట్రోల్ అధికారులు శుక్రవారం అరెస్టు చేశారు. హైదరాబాద్ నగర శివారు ఐడిఎ బల్లారంలో డ్రగ్స్ తయారుచేస్తున్నట్లు సమాచారం అందడంతో శుక్రవారం ఉదయం పిఎస్ఎన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో డ్రగ్ కంట్రోల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అక్కడ నిషేధిత డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు గుర్తించి 90 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పదేళ్ల నుంచి డ్రగ్స్‌ను తయారుచేసి విదేశాలకు తరలిస్తున్న కస్తూరిరెడ్డిని అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంలో పూర్తిస్థాయిలో విచారణ చేపడతామని అధికారులు తెలిపారు.

అవి డ్రగ్స్ కాదు.. రొయ్యల మేత

ఎలాంటి డ్రగ్స్ లేవని స్పష్టం చేసింది. కంటైనర్‌లో డ్రగ్స్ లేవని నిరూపిస్తామని స్పష్టం చేసింది. సీబీఐ విచారణకు పూర్తిగా సహకరిస్తామని తెలిపింది. అయితే, ఇప్పటికే పలు దఫాలుగా డ్రగ్ డిటెక్షన్ పరీక్షలు చేసిన సీబీఐ అధికారులు.. మరోసారి పరీక్షలు చేయనున్నారు. మెజిస్ట్రేట్ ఎదుట 140 శాంపిల్స్‌ను పరీక్షించనున్నారు. రిపోర్టు వచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోవాలని సీబీఐ అధికారులు భావిస్తున్నారు. కంటైనర్‌లో ఉన్నవి డ్రగ్స్ అని నిర్ధారణ అయితే వీరభద్రరావు, కోటయ్య చౌదరిని సీబీఐ అదుపులోకి తీసుకునే అవకాశం ఉంది. కాగా, వైజాగ్ సీపోర్టులో డ్రగ్స్ బయటపడ్డ కేసులో సీబీఐ అధికారుల విధి నిర్వహణకు లోకల్ అధికారులు ఆటంకం కలిగించారని జరుగుతున్న ప్రచారంపై వైజాగ్ సీపీ రవిశంకర్ స్పందించారు. దర్యాప్తును ప్రభుత్వ అధికారులు అడ్డుకున్నారన్నది అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు. ఈ కేసును పూర్తిగా సీబీఐ దర్యాప్తు చేస్తుందని తెలిపారు. ఇంటర్‌పోల్ సమాచారంతో సీబీఐ సోదాలు నిర్వహించిందని వైజాగ్ సీపీ వెల్లడించారు. సీబీఐ అధికారుల వినతితోనే లోకల్ అధికారులు అక్కడికి వెళ్లారని తెలిపారు. నార్కోటిక్స్‌పై విశాఖ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారని ఆయన పేర్కొన్నారు. వేల ఎకరాల్లో గంజాయి పంటను ధ్వంసం చేశామని తెలిపారు. విద్యాసంస్థల్లో తరచూ సోదాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నిందితులను ఎప్పటికప్పుడు అరెస్టు చేస్తున్నామని చెప్పారు.

ప్రతిపక్షాలు లేకుండా చేసేందుకే కేంద్రం కుట్ర

ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల పక్రియ ప్రారంభమైన నేపథ్యంలో దర్యాప్తు సంస్థ చేపట్టిన ఈ చర్యను ఆప్ నేతలతో పాటు విపక్షాలు తీవ్రంగా ఖండించాయి.

కేజ్రీవాల్‌కు ఈడీ కస్టడీ

కోర్టు అనుమతించింది. ఈ నెల 28న మధ్యాహ్నం 2 గంటలకు కోర్టులో హాజరుపరచాలని ఆదేశించింది. అంతకుముందు మద్యం కేసులో కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు నేడు రౌజ్ అవెన్యూ ప్రత్యేక కోర్టులో హాజరుపర్చారు. ఆయనను 10 రోజుల పాటు కస్టోడియల్ రిమాండ్‌కు అప్పగించాలని దర్యాప్తు సంస్థ కోరింది. ఈ కేసులో కేజ్రీవాల్ ప్రధాన సూత్రధారి అని ఈడీ వాదనలు వినిపించింది. మద్యం విధానంతో వచ్చిన లాభాలను ఆమ్‌ఆద్మీ పార్టీ నిధుల కింద ఉపయోగించుకున్నట్లు ఆరోపించింది. దీనిపై ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం ఆరు రోజుల కస్టడీకి అనుమతిచ్చింది

రూ.100 కోట్లు కాదు.. రూ.600 కోట్లు

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కింగ్‌పిన్ కేజ్రీవాల్ అని ఇడి అధికారులు తెలిపారు. ఇది కేవలం వందకోట్ల వ్యవహారం కాదని, లంచాల్లో భాగస్వామ్యం కూడా తోడు కావడంతో ఈ మొత్తం కనీసం 600కోట్లు ఉంటుందని ఇడి కోర్టుకు తెలియచేసింది. గురువారం రాత్రి అరెస్టయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ అధికారులు ప్రవేశపెట్టారు. ఈ కేసులో ప్రశ్నించేందుకు కేజ్రీవాల్‌ను 10 రోజులపాటు కస్టడీకి అప్పగించాలని జడ్జిని ఈడీ కోరింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితుడిగా ఉన్న అరవింద్ కేజ్రీవాల్‌ను గురువారం రాత్రి 9:05 గంటలకు అరెస్టు చేశామని, 24 గంటల్లోపు అతడిని జడ్జి ముందు హాజరుపరిచినట్టు ఈడీ పేర్కొంది. రిమాండ్ కోరుతూ దరఖాస్తు ఇచ్చామని, అన్ని నిబంధనలను పాటించి కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశామని ఈడీ అధికారులు కోర్టుకు వెల్లడించారు. కేజ్రీవాల్ అరెస్టుపై బంధువులకు కూడా సమాచారం అందించామని, అరెస్టుకు సంబంధించిన ఆధారాలను 28 పేజీల్లో రాతపూర్వకంగా అందజేశామని వివరించారు. అరెస్టు పంచనామా కూడా తమ వద్ద ఉందని ఈడీ తరపు న్యాయవాదులు కోర్టుకు వెల్లడించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్ కీలకమైన వ్యక్తి అని, కొందరు వ్యక్తులకు మేలు చేసేందుకు డబ్బులు అడిగారని రౌస్ అవెన్యూ కోర్టుకు ఈడీ వెల్లడించింది. అక్రమ మార్గంలో వచ్చిన ఈ డబ్బుని గోవా ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఉపయోగిం చిందని పేర్కొంది. మద్యం విధానం రూపకల్పనలో కేజ్రీవాల్‌కు ప్రత్యక్ష పాత్ర ఉందని, స్కామ్‌లో ప్రధాన వ్యక్తి ఆయనేనని తెలిపింది. ఇక ఈ కేసులోనే అరెస్టయిన ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం, ఆప్ నేత మనీష్ సిసోడియా బెయిల్ లభించలేదని న్యాయస్థానం దృష్టికి ఈడీ పేర్కొంది. ఈ కేసులో సహ నిందితురాలుగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వాంగ్మూలాన్ని కూడా తీసుకున్నామని ప్రస్తావించింది. ఆప్ మాజీ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ విజయ్ నాయర్ సీఎం అరవింద్ కేజ్రీవాల్ వద్ద పనిచేస్తున్నారని, కేజ్రీవాల్‌తో చాలా సన్నిహితంగా ఉండే విజయ్ నాయర్ మధ్యవర్తిగా వ్యవహరించాడని ఈడీ పేర్కొంది. సౌత్ గ్రూప్ నుంచి కేజ్రీవాల్ డబ్బు డిమాండ్ చేశారని, ఈ విషయాన్ని నిరూపించడానికి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని ఈడీ తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. రెండు పర్యాయాలు నగదు బదిలీ జరిగిందని వివరించారు. సౌత్ గ్రూప్‌కు లిక్కర్ పాలసీలో లబ్ది చేకూర్చేందుకు ముడుపులు తీసుకున్నారని వివరించారు. లిక్కర్ పాలసీ రూపకల్పనలో భాగంగా ఎమ్మెల్సీ కవితను కేజ్రీవాల్ కలిశారని, కలిసి పని చేద్దామంటూ కవితతో సీఎం కేజ్రీవాల్ చెప్పారని ఈడీ పేర్కొంది. విజయ్ నాయర్ అరవింద్ కేజ్రీవాల్ కోసం పనిచేశారని, గోవా ఎన్నికల సమయంలో రూ.45 కోట్లు చేతులు మారాయని కోర్టుకు ఈడీ వెల్లడించింది. ఈ కేసుకు సంబంధించిన ఆధారాలలో ఫోన్ రికార్డ్స్ కూడా ఉన్నాయని రౌస్ అవెన్యూ కోర్టుకు ఈడీ తెలిపింది. విజయ్ నాయర్‌కు సంబంధించిన కంపెనీ నుంచి ఆధారాలు సేకరించామని, రూ.45 కోట్లు హవాలా మార్గంలో తరలించినట్టు తేలిందని, పెద్ద మొత్తంలో నిధులు వివిధ వ్యక్తుల ద్వారా చేతులు మారాయని వివరించింది. మద్యం కుంభకోణం కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కీలక సూత్రధారి అని ఈడీ ఆరోపించింది. 'సౌత్ గ్రూప్' సంస్థకు, నిందితులకు మధ్య ఆయన మధ్యవర్తిగా వ్యవహరించారని పేర్కొంది. మద్యం కుంభకోణంలో అరవింద్ కేజ్రీవాల్ కింగ్‌పిన్. దిల్లీ ఎక్సైజ్ పాలసీ రూపకల్పన, అమలుకు 'సౌత్ గ్రూప్' సంస్థ నుంచి రూ.కోట్ల ముడుపులు అందుకున్నారు. పంజాబ్ ఎన్నికల కోసం ఆ సంస్థకు చెందిన కొందరు నిందితుల నుంచి రూ.100 కోట్లు డిమాండ్ చేశారు. రూ.45 కోట్ల ముడుపులను గోవా ఎన్నికల్లో ఉపయోగించారు. అవి నాలుగు హవాలా మార్గాల నుంచి వచ్చాయని ఈడీ తరపు న్యాయవాదులు వాదించారు. అయితే ఇడి వాదనలను కేజ్రీవాల్ అడ్వకేట్ మను సింఘ్వి తీవ్రంగా ఖండించారు. ఆధారాలు లేని కేసులో అరెస్ట్ చేశారని అన్నారు. ఆధారాలు ఉంటే కస్టడీ ఎందుకని ప్రశ్నించారు.

దేశసేవకే నా జీవితం అంకితం: కేజ్రీవాల్

ఈ దేశానికి సేవ చేసేందుకు నా జీవితం అంకితం చేశానని తన అరెస్టుపై కేజ్రీవాల్ తొలిసారిగా స్పందించారు. జైల్లో ఉన్నా బయట ఉన్నా అది కొనసాగిస్తానని కోర్టు హాలుకు వెళ్తూ ఆయన మీడియాతో అన్నారు. తనపై మోపిన నిందను తొలగిస్తానని అన్నారు. సీఎం అరెస్టుతో దిల్లీ రాజకీయం వేడెక్కింది. ఈ కేసులో ఆయనకు రిమాండ్ విధించినా జైలు నుంచే పాలన కొనసాగిస్తారని ఇప్పటికే ఆప్ నేతలు వెల్లడించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కేజ్రీవాల్‌పై దిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. అయనను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలని పిటిషనర్ కోరారు. కేజ్రీవాల్ ఓ వ్యక్తి కాదు.. సిద్ధాంతమని పంజాబ్ సీఎం భగవంత్ మాన్ పేర్కొన్నారు. ఆప్ శ్రేణులు ఆయన వెంటే ఉన్నాయని చెప్పారు. అరెస్టు నేపథ్యంలో ఆయన శుక్రవారం దిల్లీలోని కేజ్రీవాల్ నివాసానికి చేరుకుని మాట్లాడారు. అంతకుముందు ఆప్ నేతలు రో÷-డడెక్కారు. భాజపా కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. నిరసనలు చేపట్టిన మంత్రులు అతిశీ, సౌరభ్ భరద్వాజ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. సీఎం కుటుంబసభ్యులను గృహ నిర్బంధంలో ఉంచినట్లు దిల్లీ మంత్రి గోపాల్ రాయ్ ఆరోపించారు.

అరెస్ట్‌పై సుప్రీంలో కేజ్రీవాల్ కేసు ఉపసంహరణ

దిల్లీ మద్యం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తనను అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలును ఉపసంహరించుకున్నారు. మనీలాండరింగ్ విచారణకు సంబంధించి కేజీవ్రాల్ దాఖలు చేసిన వ్యాజ్యాన్ని విచారించేందుకు జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ప్రత్యేక సుప్రీంకోర్టు ధర్మాసనం అంగీకరించింది. ఈ విచారణ.. ట్రయల్ కోర్టులో రిమాండ్ ప్రొసీడింగ్స్‌తో క్లాష్ అవుతుందని సీఎం తరపు న్యాయవాదులు అత్యున్నత న్యాయస్థానానికి తెలిపారు. అందువల్ల పిటిషన్‌ను ఉపసంహరించుకునేందుకు అనుమతించాలని కోరారు. మరోవైపు కేజీవ్రాల్ కుటుంబాన్ని గృహ నిర్బంధంలో ఉంచినట్లు ఆమ్ ఆద్మీ పార్టీ నేత, దిల్లీ మంత్రి గోపాల్ రాయ్ అన్నారు. సీఎం కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న తమను అడ్డుకుంటున్నారని చెప్పారు. వారిని గృహనిర్బంధంలో ఉంచారని, ఏ చట్టం ప్రకారం తనను అడ్డుకుంటున్నారో చెప్పాలని పోలీస్ అధికారులను ప్రశ్నించారు. గతంలోనూ రాజకీయాలలో అరెస్టులు జరిగాయని.. కానీ ఇలా ఎన్నడూ జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 'సిట్టింగ్ సీఎంను కేంద్ర ప్రభుత్వం అరెస్టు చేయడం ఇదే తొలిసారి. జార్ఖండ్ ముఖ్యమంత్రి కూడా అరెస్టుకు ముందే రాజీనామా చేశారు. దేశ చరిత్రలో లోక్‌సభ ఎన్నికల ప్రకటన తర్వాత సీఎం అరెస్టు అవడం ఇదే తొలిసారి. జాతీయ పార్టీ జాతీయ కన్వీనర్‌ను అరెస్టు చేశారు. అరవింద్ కేజీవ్రాల్ అరెస్టు బీజేపీ రాజకీయ కుట్ర. జెడ్‌ప్లస్ కేటగిరీ ఉన్న కేజీవ్రాల్‌కు భద్రత గురించి ఆందోళన చెందుతున్నాం.'

ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలు రద్దు

దిల్లీ మద్యం కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ అరెస్టు కావడంతో దేశ రాజధానిలో ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. శుక్రవారం దిల్లీ అసెంబ్లీ విడుదల చేసిన బులెటిన్‌లో సభను రద్దు చేయాలని స్పీకర్ ఆదేశించారు. మార్చి 27న ఉదయం 11 గంటలకు సభ తదుపరి సమావేశం జరుగుతుందని వెల్లడించారు. సీఎం అరెస్ట్ కారణంగా దిల్లీ అసెంబ్లీ సమావేశాలు రద్దయ్యాయి. మార్చి 16న దిల్లీ అసెంబ్లీలో మందుల కొరత, ఆసుపత్రులు, మొహల్లా క్లినిక్‌లలో వైద్య పరీక్షలు చేయకపోవడం వంటి సమస్యలను పరిష్కరించేందుకు తీర్మానం చేశారు. వారం రోజుల్లోగా సమస్యను పరిష్కరించాలని మార్చి 22న జరిగే తదుపరి సమావేశంలో నివేదికను సమర్పించాలని ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్‌ను సభ ఆదేశించింది. సీఎం అరెస్టుకు వ్యతిరేకంగా ఆప్ నేతలు, మద్దతుదారులు డీడీయూ మార్గ్‌లోని పార్టీ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. మధ్యంతర రక్షణ కోసం కేజీవ్రాల్ చేసిన అభ్యర్థనను దిల్లీ హైకోర్టు తిరస్కరించింది. దీంతో విచారణకు ఈడీ సిద్ధమైంది.

అరెస్టుపై సీఈసీని కలవాలని ఇండియా కూటమి నేతల నిర్ణయం

కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారిని కలవనున్నారు.లోక్‌సభ ఎన్నికల వేళ దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై ఫిర్యాదు చేసేందుకు ఇండియా కూటమి నేతలు కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్‌తో భేటీ కానున్నట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ సాయంత్రం లేదా శనివారం వారు సీఈసీతో సమావేశం కానున్నట్లు సమాచారం. కాంగ్రెస్, టీఎంసీ, సీపీఎం, డీఎంకే, ఎన్‌సీపీ, ఎస్పీ, సమాజ్‌వాదీ పార్టీకి చెందిన ప్రతినిధులు ఈ భేటీలో పాల్గొనున్నారు. కాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయడంపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ భాజపాపై విరుచుకుపడ్డారు. దీనిని ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడిగా పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కేంద్ర ప్రభుత్వం చేయిస్తున్న ఈ చర్యలను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.'ప్రతిపక్షాలకు చెందిన ముఖ్యమంత్రులను లక్ష్యంగా చేసుకుని అరెస్టు చేయడం దారుణం. ఇది ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడి. భాజపాతో సంబంధాలు ఉన్నవారు ఎన్ని అక్రమాలు చేసినా వారికి శిక్ష పడదు. సీబీఐ, ఈడీ దర్యాప్తులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులైనా భాజపాతో జత కడితే వారిపై ఏ కేసూ ఉండదు' అని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.మనీలాండరింగ్ కేసుకు సంబంధించి కేజ్రీవాల్‌ను నిన్న సాయంత్రం అరెస్టు చేశారు. అరెస్టయిన కొద్ది నిమిషాలకే కేంద్రాన్ని, భాజపాను విమర్శిస్తూ కీలక ప్రతిపక్ష నేతలు సామాజిక మాధ్యమాల్లో పోస్టుల ద్వారా తమ వ్యతిరేకతను తెలిపారు. ఎన్నికల సమయంలో దిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను ఇలా టార్గెట్ చేయడం తప్పు, రాజ్యాంగ విరుద్ధం. ఈవిధంగా రాజకీయాల స్థాయిని తగ్గించడం ప్రధానమంత్రికి సరికాదు అని ప్రియాంక గాంధీ ఎక్స్‌లో రాసుకొచ్చారు.ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకొని కేంద్ర ఏజెన్సీలను దుర్వినియోగం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ అరెస్టుతో భాజపా అధికారం కోసం ఎంతవరకైనా దిగజారుతుందన్నది తెలుస్తోంది అని శరద్ పవార్ అన్నారు.కేంద్ర ప్రభుత్వ సంస్థల దుర్వినియోగంపై భారత కూటమి భాజపాకు తగిన సమాధానం చెబుతుందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు.

దానం నాగేందర్‌కు హైకోర్టు నోటీసులు

మరో ఐదుగురు ఎమ్మెల్యేలకు కూడా ఎన్నికల్లో తప్పుడు అఫిడవిట్లు

హైదరాబాద్(జనంసాక్షి): ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా ఆరుగురు ఎమ్మెల్యేలకు తెలంగాణ హైకోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఎన్నికల అఫిడవిట్లు తప్పుగా సమర్పించారని ప్రత్యర్థులు పిటిషన్లు వేశారు. దానం నాగేందర్ ఎన్నికను రద్దు చేయాలంటూ ఆయన ప్రత్యర్థి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. అసెంబ్లీ ఎన్నికల్లో దానం నాగేందర్ ఓటర్లను ప్రలోభపెట్టారని పిటిషనర్ తరపున సుంకర నరేశ్ కోర్టుకు తెలిపారు. ఓటర్లకు డబ్బులు పంచడంతో పోలీసు స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయని చెప్పారు. ఆయన సతీమణి పేరు మీద ఉన్న ఆస్తుల వివరాలను నామినేషన్ పత్రాల్లో పేర్కొనలేదన్నారు. వాదనలు విన్న హైకోర్టు.. వివరణ ఇవ్వాలంటూ దానం నాగేందర్‌కు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వచ్చే నెల 18కి వాయిదా వేసింది. దానంతోపాటు పలువురు ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కోవా లక్ష్మి, మాగంటి గోపీనాథ్, కూనంనేని సాంబశివరావు, మధుసూదన్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డికి నోటీసులు పంపింది. వీరంతా ఎన్నికల్లో తప్పుడు అఫడవిట్లు సమర్పించారని హైకోర్టులో వేర్వేరు పిటిషనలు దాఖలయ్యాయి.

కవితకు బెయిల్ ఇవ్వలేం

నోటీసులు జారీ చేసింది. బెయిల్ తాము ఇవ్వలేమని, ఎవరైనా కింది కోర్టును మొదట ఆశ్రయించాల్సిందేనని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. 6 వారాల్లోగా కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లాలని పిటిషనర్‌కు సూచించింది. బెయిల్ తాము ఇవ్వలేమని, ఎవరైనా కింది కోర్టును మొదట ఆశ్రయించాల్సిందేనని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. కవిత కేసు జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. కవిత తరపున కపిల్ సిబల్ (ఐజూతి ÷ాతిశిజీ) వాదనలు వినిపించారు. కాగా.. ఈడీ అరెస్టును సవాల్ చేస్తూ కవిత పిటిషన్ దాఖలు చేశారు. క్రిమినల్ ప్రొసీడింగ్స్ క్వాష్ చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలైంది. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై ఇవాళ విచారణ జరిగింది. ఇదే కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజీవ్రాల్‌ను సైతం ఈడీ అరెస్టు చేసింది. కేజీవ్రాల్ అరెస్ట్ పై అత్యవసర విచారణకి సుప్రీంకోర్టు అంగీకరించింది.

పునర్వినియోగం దిశగా కీలక అడుగు

ఆర్ఎల్‌వీ దోహదపడనుంది.రెక్కలతో తయారు చేసిన ఈ ఆర్ఎల్‌వీకి ఇస్రో 'పుష్పక్' గా నామకరణం చేసిన విషయం తెలిసిందే. గత ఏడాది ఆర్ఎల్‌వీ ఎల్ఈఎక్స్-01ను పూర్తి చేసిన ఇస్రో స్వతంత్ర ల్యాండింగ్‌లో పుష్పక్ సామర్థ్యాన్ని ఎల్ఈఎక్స్-02 ద్వారా మరోసారి పరీక్షించింది. ఐఏఎఫ్‌కు చెందిన చినూక్ హెలికాప్టర్‌లో ఆర్ఎల్‌వీని 4.5 కిలోమీటర్ల ఎత్తుకు తీసుకెళ్లి వదిలిపెట్టారు. అవరోధాలు సృష్టించినా వాటన్నింటినీ సరిదిద్దుకుంటూ నిర్దేశిత మార్గంలోకి వచ్చిన ఆర్ఎల్‌వీ స్వయంగా ల్యాండవడం విశేషం. అత్యంత కచ్చితత్వంతో రన్‌వేపై దిగిన ఈ వాహక నౌక.. బ్రేక్ పారాచూట్, ల్యాండింగ్ గేర్ బ్రేక్స్, నోస్ వీల్ స్టీరింగ్ సిస్టమ్ సాయంతో తనకు తానే ఆగిపోయింది.ఆర్ఎల్‌వీ ల స్వతంత్ర ల్యాండింగ్‌కు కావాల్సిన నావిగేషన్, కంట్రోల్ సిస్టమ్స్, ల్యాండింగ్ గేర్, డిసిలరేషన్ సిస్టమ్స్‌లో దేశీయంగా అభివృద్ధి చేసిన సాంకేతికతల సామర్థ్యం ఈ ప్రయోగంతో మరోసారి నిరూపితమైంది. ఎల్ఈఎక్స్-01లో ఉపయోగించిన బాడీ, ఫ్లైట్ సిస్టమ్స్‌నే తాజా ప్రయోగంలోనూ వాడారు. దీంతో హార్డ్‌వేర్, ఫ్లైట్ సిస్టమ్స్ పునర్వినియోగ సామర్థ్యం సైతం తాజా ప్రయోగంతో నిరూపితమైంది. ఎల్ఈఎక్స్-01 పరిశీలనల అనంతరం అధిక లోడ్‌ను తట్టుకునేలా ఎయిర్‌ఫ్రేమ్ స్ట్రక్చర్, ల్యాండింగ్ గేర్‌ను ఈసారి బలోపేతం చేసినట్లు ఇస్రో తెలిపింది.ఈ మిషన్‌ను ఇస్రో ఇనర్షియల్ సిస్టమ్స్ యూనిట్, లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్ సెంటర్‌తో కలిసి విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ విజయవంతంగా చేపట్టింది. ఐఏఎఫ్, ఏడీఈ, ఏడీఆర్‌డీఈ, సీఈఎంఐఎల్ఏసీ తమ వంతు సహకారాన్ని అందించాయి. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఈ సందర్భంగా శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

లంచానికి మరిగి రెవెన్యూ అధికారుల వేధింపులు

ఇవ్వాలని బాధిత రైతు అధికారులను పలుమార్లు వేడుకున్నాడు. ఇద్దరు అధికారులు డబ్బులు ఇవ్వకుండా వేధింపులకు గురి చేశారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన రైతు రఘుపతి తన వ్యవసాయ పొలం వద్ద ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రైతు కుటుంబ సభ్యులు డెడ్‌బాడీతో బచ్చన్నపేట ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. దీంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. పోలీసులు వచ్చి వారిని సముదాయించారు. అధికారులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

నేపథ్యంలో ప్రవేశ పరీక్షల్లో మార్పులు

షెడ్యూల్ ప్రకారం ఎప్‌సెట్ పరీక్షలు మే 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరగాల్సి ఉంది. కానీ తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు మే 13వ తేదీన జరగనున్నాయి. పరీక్షలకు, ఎన్నికల తేదీకి ఒక్క రోజు మాత్రమే గ్యాప్ ఉండటంతో గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని భావించిన తెలంగాణ ఉన్నత విద్యామండలి ఎప్ సెట్ తేదీల్లో మార్పులు చేసింది. మే 7, 8వ తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది. మే 9,10,11వ తేదీల్లో ఇంజనీరింగ్ విభాగం పరీక్షలు నిర్వహించనున్నారు.ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 4, 5వ తేదీల్లో ఐసెట్ పరీక్షలు జరగాల్సి ఉంది. కానీ జూన్ 4వ తేదీన పార్లమెంటు ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ నేపథ్యంలో ఒక రోజు ఆలస్యంగా ఐసెట్ పరీక్ష నిర్వహించాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. దీని ప్రకారం.. జూన్ 5, 6వ తేదీల్లో ఐసెట్ పరీక్ష జరగనుంది.

బీజేపీ నాలుగో విడత జాబితా

నేతలతో పాటు.. ఊహించని వ్యక్తులకు కూడా టిక్కెట్ దక్కింది. తమిళనాడులో సీనియర్ నటి రాధికా శరత్ కుమార్‌కు బీజేపీ ఎంపీ టికెట్ ఇచ్చింది. విరుధునగర్ నుంచి ఆమో ఎంపీగా ఎన్నికల బరిలో నిలవనున్నారు. 1. పుదుచ్చేరి - ఏ. నమశివాయం 2. తిరువల్లూర్(ఎస్సీ) - పోన్ వి బాలగణపతి 3. చెన్నై నార్త్ - ఆర్.సి పాల్ కనగరాజ్ 4. నమక్కల్ - కే.పీ. రామలింగం 5. తిరుప్పూర్ - ఏ.పీ మురుగనందం 6. పొల్లాచి - కే. వసంతరాజన్ 7. కరుర్ - వి.వి సెంతిల్‌నాథన్ 8. చిదంబరం (ఎస్సీ) - పి. కాత్యాయిని 9. నాగపట్టినమ్ - ఎస్.జి.ఎం రమేష్ 10. తంజావూర్ - ఎం. మురుగనందం 11. శివగంగ - దేవనాథన్ యాదవ్ 12. మదురై - ప్రొఫెసర్ రామ శ్రీనివాసన్ 13. విరుధునగర్ - రాధికా శరత్ కుమార్ 14. టెన్‌కాశి (

గుట్టలు కరగదీస్తున్నా గుర్రు నిద్రవీడటం లేదు!

- మట్టి మాఫియాతో గుట్టలు కనుమరుగు
- ప్రతి రోజు వందల లారీల్లో మట్టి తరలింపు
- రాత్రీపగలు యధేచ్ఛగా తవ్వకాలు
- నిద్రమబ్బు వీడని రెవెన్యూ యంత్రాంగం

పాలేరు, మార్చి 22 (జనంసాక్షి) : శిశుపాలుడు ఎన్ని తప్పులు చేసినా శ్రీకృష్ణుడు ఎంతో ఓర్పుతో మన్నిస్తూ వస్తాడు.. ఇక అతని వందో తప్పు పూర్తయ్యాక మాత్రం శిరస్సు ఖండించి హతమారుస్తాడు.. ఇదే తీరున ఎవరి పాపాల భారమైనా పండే వరకూ వేచి చూడాల్సి వస్తుందేమో..! ఖమ్మం రూరల్ మండలంలో మట్టి రాయుళ్ళా ఆగడాలు కూడా శిశుపాలుడి పాపాలు మాదిరిగానే పెరిగిపోతున్నాయి. ప్రభుత్వ భూముల్లో ఉన్న గుట్టలను అక్రమంగా తరలిస్తూ ప్రతి రోజు లక్షల రూపాయలను భూ కబ్జాదారులు అర్జిస్తున్నారు. ఈ విషయం రెవిన్యూ, మైనింగ్, పోలీస్ అధికారులకు తెలిసి కూడా మిన్నుకుండి కళ్లుండి కబోదుల్లా వ్యవహరిస్తున్నారు. ఇక నిబంధనల మాటకొస్తే అధికార యంత్రాంగానికి చిన్నాచితకా.. పేదాసాదా గుర్తుకొస్తారు గానీ ఇలాంటి మట్టి బాబులు మాత్రం కంటికి కనిపించరు. తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నప్పటికి గ్రామాల్లో ఇప్పటికి టిఆర్ఎస్ నాయకులదే హవా నడుస్తుంది. ఇందుకు నిదర్శనమే గ్రామాల్లో నడుస్తున్న మట్టి తవ్వకాలు.. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ మట్టి తవ్వకాల దళారులపై ఉక్కుపాదం మోయ్యవల్సిన అవసరం ఎంతైనా ఉంది. జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉన్న ఖమ్మం రూరల్ మండలంలో రియల్ ఎస్టేట్ వెంచర్లు పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. చిన్నాచితకా ఎన్ని వెంచర్లు పుట్టుకొచ్చినా కొందరు మాత్రం తమ హవాను కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ వెంచర్లకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం లేఅవుట్ అనుమతులు, ల్యాండ్ కన్వర్షన్లు నిక్కచ్చిగా ఉంటాయా..? అంటే ఏదో తు.తు మంత్రంగానే ఉంటాయి. ఏదో కొద్ది పాటి భూమికి అనుమతులు తీసుకుని ఆ పేరిట పదుల ఎకరాల్లో వెంచర్లు వేసి వ్యాపారం సాగించడం ఇప్పుడు రియల్టర్లకు అలవాటుగా మారిపోయింది. కానీ అధికారులకు వారి నిబంధనలు గుర్తుకొచ్చేనరికి చిన్నా చితకా రియల్ ఎస్టేట్ వెంచర్లు గుర్తుకొస్తాయి. అప్పుడు హడావుడిగా బయల్దేరి వాటిపై తమ ప్రతాపాన్ని చూపిస్తారు.

యధేశ్చగా మట్టి తవ్వకాలు..!!

ఖమ్మం రూరల్ మండల పరిధిలోని వెంకటాయపాలెం, ఆరెకోడు, ఆరెకోడుతండా, తనగంపాడు, తెల్దారుపల్లి, మద్దులపల్లి గ్రామాల్లో యధేచ్ఛగా మట్టితవ్వకాలు నిర్వహిస్తున్నారు. ఈ తంతంగా అంతా రెవిన్యూ, మైనింగ్ అధికారులకు తెలిసినప్పటికి ఈ ఒక్కరోజు అయినా ఈ తోలకాలపై దాడులు నిర్వహించలేదన్న ఆరోపణలు విని వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకోని ఈ మట్టితోలకాల ఆగడాలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

కవితపై తప్పుడు కేసు బనాయించి, అక్రమంగా అరెస్టు చేశారు

- ఎంపీ రవిచంద్ర

ఖమ్మం, మార్చి 22 (జనంసాక్షి) : లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితను అన్యాయంగా అరెస్ట్ చేసారని, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర విమ్మర్శించారు. ఢిల్లీలో శుక్రవారం ఆయన ఎంపీలు నామ నాగేశ్వరరావు, కేఆర్ మన్నెలతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తప్పుడు కేసు బనాయించి అక్రమంగా అరెస్టు చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేసును టీవీ సీరియల్స్ మాదిరిగా రెండేళ్లు సాగదీసి ఎన్నికల వేళ ఇప్పుడు తెరపైకి తెచ్చారని ఈడీ వైఖరిని ఆయన నిశితంగా ఎండగట్టారు. ఎంపీ రవిచంద్ర శుక్రవారం ఢిల్లీలో లోకసభలో బీఆర్ఎస్ పక్షనేత నామ నాగేశ్వరరావు, రాజ్యసభలో తన సహచర సభ్యులు కేఆర్ సురేష్ రెడ్డి, మహబూబ్‌నగర్ లోకసభ సభ్యులు మన్నె శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ కేసుతో అసలు కవితకు ఎటువంటి సంబంధం లేదని, ఆమె బాధితురాలు మాత్రమే కానీ నిందితురాలు కాదని స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థపై తమకు సంపూర్ణ విశ్వాసం ఉందని, ధర్మం తప్పకుండా గెలుస్తుందని, కడిగిన ముత్యం మాదిరిగా కవిత ఈ కేసును బయటకు వస్తారని పేర్కొన్నారు.

ఆరేండ్ల కిందటి హత్య కేసులో నలుగురికి యావజ్జీవం

- చేతబడి నెపంతో దోపిడీ దొంగలు చంపినట్లు సృష్టించిన నిందితులు

నిజామాబాద్, మార్చి 22 (జనంసాక్షి) : ఆర్మూర్ పీఎస్ పరిధిలోని మామిడిపల్లి మహిళ హత్య కేసులో నిజామాబాద్ కోర్టు సంచల తీర్పునిచ్చింది. నలుగురిని దోషులుగా తేల్చింది. ఆ నలుగురికీ యావజ్జీన శిక్ష విధించింది. వివరాల ప్రకారం.. ఆర్మూర్‌లోని వెంకటేశ్వర కాలనీలో బోణిగె భారతి ఇంటి ముందరే తోకల చిత్ర ఇల్లు ఉంది. భారతి చేతబడి చేయడం వల్లే తన ఆరోగ్యం బాగుండటం లేదని భావించి భారతి అక్క కొడుకైన బట్టు వెంకటేష్, బ్రాహ్మణపల్లికి చెందిన చింటుతో కలిసి భారతిని హత్యచేయాలని నిర్ణయించుకున్నారు. బట్టు వెంకటేశ్ చింటూ తమ స్నేహితులు పందిర్ల రాజేందర్ గౌడ్, బట్టు రంజిత్‌లకు ఈ విషయాన్ని తెలిపారు. అందుకు వారూ అంగీకరించారు. 2018 జూలై 8న మధ్యాహ్నం భారతి ఇంట్లోకి చొరబడి వారి వెంట తీసుకుని పోయిన కత్తితో భారతి గొంతు కోసి చంపారు. అమె చెవులను కోసి చెవులకున్న బంగారు ఆభరణాలు, బంగారు చైన్ మొత్తం 24 గ్రాముల బంగారం దొంగలించుకుని వెళ్లారు. దోపిడీ దొంగలు హత్య చేసినట్లు సృష్టించే ప్రయత్నం చేశారు. నలుగురు నిందితుల కాళ్లు, వేలి ముద్రలు, సీసీ కెమెరాల దృశ్యాలు, ఫోన్ లొకేషన్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేశారు. నిజమని తేలడంతో దోషులైన వెంకటేశ్వర కాలనీకి చెందిన తోకల చిత్రకు, బట్టు వెంకటేశ్, పందిర్ల రాజేందర్, బట్టు రంజిత్‌లకు జీవిత ఖైదు శిక్షను విధించారు. రూ.3 వేల జరిమానా విధించారు. పక్కా ఆధారాలు సేకరించి కోర్టులో సమర్పించిన దర్యాప్తు అధికారిగా వ్యవహరించిన సీఐ రాఘవేందర్‌ను పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.

(ఫైల్ ఫోటో)

మోడీ ప్రభుత్వ నిరంకుశ ధోరణులకు వ్యతిరేకంగా నేడు నిరసన

- రాష్ట్ర వామపక్ష పార్టీల నిర్ణయం

హైదరాబాద్, మార్చి 22 (జనంసాక్షి) : మోడీ ప్రభుత్వ నిరంకుశ ధోరణులకు వ్యతిరేకంగా నేడు అన్ని జిల్లాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టబోతున్నట్టు రాష్ట్ర వామపక్ష పార్టీలు ప్రకటించాయి. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు గోవర్ధన్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర వామపక్ష పార్టీల సమావేశం శుక్రవారం నిర్వహించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వ నిరంకుశ ధోరణులను సమావేశం తీవ్రంగా ఖండించాయి. దీన్ని వ్యతిరేకిస్తూ నేడు రాష్ట్ర వ్యాపితంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించాయి. ఇందులో భాగంగా నేడు ఉదయం 11 గంటలకు హైదరాబాదులోని ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నారు. పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీలపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తూ, ప్రజాతంత్ర హక్కులను కాలరాస్తున్నదని, స్వచ్ఛందంగా పనిచేసే సంస్థలైన ఈడీ, ఐటీ, సీబీఐలను తమ జేబు సంస్థలుగా వాడుకుంటున్నది. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో చట్ట ఉల్లంఘనలు జరుగుతున్నా పట్టించుకోకుండా, బీజేపీయేతర రాష్ట్రాల్లో మాత్రం కక్షపూరితంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష పార్టీల నాయకులను భయభ్రాంతులకు గురిచేస్తున్నదని తెలిపారు. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌తో పాటు, బీఆర్ఎస్ ఎంఎల్‌సీ కవితలను అరెస్టు చేసిందని, మరోవైపు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ బ్యాంక్ అక్కౌంట్లను సీజ్ చేసి ఎన్నికల్లో దెబ్బతీయాలని చూస్తున్నదని, ఈ నిరంకుశ విధానాలను తిప్పికొట్టాలని, మార్చి 23న జరిగే నిరసన కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాలని వామపక్ష పార్టీలు విజ్ఞప్తి చేశాయి. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ఎస్ వీరయ్య మరియు డీజీ నరసింహారావు, సీపీఐ రాష్ట్ర నాయకులు బాల మల్లేష్, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు రమ, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు గోవర్ధన్, ఎంసీపీఐ(యు) నాయకులు వనం సుధాకర్, ఎస్‌యుసీఐ(యు) నాయకులు తేజ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు కోటేశ్వరరావు, సీపీఐ (ఎంఎల్) నాయకులు ప్రసాద్ పాల్గొన్నారు.

కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ తయారీ

- ముఠాను పట్టుకున్న పోలీసులు

హైదరాబాద్, మార్చి 22 (జనంసాక్షి) : కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్న ముఠా గుట్టును ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ లాలాపేట్‌లో కేటుగాళ్లు నిబంధనలకు విరుద్ధంగా కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్నారనే సమచారంతో ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆ ముఠా స్థావరాలపై దాడులు చేశారు. అల్లం, వెల్లుల్లి తయారీలో వాల్ పెయింటింగ్స్‌లో వాడే కెమికల్స్ కలిపి జింజర్ గార్లిక్ వాడుతున్నారని గుర్తించారు. అల్లం వెల్లుల్లి పేస్ట్ నిలువ ఉండటానికి హానికారక టైటనీయం డయా క్సైడ్, జాంతం గమ్ వాడుతున్నారని గుర్తించారు. ఈ తనిఖీల్లో 1300ల కేజీల అల్లం, వెల్లుల్లి పేస్ట్, 20 కేజీల టైటానీయం డయా క్సైడ్, జాంతం గమ్ ని పోలీసులు సీజ్ చేశారు. సీజ్ చేసిన జింజర్ గార్లిక్ పేస్ట్, కెమికల్స్ విలువ రూ. 1 లక్ష 70వేలు ఉంటుందని అంచనా వేశారు. కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ తయారీ కేంద్రం నిర్వాహకుడు నీలా వెంకటేశ్వర్లును అరెస్ట్ చేసి.. కంపెనీ సీజ్ చేశామన్నారు. నిందితుడిపై గతంలో లాలాపేట్ పోలీస్ స్టేషన్ లో కేసులు ఉన్నట్లు గుర్తించారు.

కాంగ్రెస్, బిజెపిలకు అభ్యర్థులే లేరు

- మా అభ్యర్థులకు వలవేసి టిక్కెట్లు
- రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ విఫలం
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 22 (జనంసాక్షి) : కాంగ్రెస్, బిజెపిలకు దిక్కులేక బిఆర్ఎస్ నేతలను రప్పించి టిక్కెట్లు ఇస్తున్నారని, బీఆర్ఎస్ నుంచి వేరే పార్టీలోకి వెళ్లేవారిని వదిలిపెట్టేది లేదని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు. పార్టీ మారే నేతలు పదవులకు రాజీనామా చేసి వెళ్లాలని చెప్పారు. పార్టీ మారిన నేతలని ప్రజలు చెప్పులతో కొడతారని వార్నింగ్ ఇచ్చారు. శుక్రవారం నాడు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీకి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఎంపీ అభ్యర్థులు లేక తమ పార్టీ నేతల వెంట పడుతున్నారని మండిపడ్డారు. కొందరు పిరికి పందలు పార్టీ మారుతున్నారని ధ్వజమెత్తారు. స్వలాభం కోసం రాజకీయాలను భ్రష్టు పట్టించిన నేతలు ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి వెళ్లడం శోచనీయమని అన్నారు. అక్రమాలు చేసిన వారు పార్టీ మారితే వారి అక్రమాలను బీఆర్ఎస్సే బయట పెడుతుందని హెచ్చరించారు. అకాల వర్షాల వల్ల రాష్ట్రంలో రెండు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని చెప్పారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు భరోసా కల్పించకుండా గత కేసీఆర్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదని అన్నారు. గత ప్రభుత్వంలో అంచనాలు వేసి వెంటనే నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వంలో రైతు బంధు నిధులను త్వరగా రైతుల ఖాతాల్లో వేశామని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు రైతులకు డబ్బులు ఇవ్వలేదని అన్నారు. తాము రైతు బంధు కోసం సిద్ధంగా ఉంచిన నిధులు ఏ కాంట్రాక్టర్‌కు ఇచ్చారో తెలుసునని చెప్పారు. 9 నెలల్లో తాము భక్త రామదాసు ప్రాజెక్ట్ కట్టింది వాస్తవమా కాదా? అని ప్రశ్నించారు. ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. వెంటనే రెండు లక్షల రైతు రుణమాఫీ, వరికి రూ. 500 బోనస్ ఇవ్వాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

ఇందూరు సెగ్మెంట్‌లో కులమే బలం!

- పాత కాపుల మధ్యనే ఫైట్

జగిత్యాల ప్రతినిధి, మార్చి 22 (జనంసాక్షి) : గత పార్లమెంట్ ఎన్నికల్లో అంకుల్ అబ్బాయి కలిసి పని చేశారని బిఆర్ఎస్ తీవ్ర ఆరోపణలు చేసింది. కవితలు ఓడించడం కోసమే అనైతికమైన పాత్తు పెట్టుకున్నారని ఎమ్మెల్సీ కవిత కూడా తీవ్ర ఆరోపణలు చేసింది.ఈసారి ఎన్నికల్లో అంకుల్, అబ్బాయి డి అంటే డి అంటున్నారు. ఇంతకు ఎవరు అబ్బాయి ఎవరు అంకుల్..?



నిజామాబాద్ పార్లమెంట్ సీటును దక్కించుకోవడం కోసం మూడు పార్టీలు వ్యూహాలకు పదును పెట్టాయి. నిజామాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికలో కాస్త జాప్యం జరిగిన అధిష్టానం రెండవ జాబితాలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని ఖరారు చేసింది . బిఆర్ఎస్ అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్ పోటీ పడుతున్నారు. బిజెపి నుంచి సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అరవింద్ కు పార్టీ హై కమాండ్ మరోసారి వకాశం ఇచ్చింది. కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక జాప్యం జరగడంతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాస్త నిరాశకు గురైనట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో తాను ఓటమిపాలైన కాంగ్రెస్ పార్టీ గెలిచిందని సంతోషంతో దూసుకెళ్ళిపోతున్నారు. ముందుగా కరీంనగర్ పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరిగిన నిజాంబాద్ పార్లమెంట్ స్థానమే జీవన్ రెడ్డికి అనుకూలంగా ఉంటుందని క్యాడర్ చెప్పడంతో పోటీ చేయడానికి సిద్ధపడ్డారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పోటీలో ఉంటే అరవిందరంపురికి ఇబ్బంది అవుతుందని నిపంతో తన తండ్రి డిఎస్ శ్రీనివాస్ తో జీవన్ రెడ్డికి టికెట్ రాకుండా లాబీయింగ్ చేసినట్టు ప్రచారం ఉంది. కానీ సీఎం రేవంత్ రెడ్డి పట్టు పట్టి జీవన్ రెడ్డి నిజాంబాద్ నుండి పోటీ చేయాలని అధిష్టానం ఒప్పించి టికెట్ కన్ఫామ్ చేసినట్లు ప్రచారం. కట్ చేస్తే టిఆర్ఎస్ అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్ కాంగ్రెస్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆతరం కాంగ్రెస్ నేతలే. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ లో పని చేసిన బాజిరెడ్డి గోవర్ధన్ టిఆర్ఎస్ లో చేరారు. రెండుసార్లు ఎమ్మెల్యే గెలుపొంది ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. బాజిరెడ్డి మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థి. బిజెపి సిట్టింగ్ ఎంపీ ధరంపురి అరవింద్ కూడా మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందినవారే. సెగ్మెంట్లోని మున్నూరు కాపు ఓట్లను ఇద్దరు అభ్యర్థులు సమానంగా పంచుకుంటారని చర్చ కూడా ఉంది.

ఎవరి బలం ఎంత? బలగం ఎంత..?

సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఉత్తర తెలంగాణలో పేరున్న సీనియర్ పొలిటిషన్. హిందూరు సెగ్మెంట్లో దాదాపు మూడు లక్షల పైగా మైనారిటీ ఓట్లు ఉన్నాయి. ఎన్నికల్లో 70 నుంచి 80 శాతం ఓట్లు పోల్ అవుతాయి. ఈసారి ఎమ్మెల్సీ కవిత బరిలో లేకపోవడం తో మైనార్టీ ఓట్లపై పెద్దాయన ఆశలు పెంచుకున్నారు. వీటితోపాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది నిజామాబాద్ లొ రెండు అసెంబ్లీ సీట్లు గెలుచుకుంది. పైగా ప్రభుత్వం ఈ మధ్యనే కులాలవారీగా కార్పొరేషన్లు ప్రకటించారు. వీటన్నింటి కంటే నిజం ఫిగర్ ఫ్యాక్టరీ ఎట్టి పరిస్థితుల్లో తెరిపిస్తానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఈ ప్రాంత రైతులకు హామీ ఇచ్చారు. ఇవే కాకుండా సుదీర్ఘ కాలంగా కాంగ్రెస్ లోనే ఉన్నారు కాబట్టి కేడర్ తో కొత్తగా పరిచయాలు అక్కర్లేదని తెలుస్తుంది. జీవన్ ఇంటికి రైతులకు చాలా దగ్గర సంబంధాలు ఉంటాయి రైతుల విషయంలో జీవన్ రెడ్డి ఎంత దూరానికైనా వెళ్తారు ఈ సెగ్మెంట్లో చాలామంది రైతులతో సత్సంబంధాలున్నాయి. ఇవి జీవన్ రెడ్డి గెలుపుకు దోహదపడే అంశాలు..

బిజెపి అభ్యర్థి అరవింద్ ధర్మపురి సిట్టింగ్ ఎంపీ. కాస్త దురుసు ప్రవర్తనలాగా అనిపిస్తారు కానీ స్థిరమైన రాజకీయాలు చేయడంలో దిట్ట. సొంత పార్టీలోనే అసమ్మతి పొగ చూరుతుంది. ఇవన్నీ ఏమీ కేర్ చేయకుండా బిందాస్ రాజకీయాలు చేస్తారు. మోడీ భక్తునిగా మంచి పేరుంది. మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందినవారు కాబట్టి పోయిన ఎన్నికల్లో కూడా మున్నూరు కాపు ఓటర్లు సహకరించారు. ఈసారి బాజిరెడ్డి గోవర్ధన్ బరిలో ఉండడంతో మున్నూరు కాపు ఓట్లు చీల నున్నట్లు తెలుస్తుంది . అన్నింటికంటే కీలకమైన అంశం దేశవ్యాప్తంగా మోడీ మేనియా నడుస్తుంది . బిజెపికి ప్రత్యేకమైన ఓటర్లు ఉంటారు. హిందుత్వ భావజాలంతో ఓటు బ్యాంకు ఉంది. అలాగే యువత పై మోడీ ప్రభావం తీవ్రంగా ఉంది.

కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఉండాలని యువత బలంగా కోరుకుంటుంది. ఎంపీ ఎన్నికలంటే మోడీ మోడీ ఓటుగా భావిస్తున్న యువతను మార్చడం అంత ఈజీ కాదు. నిజామాబాద్ సెగ్మెంట్లో ధర్మపురికి కలిసొచ్చే మరో అంశం పసుపు బోర్డు. పసుపు రేటు కూడా ఈసారి గణనీయంగా పెరగడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కురుట్ల నియోజకవర్గం నుంచి పోటీ చేసిన అరవింద్ రెండో స్థానంలో ఉన్నారు అంటే కోరుట్లలో కూడా అరవింద్ కు మంచి పట్టు ఉందని చెప్పొచ్చు. జగిత్యాల కోరుట్ల గెలిచిన టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు బిజెపికి అంతర్గతంగా మద్దతు ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఈ ప్రచారం నిజమైతే అరవింద్ గెలుపు నల్లేరు మీద నడకే అవుతుంది. అరవింద్ కలిసొచ్చే మరో అంశం కవిత పోటీలో లేకపోవడం కనీసం ప్రచారం చేసే పరిస్థితి కూడా ఉంటుందో లేదో తెలియకపోవడం. అనేక వివాదాల్లో ఇరుక్కున్న కవిత ఒకవేళ ప్రచారంలో పాల్గొంటే అభ్యర్థికి మైనసే అవుతుందనే ప్రచారం కూడా ఉంది. ఈ తరుణంలో అరవింద్ కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మినహాయిస్తే మూడవ అభ్యర్థి ప్రత్యత్తే కాదనేది గమనార్హం.

బాజిరెడ్డి గోవర్ధన్ సుదీర్ఘ కాలంగా కాంగ్రెస్ లో కొనసాగిన సీనియర్ నాయకులు టిఆర్ఎస్ లో చేరి రెండుసార్లు ఎమ్మెల్యేగా ఉన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలై ఎంపీ అభ్యర్థిగా ఖరారు చేయబడిన కాపు నేత. మున్నూరు కాపులతో పాటు ఈ ప్రాంత రైతులతో కూడా సంబంధాలు ఉన్నాయి. ప్రస్తుతం టిఆర్ఎస్ పార్టీ అంపశయ్య మీద ఉంది. అనేక వివాదాల్లో ఇరుక్కుని పీక్కోలేక లాక్కోలేక అధిష్టానం తల మునకలవుతుంది. బరిలో దించిన అభ్యర్థులకు పార్టీ అండదండలు ఉంటాయనేది వేచి చూడాల్సిందే. ఎన్నికల పెట్టుబడులు ఇస్తేనే ప్రచారం చేస్తాం ఓట్లు అడుగుతాం లేకపోతే నామమాత్రంగా నామినేషన్ వేసి వేడుక చూస్తాం అన్నట్లు టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థుల తీరు కొనసాగుతుందని చర్చ నడుస్తుంది. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో ఇందూరు బి ఆర్ ఎస్ అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్ మూడో స్థానానికి పదిలం అవుతారని చర్చ కూడా ఉంది. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి బిజెపి అభ్యర్థి అరవింద్ మధ్యనే ప్రధాన పోటీ ఉండబోతుందనేది అన్ని పార్టీలకు తెలిసిన అంశం. దీంతో గెలుపు కోసం అంకుల్ అబ్బాయి తమ వ్యూహాలకు పదులు పెడుతున్నారు. అంకుల్ గెలిచిన అబ్బాయికి సంతోషం. అబ్బాయి గెలిచినా అంకుల్ కు సంతోషం అనే ప్రచారం కూడా ప్రజల్లో నాస్తుంది. ఎమ్మెల్సీ కవితను ఓడించడానికి ఏకమైన అంకుల్ అబ్బాయి ఇప్పుడు అత్యర్థులుగా ఎన్నికల్లో డి అంటే డి అంటున్నారు. గెలుపోవరిదో వేచి చూడాల్సిందే.

కేజ్రీవాల్ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నాం

2021-22 వ సంవత్సరం ఢిల్లీ ప్రభుత్వం ఎక్సైజ్ పాలసీని రూపొందించడంలో మరియు అమలు చేయడంలో అవినీతి మరియు మనీలాండరింగ్ ఆరోపణలపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అరెస్టు చేయడాన్ని సిపిఐ (ఎం ఎల్) రెడ్ స్టార్ తీవ్రంగా ఖండిస్తున్నది. దేశంలోనే ఒక ముఖ్యమంత్రిని కోర్టులో చార్జిషీటు కూడా సమర్పించకుండా అరెస్టు చేయడం ఇదే తొలిసారి.

ఇంతకుముందు, జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, రాంచీ నగరంలో తనకు చెందిన భూమికి సంబంధించిన కేసులో బలవంతంగా రాజీనామా చేయించిన తర్వాత మాత్రమే అరెస్టు చేసారు. హేమంత్ సోరేన్ అక్రమంగా భూమిని విక్రయించడం ద్వారా "అక్రమ పద్ధతుల్లో చట్ట వ్యతిరేక నేరపూరిత చర్యల ద్వారా "ఆ భూమిని కొనుగోలు చేశాడని, భారత ప్రభుత్వ సైనిక ఆస్తిని కొనుగోలు చేసినట్లు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రేటు (ఈ డి) పేర్కొన్నది. "అనైతిక ప్రవర్తన" ఆరోపణపై లోక్‌సభ నుండి బహిష్కరించబడిన తరువాత తృణమూల్ మణిల కాంగ్రెస్ (టీఎంసీ) నాయకురాలు మహువా మొయిత్రాపై ఇప్పుడు సిబిఐ ఛార్జ్-షీట్ దాఖలు చేసింది. అదే పంథాలో ఇప్పటికే దేశవ్యాప్తంగా ప్రతిపక్ష నాయకులపై లెక్కలేనన్ని కేసులు ఉన్నాయి. వారు భారతీయ జనతా పార్టీ పాలనను ఖండిస్తున్నారు. అనేక పద్ధతుల్లో భాజపాను సవాలు చేస్తున్నారు.

అత్యున్నత న్యాయస్థానం రాజ్యాంగ విరుద్ధమని కొట్టివేసిన 'ఎలక్టోరల్ బాండ్ల' ద్వారా అత్యంత అవినీతిపరులైన ఆశ్రిత పక్షపాత పెట్టుబడిదారుల (క్రోనీ క్యాపిటలిస్టుల)తో బీజేపీకి ఉన్న అపవిత్ర బంధం బట్టబయలు అవుతున్న తరుణంలో, ఫాసిస్ట్ పాలన, మోదీ పాలనలోని హేయమైన ఎత్తుగడలను మెజారిటీ ప్రజలు గుర్తిస్తున్నారు. బిజెపి వ్యతిరేక ధోరణి బలపడుతుండగా, విపక్షాల కూటమి తమ విభేదాలను పక్కన బెడుతున్నందువలన ఎన్నికల ఫలితాల పట్ల భాజపా నాయకులు భయపడుతున్నారు. సహజంగానే, అనేక ఆరోపణలు ఉన్నప్పటికీ, బిజెపి పాలనకు సన్నిహితంగా ఉన్న ఒక్క నాయకుడు కూడా ఎటువంటి విచారణను లేదా అభియోగాలను ఎదుర్కోని తరుణంలో, ప్రతిపక్ష నాయకులపై కనికరం లేకుండా కేంద్ర ఏజెన్సీలను ద్వారా వారిని లక్ష్యంగా చేసుకుని హింసిస్తున్నారు. నిస్సందేహంగా, బిజెపి పాలనలో పెద్ద ఎత్తున పెరుగుతున్న అవినీతితో కూడుకున్న అనేక ప్రధాన సమస్యల నుండి ప్రజల దృష్టిని మరల్చడమే బిజెపి లక్ష్యం. ఈ సందర్భంలో, కేజ్రీవాల్ అరెస్టు ఇతర ప్రతిపక్ష నాయకులపై కొనసాగుతున్న ఆకస్మిక దాడులు అక్రమ నిర్బంధాలన్నిటినీ అన్ని ప్రజాస్వామిక శక్తులు గట్టిగా ఖండించాల్సిన సమయం ఆసన్నమైంది. సార్వత్రిక ఎన్నికల్లో ఫాసిస్ట్ బిజెపి పాలనను ఓడించి ముందుకు రావాలని ఈ సందర్భంగా మరొకసారి భారత ప్రజలకు మేము విజ్ఞప్తి చేస్తున్నాము.

పి జె జేమ్స్, జనరల్ సెక్రటరీ,
సిపిఐ(ఎం.ఎల్) రెడ్ స్టార్.
తెలుగు స్వేచ్ఛానుసరణ: మన్నవ హరిప్రసాద్, పాలిట్ బ్యూరో సభ్యుడు.
సిపిఐ (ఎం.ఎల్) రెడ్ స్టార్
9346508846

వ్యక్తిగత అస్తి రద్దు - సమానత్వం

గత 75 సంవత్సరాల భారత చరిత్రలో పేద మధ్య వర్గాల ఆదాయము పెట్టుబడి దారీ వర్గాల ఆదాయము ఎప్పుడు సమానం కాకపోవడమే కాకుండా మరింతగా అంతరాలు పెరిగినాయి. ఈ అంతరాలు నేడు ఒక శాతముగా ఉన్న సంపన్నుల వద్దనే 40 శాతం సంపద ప్రోగుపడి ఉంది. పేద ధనిక వర్గాల మధ్యన అంతరాల అగాధం మరింతగా పెరుగుతున్నది. 75 సంవత్సరాల నుండి నిరుద్యోగుల సమస్యను ఏ ప్రభుత్వము పరిష్కరించలేదు. రైతాంగం పండించే పంటకు దశాబ్దాల తరబడి ఏ ప్రభుత్వం గిట్టుబాటు ధర ఇవ్వకుండా వుచితాల పేరుతో మభ్య పెడుతున్నవి. గ్రామీణ పట్టణ రంగాలలో కోట్లాదిగా ఉన్న అసంఘటిత కార్మికుల వేతనాలు కడు దయనీయంగా మారినవి. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళల పరిస్థితి మరింత అద్వాన్నంగా ఉంది. ఇప్పటికీ మహిళలు ఇంటి పనులకే పరిమితమయ్యే సంఖ్య ఎక్కువగానే ఉంది. మహిళలు ఇంటి పని చేస్తూనే అసంఘటిత కార్మికులుగా ,వివిధ ఉద్యోగస్తులుగా (పురుషులతో పోల్చితే) అతి తక్కువ వేతనాలు పొందుతున్నారు. సుదీర్ఘ సంఘర్షణ ఫలితంగా మహిళలకు అస్తి హక్కు చట్టం చేసినప్పటికీ వారికి సంపదలో ఒక శాతం కూడా ఇవ్వడం లేదు. ఆర్థిక సమానత్వం సాధించడం సులభం సామాజిక సాంస్కృతిక సమానత్వం చాలా కష్టం అని అంటారు. కానీ ఈ బూర్జువా వ్యవస్థలో ఆర్థిక సమానత్వం ఎప్పుడుఎక్కడ కొనసాగుతున్నది? గ్రామం నుండి మొదలుకొని దేశవ్యాప్తంగా అన్ని రంగాలు పెట్టుబడిదారీ వర్గ అధిపత్యంలో కొనసాగుతున్నవి. ఆర్థిక రంగంలో అధిపత్యమే సామాజిక , రాజకీయ రంగంలో అధిపత్యానికి ప్రధాన కారణంగా కొనసాగుతున్నది. ఆర్థిక అధిపత్యమే దళితుల పై మహిళలపై,ఇతర వెనుకబడిన కులాల ప్రజల పై శ్రామిక వర్గం పై అణచివేత వివక్షత కొనసాగడానికి ప్రధాన కారణం అవుతున్నది.

రాజకీయ రంగంలో సమానత అని చెప్పినప్పటికీ ఓటు హక్కు విషయంలో మాత్రమే సమానం తప్ప రాజకీయ అధికారంలో శ్రామికులకు ఎంత మాత్రం అవకాశం లేదు. పెట్టుబడిదారులు అధిపత్య కులాలు మాత్రమే రాజకీయ అధికారం చలాయిస్తున్నవి. కొంత మేరకు బీసీ దళిత ఎస్టి ల నుండి చట్ట సభలలో ఉన్నప్పటికీ వీరిలో ఎక్కువ శాతం సంపన్న వర్గాలుగా వారి కంట్రోల్ లో వుండే వారే. అంటే ఆర్థిక అధిపత్యమే అన్ని విషయాలను నిర్ణయిస్తాయి అని అర్థం చేసుకోవచ్చు. ఆర్థిక ప్రయోజనాలను కాపాడడానికి కులము మతము రాజ్యం వగైరా ఉంటుంది. కానీ కులం కోసం మతం కోసం రాజ్యం కోసం ఆర్థికము ఉండదు. సాంస్కృతిక భావజాలపరమైన ప్రతి విషయం ఆర్థిక విషయాలను బలోపేతం చేస్తుంది. ఆర్థిక ప్రయోజనాల కోసం పాలక వర్గాలు ప్రజలను విభజించడానికి , ప్రక్కదారులు పట్టించడానికి సాంస్కృతిక విషయాలపై భావోద్వేగాలను రెచ్చగొడతారు. ఆర్థిక విషయాలు అధిపత్యం వహిస్తున్నప్పటికీ వివిధ సందర్భాలలో సాంస్కృతిక భావజాలపరమైన విషయాలు ఆర్థిక ప్రయోజనాలను ప్రభావితం చేస్తాయి. వీటి మధ్యన పరస్పర సంబంధాలు వుండి ఒకటి మరొక దాని పై ప్రభావం వేస్తాయి. ఆర్థిక అసమానతలను తొలగించడానికి రాజకీయ విప్లవం ముఖ్యమైన కర్తవ్యం. ఈ కర్తవ్యం నెరవేర్చే క్రమంలో ఆర్థిక రంగంలో పోరాటం మాత్రమే అనుకోవడం పిడివాద యాంత్రిక వాద దృక్పథం తప్ప మార్క్సిజం కాదు. ఆర్థిక రంగంలో పోరాటానికి పరిమితం అయితే ఆర్థికవాదం అవుతుంది తప్ప రాజకీయ పోరాటం కాదు. సమాజంలో కొనసాగుతున్న అన్ని రకాల దోపిడీకి అణచివేతలకు వివక్షతలకు వ్యతిరేకంగా ఆర్థిక రాజకీయ సాంస్కృతిక రంగంలో బహుముఖ పోరాటం చేయడమే ప్రధానమైనది. ఈ పోరాటంలో ప్రజలను చైతన్యవంతం చేయడానికి సోషలిస్టు రాజకీయాలతో రాజకీయ పోరాటం చేయడం ప్రధానమైన కీలకమైన కర్తవ్యం. అన్ని రకాల అధిపత్యాలకు అణచివేతలకు వివక్షతలకు కారణమైన ఆర్థిక అధిపత్యాన్ని తొలగిస్తూ సమానత్వ సాధన కోసం వ్యక్తిగత ఆస్తులను(భూములు యంత్రాలు గనులు వగైరా ఉత్పత్తి సాధనాలు)జాతీయం చేయడం

చేయడమే ప్రధాన పరిష్కారం. వ్యక్తిగత ఆస్తులను జాతీయ చేయడంలో మొదటి మెట్టుగా శ్రమదోపిడి చేస్తూ భూమి యంత్రాలు గనులు వగైరా ఉత్పత్తి సాధనాలను కలిగి ఉన్న పెట్టుబడుదారుల భూస్వాముల ఆస్తులను జాతీయం (కొన్ని చోట్ల సమిష్టిపరం) చేయాలి. మధ్యవర్గాలు కలిగి ఉన్న చిన్నపాటి ఆస్తులను చైతన్యవంతమైన కృషి ద్వారా క్రమంగా ఆస్తులు రద్దు చేయడం జరగాలి. ఈ క్రమం ప్రజలను చైతన్యవంతం చేస్తూ మార్పు చేయవలసి ఉంటుంది దీనికి ఎక్కువ సమయం తీసుకుంటుంది. అలాగే వివిధ రకాల శ్రమలు అంటే సాధారణ శ్రమలు నైపుణ్య శ్రమలు మేధా శ్రమల మధ్య సమానత్వాన్ని సాధించే ప్రక్రియ కొనసాగించడం వుంటుంది. ఆర్థిక సమానతను సాధించడానికి తప్పనిసరిగా 130 కోట్ల సంఖ్య కలిగిన శ్రామిక వర్గ ప్రజానీకాన్ని శ్రామిక వర్గ అధికారం కోసం చైతన్యవంతం చేయడం సంఘటిత పరిచి సోషలిస్ట్ విప్లవాన్ని విజయవంతం చేయడమే కమ్యూనిస్టు పార్టీ కీలక కర్తవ్యంగా వుంటుంది. సోషలిస్టు విప్లవం విజయవంతమైన వెంటనే వ్యక్తిగత ఆస్తులను జాతీయం చేయడం ద్వారా సమాజంలోని అన్ని రకాల అణచివేతలను అసమానతలను వివక్షతలను తొలగించడానికి నిర్మూలించడానికి మార్గం ఏర్పడుతుంది. శ్రామిక రాజ్యం కులము, మతము, జాతి, లింగ, ప్రాంతీయ విషయాలపై కొనసాగే అణచివేతపై వివక్షలపై అవసరమైన చట్టాలు చేస్తుంది. కొన్ని విషయాలలో ప్రజలను చైతన్యవంతం చేస్తూ మార్చడానికి తీవ్రమైన ప్రణాళిక బద్ధమైన కృషి కొనసాగిస్తుంది. ఈ క్రమంలో సమాజంలో అన్ని రకాల అసమానతలను నిర్మూలించే కమ్యూనిస్టు సమాజం నెలకొంటుంది.

జంపన్న
(మార్క్సిస్ట్ లెనినిస్ట్ నాయకుడు)

వారసుడు వంశీ గడ్డం!

పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశి మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి మూడో తరం వారసుడుగా రంగ ప్రవేశం చేస్తున్నాడు! కాకా గడ్డం వెంకటస్వామి తన 38 వ ఏట పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లో ఎంపీగా పోటీ చేసి గెలిచారు. ఏడు సార్లు ఎంపీగా ఉన్నారు. కేంద్ర మంత్రిగా, రాష్ట్ర మంత్రి గా పీసీసీ అధ్యక్షులు గా, జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎస్సి, ఎస్టీ సెల్ చైర్మన్ గా, పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా కాకా ఉన్నారు. ఆయన చెన్నూర్ నుంచే మొట్టమొదటి సారి ఎమ్మెల్యే అయ్యారు. ఒక రకంగా చెన్నూర్, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం కాకా కుటుంబానికి రాజకీయంగా ఎదగడానికి ఒక కారణం అయ్యింది. కాకా పెద్ద కుమారుడు ప్రస్తుత బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ 2004 లో చెన్నూర్ నుంచి ఎమ్మెల్యే గా గెలుపొంది ఐదు ఏండ్లు కార్మిక మంత్రి గా ఉన్నారు. 2009 లో పెద్దపల్లి నుంచి కాకా రెండో కుమారుడు గడ్డం వివేకానంద ఎంపీగా పోటీ చేసి గెలిచారు. మొన్న చెన్నూర్ నుంచి ఎమ్మెల్యే గా పోటీ చేసి వివేక్ విజయం సాధించారు. ఇప్పుడు వివేక్ కుమారుడు గడ్డం వంశి పెద్దపల్లి ఎంపీ గా పోటీ చేస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ తోనే జీవితం

గడ్డం వెంకటస్వామి కుటుంబం జీవితం కు కాంగ్రెస్ పార్టీ తో విడరాని అనుబంధం ముడి పడి ఉన్నది. కాకా పెద్ద అల్లుడు, మాజీ మంత్రి శంకర్ రావ్ కూడ కాంగ్రెస్ పార్టీ నాయకుడే! కాంగ్రెస్ పార్టీ అంటే కాకా, కాకా అంటే కాంగ్రెస్ అనే విధంగా పరిస్థితి ఉండేది. తొలి, మలి తెలంగాణ ఉద్యమంలో కాకా పాత్ర చాలా కీలకం అయ్యింది. సిడబుల్యూసి సమావేశం ను సైతం కాకా తెలంగాణ కోసం కాకా బహిష్కరించిన చరిత్ర ఉన్నది. తెలంగాణ సాధనలో అప్పటి ఎంపీగా గడ్డం వివేక్ వెంకటస్వామి పాత్ర సైతం కీలకం అయ్యింది. ఉద్యమంలో ఆయన అరెస్ట్ కూడ అయ్యారు. రాజీనామా కూడా చేశారు. తెలంగాణ సాధనలో కాకా కుటుంబం కంట్రిబ్యూషన్ మరువలేనిది! అలాంటి కుటుంబం వారసుడిగా గడ్డం వంశి వచ్చాడు! తండ్రి ఎన్నికల్లో నియోజకవర్గం లో, వ్యూహాలు సిద్ధం చేసి అమలు చేయడం, తండ్రి లాగే ప్రజా సంబంధాలను కొనసాగించడం, బలోపేతం చేయడంలో వంశీ దిట్ట గా పేర్కొనవచ్చు! వక్తగా కూడ పేరున్నది. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ లలో అనర్గలంగా మాట్లాడుతాడు! మంచి మానవ సంభందాలు కొనగిస్తూ నాన్న లాగే ఉంటాడు అనే పేరుంది వంశీ కి! కాంగ్రెస్ పార్టీ హవా! సీఎం రేవంత్ రెడ్డి మద్దతు, ఆశీర్వాదం, మొత్తం నియోజకవర్గం లలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ల బలం, క్యాడర్ బలగం, జనం సపోర్ట్, కాకా కుటుంబంకు ఉన్న అభిమానం, గౌరవం, అన్నింటికి మించి పెద్ద నాన్న వినోద్, నాన్న ఎమ్మెల్యే కు ఉన్న మంచి పేరు, వంశీ ని గెలిపిస్తుంది, అనే నమ్మకం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉన్నది! దీనికి తోడు సిపిఐ, ఏఐటీయూసీ, ల, మొత్తంగా వామపక్షాల మద్దతు గెలుపుకు ఎసెట్ గా కూడ అవుతుంది. ఆల్ ది బెస్ట్ వంశీ గడ్డం! నిజానికి వయసు పరంగా చూసిన మిగిలిన పార్టీ ల అభ్యర్థుల కన్నా వంశీ ఏ యంగ్ అండ్ డైనమిక్ అభ్యర్థి గా పేర్కొనవచ్చు! ఇదో మంచి అవకాశం, యువతకు ప్రోత్సాహం కూడ అని పేర్కొనక తప్పదు!

కామ్రేడ్ మానం రామారావుకు విప్లవ జోహార్లు!

ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిస్టు ఉద్యమం గర్వించదగ్గ మార్క్సిస్టు లెనినిస్టు యోధులలో కామ్రేడ్ మానం రామారావు గారు ఒకరు. గుంటూరు జిల్లా బాపట్ల తాలూకా నర్సాయపాలెం గ్రామంలో జన్మించిన కామ్రేడ్ మానం రామారావు రైతు కూలీ పోరాట యోధునిగా, కమ్యూనిస్టు విప్లవకారునిగా సిపిఐ (ఎం.ఎల్)నాయకునిగా విప్లవోద్యమంలో వివిధ బాధ్యతలు నిర్వహించాడు. గుంటూరు జిల్లా మొదటి తరం కమ్యూనిస్టు యోధులలో ఆయన ఒకరు. ఆయన ఉద్యమ జీవితములో అనేక నిర్బంధాలు ,అరెస్టులు, రహస్య జీవితం వంటి క్లిష్ట పరిస్థితులను ఆయన ధైర్యంగా ఎదుర్కొన్నాడు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నాటినుండి ఆయన అనేక రైతు కూలీ పేదల ఉద్యమాలలో మమేకమై పనిచేశాడు. ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ కొల్లా వెంకయ్య గారితో పాటు పాత బాపట్ల తాలూకాలో అనేక మిగులు భూమి ,బంజరు భూముల పోరాటాలలో ముందుండి నిలిచాడు. తూర్పుగోదావరి జిల్లా కొండ మొదలు పోరాట మొదలు గుంటూరు జిల్లా పిడుగురాళ్ల దగ్గర కొండమోడు పోరాటం వరకు ఆయన ముందుండి నిలిచారు. రొంపేరు బంజర భూముల పోరాటంలో ప్రముఖ పాత్ర నిర్వహించాడు. కమ్యూనిస్టు ఉద్యమ చీలికలలో ఆయన కడదాకా విప్లవకారుల వైపే నిలిచాడు.

కామ్రేడ్స్ కొల్లా వెంకయ్య, దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డి ,చంద్ర పుల్లారెడ్డి సాహించిన సిద్ధాంత పోరాటంలో వారి పక్షాన నిలిచాడు. నక్సల్ బరి, శ్రీకాకుళ పోరాటాలు జరిగినప్పుడు వారి పక్షాన నిలబడ్డాడు. పార్వతీపురం కుట్ర కేసు డిఫెన్స్ నిర్వహణలో కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి గారు నిర్వహించినటువంటి ఉద్యమంలో కామ్రేడ్ మానం రామారావు గారు ముందున్నారు. విప్లవకారులలో వచ్చినటువంటి సిద్ధాంత విభేదాలలో ఆయన కామ్రేడ్ నాగిరెడ్డి పక్షాన నిలబడ్డారు. నక్సల్బరి నిర్మాత కామ్రేడ్ కాను సన్యాల్ ప్రధాన కార్యదర్శిగా, 2005వ సంవత్సరములో ఏర్పడిన సిపిఐ(ఎం.ఎల్) ఏర్పాటులో మానం రామారావు గారు కూడా భాగస్వామిగా ఉన్నారు. నిరాడంబరతకు, నిష్కలుష్ట దేశభక్తికి, ఆదర్శ కమ్యూనిస్టుకు నిలువెత్తు నిదర్శనం కామ్రేడ్ మానం రామారావు. 2013 మార్చి 22 వ తేదీన 93 సంవత్సరాల వయసులో అమరుడయ్యారు. కామ్రేడ్ మానం రామారావు లాంటి దేశభక్తి కలిగిన కమ్యూనిస్టు యోధులను నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలి. అదే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి. కామ్రేడ్ మానం రామారావు గారి 11వ వర్ధంతి సందర్భంగా ఆయనకు సిపిఐ(ఎమ్.ఎల్) రెడ్ స్టార్ నివాళులర్పిస్తున్నది.

మన్నవ హరిప్రసాద్. పోలిట్ బ్యూరో సభ్యుడు సిపిఐ (ఎమ్.ఎల్) రెడ్ స్టార్.
9346508846.

భగత్ సింగ్ బతికి ఉంటే!

మన భగత్ సింగ్ ఇప్పుడు బతికి ఉంటే ఇప్పటి పాలకుల వ్యవహారం చూసి ఏమి అనేటోడు? ఏమి చేసే వాడు? భగత్ సింగ్, సుఖ్ దేవ్,రాజ్ గురు లు ఈ దేశం యువత కు ఇచ్చిన సందేశం ను యువత స్ఫూర్తి గా తీసుకోవాలి! భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు ల త్యాగం వృధా కాకూడదు! స్వతంత్ర భారతదేశం లో నేడు పౌరులకు స్వతంత్రం లేని దుస్థితి ఉన్నది. మొత్తం గంప గుత్త గా చెప్పాలంటే, అబద్ధం రాజ్యం ఏలుతున్నది. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, నిజం అపహాస్యానికి గురి అవుతున్నది. నిజం జైల్లో, అబద్ధం విచ్చలవిడిగా బయట అధికారం చలాయిస్తున్నది. భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా, ఆ విప్లవ వీరుడిని స్మరించుకుంటూ.....

భగత్ సింగ్ ఏమంటారు అంటే? ఈ భూమిని, ఈ ప్రపంచాన్ని సృష్టించిన ఒక సర్వశక్తివంతుడు, సర్వాంతర్యామి, భగవంతుడు వున్నాడని మీరు నమ్ముతున్నారు. అలా అయితే దానిని ఆయన ఎందుకు సృష్టించాడో చెప్పగలరా? ఈ ప్రపంచంలో ప్రజలు పేదరికంతో, రకరకాల కష్టాలతో, బాధలతో అనేక అత్యాచారాలకు గురవుతూ జీవించుతున్నారు.

తృప్తిగా ఎవరూ జీవించడం లేదు!

ఎవ్వరూ తృప్తిగా జీవించడం లేదు. దయచేసి ఆయనకున్న శాసనాలకు లోబడి చేస్తున్నాడని అనబోకండి. ఆయనే గనుక కొన్ని శాసనాలకు కట్టుబడి వుండవలసినవాడైతే ఆయన కూడా ఒదిగిఒదిగి వుండవలసిన బానిస మాత్రమే కాగలడు. ఇలా జనాన్ని బాధపెట్టడం ఆయనకు సరదా అని అనబోకండి. నీరోచక్రవర్తి రోమ్ నగరాన్ని తగులబెట్టించాడు. నీరో పరిమిత సంఖ్యలోనే ప్రజలను హతమార్చాడు. అనేక విషాదాలను తన చిద్విలాసం కోసమే ఆయన జరిపించాడు. మరి అలాంటి నీరో చక్రవర్తి స్థానం చరిత్రలో ఏమిటి? చరిత్రకారులు ఆయనను ఏ పేరుతో పిలుస్తారు? నీరో చక్రవర్తిని ఎన్నిరకాల విషభరితమైన, అపభ్రంశమైన పేర్లను పెట్టి పిలవాలో అన్నీ పెట్టి మరీ పిలుస్తారు. నీరో చక్రవర్తి పరమ నిరంకుశుడు, హృదయం లేని పరమ క్రూరుడు అని చరిత్ర పుటలన్నింటా వర్ణించబడ్డాడు. ఇక చెంఘిజ్‌ఖాన్ తన క్రూరమైన సంతోషం కోసం వేలమందిని హతమార్చాడు. చెంఘిజ్‌ఖాన్ పేరు చెబితేనే మనకు వళ్లు మండుతుంది. అత్యంత ద్వేషం, అసహ్యం కలుగుతుంది. అలాంటప్పుడు ప్రపంచంలోని అశేష ప్రజల జీవితాలనే దు:ఖభాజనం, చేసే దేవుణ్ణి, ప్రతిరోజూ, ప్రతి గంట, ప్రతి నిమిషం కష్టాలతో, విషాదాలతో వారి జీవితాలను అధోగతి పాల్జేసే దేవుణ్ని, ఈనాటికీ వారిని కష్ట సముద్రాల్లో నిత్యమూ ముంచుతున్న దేవుణ్ణి మనం ఏమనాలి? చెంఘిజ్‌ఖాన్, నీరోచక్రవర్తి ఎప్పుడో ఒకసారి చేసిన దానికంటే దేవుడు ఈ ప్రపంచంలోని ప్రజలను నిత్యమూ కష్టాలకు, బాధలకు అత్యాచారాలకు గురి చేస్తున్నప్పుడు ఆయనను ఎలా పూజించాలి? ఎలా కొలవాలి? మీకు నా సూటి ప్రశ్న ఇది. ఇంచుమించు నరకప్రాయంగా వున్న ఈ ప్రపంచాన్ని ఆయన ఇలా ఎందుకు సృష్టించాలి? ఎల్లప్పుడూ మానవులకు ఆవేదనలనూ, అశాంతినీ కలుగజేసే విధంగా ఈ ప్రపంచాన్ని ఎందుకు సృష్టించాలి. దేవుడు సర్వశక్తి సమన్వితుడు కదా? ఏదైనాసరే చేయడానికి లేదా చేయకుండా వుండటానికి ఆయనకు శక్తి వుంది కదా? అటువంటప్పుడు ఇన్ని దు:ఖాలు, బాధలుపడే మానవుల్ని ఆయన ఎందుకు సృష్టించాలి? ఆయన చేసిన పనిని మనం ఎలా సమర్థించగలం?

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

మృత్యువు క్రీడ!

పూర్వం ఒక రకం మృత్యు క్రీడలు జరిపి ఆనందించేవారు వుండేవారట. (గ్లాడియేటరు సంస్థ నిర్వాహకులు వారు) ఆకలితో ఆరాటపడే సింహాలు, పులుల ముందు మనుషులను నెట్టేవారు. ఆ సింహాలకు, పులులకు ఆహారమై పోకుండా ఎవరైనా ఒక అభాగ్యుడు బయటపడితే వాడికి పంచభక్ష్య పరమాన్నాలు పెడతాం. సర్వసౌఖ్యాలు, సంపదలు ఇచ్చి సత్కరిస్తాం అనేవారట. సరిగ్గా అలాగే ఉంది దేవుడి సంగతి. సర్వజ్ఞుడు, సర్వశక్తిమంతుడు, సర్వచైతన్యమూర్తి అయిన భగవంతుడు ఈ దు:ఖమయ ప్రపంచాన్ని, అందులో అష్టకష్టాలు పడే మానవుడ్ని ఎందుకు సృష్టించాలి అని నేను అడుగుతున్నాను. ఇదంతా ఆయన ఆనందానికే అయితే, నీరోచక్రవర్తికి, భగవంతుడికి ఏమిటీ తేడా?

చేరసాలల్లో మగ్గే వారు!

చెరసాలలో మగ్గేవాళ్లు, ఆకలి మంటలతో అలమటించేవాళ్లు లక్షలాది కోట్లాది ప్రజలు ఈ ప్రపంచంలో వున్నారు. దోపిడీ చేయబడుతున్న కష్టజీవులు, కార్మికులు, అభాగ్యుఉ, దీనులు, హీనులు వున్నారు. వీరంతా తమ రక్తాన్ని స్వేదంగా మారుస్తున్నారు. ఈ రక్తాన్ని పిండి పెట్టుబడిదారీ వర్గాలు రాబందులవలె, జలగలవలె వీరిని పీలుస్తూ సంపన్నులవుతున్నారు. లక్షలాదిమందిని నిరుద్యోగులుగా, నిరర్థకులుగా చేస్తున్నారు. అంతేకాదు, అవసరమైతే తమ లాభాల రక్షణ కోసం, అధికోత్పత్తి చేసి నిల్వపడి వున్న సరుకులను, ఆహారధాన్యాలను సముద్రం పాలు చేస్తున్నారు.

ఆకలితో మలమలమాడే కోటాను కోట్ల ప్రజలకు ఈ ఆహార ధాన్యాలను, పాలడబ్బాలను, బట్టలను తదితర జీవితావసర వస్తువులను పంచిపెట్టరు. తమ చెమటను, రక్తాన్ని ధారపోసి శ్రామిక ప్రజలు పంటలు పండిస్తారు. తమ ఎముకలను సున్నంగా చేసి మహాభవనాలను కార్మికులు నిర్మిస్తారు. వారందరూ దారిద్ర్యంతో కడుపునిండా తిండిలేక, బట్టలేక, ఇల్లులేక ఎందుకు అలమటించాలి? దీనికి భగవంతుడు ఏమి సమాధానం చెపుతాడు? ఇలా ఎందుకు జరుగుతున్నది? ఇలా ఒకవైపున జరుగుతూ వుంటే నా సృష్టి అంతా సవ్యంగా వున్నదని భగవంతుడు ఎలా అనగలడు? దీనికి ఆయన ఏమైనా సమాధానం చెప్పగలడా? మౌనమే సమాధానమా?

యూత్ డే గా ప్రకటించాలి!

భగత్ సింగ్ వర్ధంతి నాడు దేశం ను మార్చ్ 23 ను యూత్ డే గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ కాగడాల ప్రదర్శన చేసేవాళ్ళం! భారీగా యువత ఇందులో పాల్గొనే వారు! నల్ల నేలలో లో ఇప్పటికీ కాగడాలా ప్రదర్శనలు చేస్తూ ఉంటారు. కోల్ బెల్ట్ లో భగత్ సింగ్ భవన్ లు, కాలనీలు ఇప్పటికీ కనిపిస్తూ ఉంటాయి! భగత్ సింగ్ యువజన సంఘాలు ఉన్నాయి. దేశంలో ఇప్పుడు ప్రజాస్వామ్యం లేదు! భారత్ మదర్ అఫ్ డెమోక్రసీ అంటారు. డెమోక్రసీ ని దేశంలో ఫాదర్ ఆఫ్ పవర్ అణిచి వేస్తున్నది. దేశం ఎన్నికల మోడ్ లోకి వచ్చేసింది! గత పది ఏండ్ల పాలనలో నిరుద్యోగం భారీగా పెరిగింది. ఇప్పుడు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో నిరుద్యోగులు ప్రజాస్వామ్య పరిరక్షణ తో పాటు, తమ హక్కుల సాధన కోసం భగత్ సింగ్ ఆశయాలకు అనుగుణంగా మార్పు దిశన దూసుకుని పోతారని ఆశిద్దాం!

ఆర్ఎస్పీను గుడ్డిగానే వ్యతిరేకిద్దామా?

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆయన ఒక బహుజన రాజ్యాధికార ఆశాదీపం.. ఐపీఎస్ అధికారిగా ఇంకా ఏడేండ్ల సర్వీసు ఉన్నా.. వీఆర్ఎస్ తీసుకొని రాజకీయాల్లోకి వచ్చారు. 'తన రూటే సెపరేటు' అన్నట్టు బహుజన్ సమాజ్ పార్టీలో చేరారు. అప్పటి అధికార బీఆర్ఎస్, విపక్ష కాంగ్రెస్ లను కాదనుకొని... తన సిద్ధాంతాలకు అనుగుణంగా 'ఏనుగు' ఎక్కి తన పాలిటికల్ జర్నీని మొదలుపెట్టారు. అయితే మూడేండ్లు కూడా పూర్తి చేసుకోకముందే.. బీఎస్పీతో తన బంధాన్ని తెంచుకున్నారు.

ఐపీఎస్ అధికారిగా ఆర్ఎస్పీ వివిధ హోదాల్లో 26 ఏండ్ల పాటు బాధ్యతలు నిర్వర్తించారు. అనేక శాఖల్లో పని చేశారు. తెలంగాణ గురుకులాల సొసైటీ కార్యదర్శిగా ఆయన సాధించిన విజయాలను ప్రపంచం చూసింది. విద్యార్థులను ఆయన తీర్చిదిద్దిన తీరు ప్రశంసలు అందుకున్నది. ఇ-ప్లస్ క్లబ్‌లు, వాయిస్ ఫర్ గర్ల్స్, హార్స్ రైడింగ్, ఫిల్మ్ మేకింగ్, సంగీతం, డ్యాన్స్, వాటర్ స్పోర్ట్స్, పర్వతారోహణ, ఇగ్నిటర్, డబ్ల్యు ప్లస్ క్లబ్‌లు, ఇంపాక్ట్ ఇలా అనేక వినూత్న కార్యక్రమాలను ఆర్ఎస్పీ చేపట్టారు. ప్రపంచ ప్రఖ్యాతి ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించేందుకు మాలావత్ పూర్ణను ప్రోత్సహించారు. ఆయన హయాంలో ఎందరో మంది బహుజన విద్యార్థులు అమెరికా, ఇతర దేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించడాన

మానవతా దృక్పథంతో ఆస్పత్రులు పని చేయాలి

- కొండా విశ్వేశ్వర్ రెడ్డి, అందెల శ్రీరాములు
- వైద్యవృత్తి అన్ని రంగాల్లోకెల్లా పవిత్రమైంది

మహేశ్వరం, మార్చి 22 (జనం సాక్షి)

మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన నూతన కొండేటి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు ముఖ్య అతిథులు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదలకు నాణ్యమైన వైద్యం తక్కువ ధరకు అందించాలని కోరారు. వైద్యవృత్తి అన్ని రంగాల్లోకెల్లా పవిత్రమైందన్నారు. రోగుల పట్ల మానవతా దృక్పథంతో సిబ్బంది పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, తుక్కుగూడ మున్సిపాలిటీ ఛైర్మన్ కాంటేకార్ మధుమోహన్, కౌన్సిలర్లు రాజమోనిరాజు, బోధ యాదగిరి రెడ్డి, బాకీ విలాస్, శ్రీనివాస్ నాయక్ సహా బీజేపీ నాయకులు, ఆస్పత్రి యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమికి లోకసత్తా పార్టీ మద్దతు

అల్వాల్, మార్చి 22 (జనం సాక్షి)

ఈ దేశంలో సంక్షేమము అభివృద్ధి ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో అది భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తోనే సాధ్యమవుతుందని లోకసత్తా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ వర్మ అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడగలిగిన సమర్థుడు నరేంద్ర మోడీ దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని లోక్సత్తా పార్టీ దేశంలో రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఎన్డీఏ కూటమికి మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నది. కావున లోక్సత్తా పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు ఈ నిర్ణయాన్ని స్వాగతించి ఎన్డీఏ కూటమికి మద్దతు ఇవ్వాలని కార్యకర్తలను కోరుతున్నాము.

చుక్క చుక్క నీటిని వడిసి పడుదాం

నీటి వృధా అరికడదాం

హైదరాబాద్, మార్చి 22 (జనం సాక్షి):

ప్రతి ఒక్క రు నీటిని వృదా చేయకుండా,ప్రతి చుక్క నీటిని కాపాడుకోవాలని సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని నీటి వృదా అరికట్టడం, వాన నీటిని కాపాడుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు భూగర్భ జలాల పెంపుకు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్ళి ప్రజలకు అవగాహన కల్పించారు.

హైదరాబాద్లో జేకేఏ ఇండియా 50 ఏళ్ల వేడుకలు

ఇన్విటేషనల్ ఇంటర్నేషనల్ కరాటే టోర్నమెంట్ 2025కి ఆతిథ్యం

ఖైరతాబాద్, మార్చి 22 (జనం సాక్షి) :

జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా(జేకేఏఐ) హైదరాబాద్లో ప్రతిష్టాత్మకమైన ఇన్విటేషనల్ ఇంట ర్నేషనల్ కరాటే టోర్నమెంట్ 2025కి భారత్ ఆతి థ్యం ఇవ్వనుందని ప్రకటిం చింది. 2025 జనవరి 18 నుంచి 22 వరకు హైదరాబాద్లో లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఈ టోర్నీ జరగనుంది. ప్రపం చవ్యాప్తంగా 3000 మంది పార్టిసిపెంట్లు ఇందులో పాల్గొననున్నారు. ఈ ఈవెంట్కు జేకేఏ ఇండియా, షిహాన్ ఆనంద్ రత్న మద్దతు ఇస్తున్నారు. జేకేఏఐ తెలంగాణ రాష్ట్రం ద్వారా సెన్సై రాపోలు సుద ర్శన్, చీఫ్ ఇన్స్ట్రక్టర్ జేకేఏఐ తెలంగాణ, సెన్సా యి దయానంద్ కుమార్, చీఫ్ ఇన్స్ట్రక్టర్-సెన్సై దయానంద్ కుమార్ పర్యవేక్షణలో జేకేఏఐ తెలం గాణ రాష్ట్రం ద్వారా నిర్వహించబడ నుంది. జేకేఏ ఐ మూడు టోర్నమెంట్లను కూడా ప్రకటించింది 42 వ జేకేఏఐ ఇండియా నేషనల్ కరాటే టోర్నమెంట్ 2025. 17వ ఆల్ ఇండియా జేకేఏఐ క్యూ లెవల్ కరాటే టోర్నమెంట్ 2025, 12వ ససాకి, షోయిచి, మెమోరియల్ సీనియర్స్ నేషనల్ కరాటే టోర్న మెంట్ 2025. జేకేఏఐ తెలంగాణ హెూంబు డోజెలో పోటీ వివరాలను తెలియజేయడానికి ప్రెస్ మీట్ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఇన్స్ట్రక్టర్లు, ఏడవ డాన్ జేకేఏఐ సెన్సాయి రాపోలు సుదర్శన్, సెన్సాయి దయానంద్ కుమార్ మాట్లాడుతూ జేకే ఏ భారతదేశ చరిత్రలో ఈ పోటీ భారతదేశంలో మొదటి సారిగా నిర్వహించబడుతోందన్నారు. ఈ పోటీ దాని అభ్యాసకులకు స్వీయ క్రమశిక్షణ ద్వా రా శ్రేష్ఠతను తెచ్చే కరాటకు మరింత బహిర్గతం చేస్తుందని ఆశిస్తున్నానన్నారు.

నెక్నాంపూర్ దేవాదాయ శాఖ భూముల్లో కూల్చివేతలు

రాజేంద్రనగర్, మార్చి 22 (జనం సాక్షి)

ప్రభుత్వ భూములు, దేవాదాయ భూముల్లో అక్రమ నిర్మాణాలు, కబ్జాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని గండిపేట మండల తహసిల్దార్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. గండిపేట మండలం మణికొండ మున్సిపాలిటీ పరిధి నెక్నాంపూర్ లోని సర్వే నంబర్ 116లోని దేవాదాయ శాఖకు సంబంధించిన శ్రీ గణేష్ దేవాలయ భూముల్లో అక్రమంగా నిర్మించిన ప్రహరీ, గదులను శుక్రవారం ఉదయం భారీ పోలీసు బలగాల నడుమ రెవెన్యూ, దేవదాయశాఖ అధికారులు సంయుక్తంగా పాల్గొని కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సహాయ కమిషనర్ శేఖర్ ,పర్యవేక్షకులు సి.మోహన్, కార్యనిర్వణాధికారిని అరుణ కుమారి, ఆలయ వివిధ ఆలయాలు దేవాదాయ శాఖ మండల రెవెన్యూ అధికారి హరిత, గండిపేట్ మండల రెవెన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రాత్రి వేళల్లోనూ ట్యాంకర్ల డెలివరీలు

- అదనపు ట్యాంకర్లు, డ్రైవర్ల ఏర్పాటు
- నైట్ షిఫ్ట్లో పనిచేసేందుకు సిబ్బంది, పర్యవేక్షణకు ఇన్ ఛార్జి నియామకం
- ట్యాంకర్ బుకింగ్ తగ్గించుకోవడానికి ప్రత్యేక కార్యాచరణ

హైదదాబాద్ మార్చి 22 (జనంసాక్షి)

జలమండలి వేసవి కార్యాచరణపై పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ సమీక్ష నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఈ సమీక్షా సమావేశానికి ఎండీ సుదర్శన్ రెడ్డితో పాటు డైరెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి నెలలోనే భూగర్భ జలాలు అడుగంటిపోయిన కారణంగానే జలమండలి ట్యాంకర్లకు డిమాండ్ పెరిగిందన్నారు. అంతే తప్ప.. నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. నగరంలోని ప్రధానంగా 4 డివిజన్లలో (డివిజన్- 15, 6, 9, 18) ట్యాంకర్ల డిమాండ్ బాగా ఉందని.. మొత్తం బుకింగ్స్ లో 73 శాతం ఇక్కడి నుంచే వస్తున్నట్లు గుర్తించామన్నారు. గతేడాది ఇదే నెల సరఫరా చేసిన నీరు కంటే.. ఈ ఏడాది అదనంగా మరో 10 ఎంజీడీల నీరు సరఫరా చేసినట్లు వెల్లడించారు. ఈ ఏప్రిల్ నాటికి అదనంగా మరో 12 ఎంజీడీల జలాలు సరఫరా చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

రాత్రి వేళల్లోనూ సరఫరా!

డిమాండ్ను తట్టుకునేందుకు వీలుగా.. ఇక నుంచి రాత్రి సమయాల్లోనూ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. రాత్రి సమయాల్లో పనిచేసేందుకు సిబ్బందిని సమకూర్చుకోవాలన్నారు. అదనపు షిఫ్ట్ వేసి.. నీరు సరఫరా చేసే ఏర్పాట్లు చేయాలన్నారు. పగటి వేళల్లో గృహ అవసరాలకు.. రాత్రి వేళ కమర్షియల్ అవసరాలకు ట్యాంకర్లను డెలివరీ చేయడానికి నిర్ణయించినట్లు తెలిపారు.

వైద్య వృత్తి చాలా గొప్పది

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

మహేశ్వరం, మార్చి 22 (జనం సాక్షి)

తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ తీగల అనితా హరినాథ్ రెడ్డి ,ఎమ్మెల్యేలు వేముల వీరేశం, జయవీర్ రెడ్డి, మాజీ మంత్రులు జానారెడ్డి, మోత్కుపల్లి నర్సింహులు, మాజీ శాసన సభ్యులు కె.స్. రత్నంతో కొండేటి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, కే ఎల్ ఆర్ మాట్లాడుతూ...అన్ని వృత్తులకంటే వైద్య వృత్తి చాలా గొప్ప వృత్తి అన్నారు.వైద్యులు మానవనీయ కోణంలో ప్రజలకు సేవ చేయాలన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్య సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ప్రతి పేదవాడికి ఆరోగ్యశ్రీ కార్డు,108,104ను ప్రవేశపెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు జంగారెడ్డి, సత్యనారాయణ, పాండు రంగారెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, చిన్నా రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

అంగన్వాడి కేంద్రంలో ఘనంగా పోషణ మాసోత్సవాలలో వక్తలు

కీసర, మర్చి 22 (జనం సాక్షి)

పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలను తీసుకోవడంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని దమ్మాయిగూడ మున్సిపల్ కమీషనర్ రాజమల్లయ్య అన్నారు. పోషణ పక్షం లో భాగంగా నాగారం సెక్టర్ దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని అహ్మద్ గూడా లో శుక్రవారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ రాజ మల్లయ్య, ప్రాజెక్టు ఆఫీసర్ ఉదయశ్రీ, సెక్టర్ సూపర్వైజర్ అంజమ్మ, డాక్టర్ వెంకన్న హాజరయ్యారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే, ఎలాంటి రోగాలు దరిచేరవని, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. పిల్లల ఎదుగుదల, శారీరక, మానసిక వికాసం కోసం అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. గర్భిణులు, బాలింతలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాల్లో ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్, ఏఎన్ఎం మంగ, రాధిక, అంగన్వాడీ టీచర్లు, పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ సిస్టంపై అవగాహన కార్యక్రమం

హైదరాబాద్ సిటీ,మార్చి 22(జనం సాక్షి):

జిహెచ్ఎంసిలో శానిటేషన్ వర్కర్ల హాజరుకు సంబంధించి ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ సిస్టం అమలు చర్యలలో భాగంగా మొబైల్ ద్వారా సంబంధిత యాప్లో హాజరు నమోదుపై ఏఎంహెచ్ఓలు, ఎస్ఎఎ ్ఏలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పిం చారు. శుక్రవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఐటి శాఖ ఆధ్వర్యంలో ఏఎంహె చ్వోలు, ఎస్ఎఫ్ఏలకు వీడియో ఆధారితంగా ప్రక్రియను అవగాహన కల్పించి, సంబంధిత అప్లికేషన్ ఏ విధంగా ఉపయోగించాలన్న విషయమై వివరించారు.ఎంప్లాయ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ, యస్ఎఫ్ఏ సెల్ఫ్ అటెండెన్స్ ప్రక్రియ, వర్కర్ల హాజరు ప్రక్రియలపై వివరించారు.జిహెచ్ఎంసి ఎఫ్ఆర్ఎస్ (ఫేస్ రికాంగ్నిస్సెడ్ సిస్టమ్) మొబైల్ యాప్లో హాజరు తీసుకోవాలని, వన్ టైం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఎస్ఎఫ్ఏ సెల్ఫ్ హాజరు తీసుకుని, ఆ తర్వాతే ఉద్యోగుల గ్రూప్ అటెండెన్స్ తీసుకోవాలని తెలిపారు. ఉద్యోగులం దరూ హాజరు క్యాప్చర్ యాప్లో నమోదు ప్రక్రియ ముఖ్యమైనదన్నారు. అనంతరం పలువురి సందేహాలను నివృత్తి చేయడంతో పాటు, ప్రాక్టికల్గా మొబైల్లో హాజరు నమోదు ఏవిధంగా చేయాలో ఐటీ అధికారులు నేర్పించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ పద్మజా, ఐటి ప్రతినిధులు, ప్రాజెక్టు లీడ్, ఏ ఎం హెచ్వోలు, ఎస్ఎఫ్ఏలు, తదితరులు పాల్గొన్నారు.

వైద్య వృత్తి చాలా గొప్పది

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

మహేశ్వరం, మార్చి 22 (జనం సాక్షి)

తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ తీగల అనితా హరినాథ్ రెడ్డి ,ఎమ్మెల్యేలు వేముల వీరేశం, జయవీర్ రెడ్డి, మాజీ మంత్రులు జానారెడ్డి, మోత్కుపల్లి నర్సింహులు, మాజీ శాసన సభ్యులు కె.స్. రత్నంతో కొండేటి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, కే ఎల్ ఆర్ మాట్లాడుతూ...అన్ని వృత్తులకంటే వైద్య వృత్తి చాలా గొప్ప వృత్తి అన్నారు.వైద్యులు మానవనీయ కోణంలో ప్రజలకు సేవ చేయాలన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్య సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ప్రతి పేదవాడికి ఆరోగ్యశ్రీ కార్డు,108,104ను ప్రవేశపెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు జంగారెడ్డి, సత్యనారాయణ, పాండు రంగారెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, చిన్నా రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

హెూలీ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి

శేరిలింగంపల్లి, మార్చి 22 (జనంసాక్షి) :

ఎక్కడపడితే అక్కడ..ఎలా పడితే ఎలా ఎవరి పైన పడితే వారిపైన ఇష్టానుసారంగా రంగులు చల్లి ఎంతో అందమైన రంగుల పండుగ(హెూలీ) అర్థానికి ఫెడార్థాన్ని తీసుకురావద్దని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి స్పష్టం చేశారు. ఈ మేరకు సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలు విషయాలను వెల్లడించారు. హెూలీ పండుగను సాకుగా చూపిస్తూ అవసరమైన ప్రదేశాలలో, అవసరం లేని పరిస్థితులలో ఇతరులపై రంగులు చల్లకూడద ని... వాహనాల పైన, వ్యక్తులకు అనవసరమైన రంగులను పూయ కూడదని, ప్రజలను నడిచే రోడ్లపై కూడా ఇష్టానుసారంగా రంగులను వెదజల్లడం పబ్లిక్ న్యూసెన్స్ కింద పరిగణించాల్సి వస్తుందని సిపి వెల్లడించారు. రంగులు చల్లుతూ.. రంగు బాటిల్లను చేతిలో పట్టుకొని వివిధ వాహనాలపై ర్యాలీగా బయలుదేరి ప్రజలను ఆందోళనకు గురిచే యడం చట్టరీత్యా నేరమని సిపి హెచ్చరించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలందరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయని, ఆహ్లాదకరమైన వాతావరణంలో సంతోషకరమైన రంగుల పండుగను హర్షాతిరేకాల మధ్య జరుపుకోవాలని సిపి అవినాష్ మహంతి సూచించారు.

నేను పక్కా లోకల్

మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

నేను పక్కా లోకల్, నా స్వస్థలం నారాయణపేట, నా అత్తారిల్లు గద్వాల, పాలమూరులో స్వంత ఇల్లు ఉందని, నా పార్లమెంటు నియోజకవర్గం మహబూబ్ నగర్ అని పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, ప్రజల సేవకురాలిగా అన్ని రకాల అభివృద్ధిలో నా పాత్ర ఉందని ఆమె తెలిపారు . పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు కోసం పాదయాత్ర చేశానని, పట్టణ నడిబొడ్డులోని అంబేద్కర్ చౌరస్తాలో దీక్షలు చేపట్టానని, నా ధీక్షలతో అప్పటి ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు . అనంతరం జరిగిన పరిణామాలతో బీఆర్ఎస్ స్వార్థపూరిత రాజకీయాలతో ప్రాజెక్టు డీపీఆర్ మార్చారని ఆమె ఆరోపించారు. పాలమూరు కు అనుబంధం లేని కాంగ్రెస్ అభ్యర్థి, ఈ ప్రాంతంకు సంబంధించిన వ్యక్తి కాదని, అలాంటి వారికి ఓటు వేయకుండా తరమాలని ఆమె పిలుపునిచ్చారు. ఆరు గ్యారెంటీల్లో ఒక్క అంశం అయిన మహిళాలకు ఉచిత ప్రయాణం పేరుతో ప్రధాన రహదారి పైనే ఉచిత బస్సు ప్రయాణం చూపించి, గ్రామాల్లో బస్సు సౌఖర్యమే లేదని ఆమె ఎద్దేవా చేశారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు కరెంట్ ఫ్రీ , మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు, రైతు భరోసా, చేయూత లాంటి అనేక పథకాలతో అరచేతిలో వైకుంఠం చూపించారని ఆమె ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బంటుగా డీకే అరుణ అభ్యర్థిత్వంతో మీ ముందుకు వచ్చానని, ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

25న కబేళాలు, రిటైల్ బీఫ్ షాపుల మూసివేత

జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్

హైదరాబాద్, మార్చి 22 (జనం సాక్షి):

హెూలీ సందర్భంగా ఈ నెల 25న జిహెచ్ఎంసి పరిధిలో గల పశువుల కబేళాలు, రిటైల్ బీఫ్ షాపులను మూసివేయడం జరుగుతుందని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. మార్చి 25న షాపులను మూసివేయుటకు జిహెచ్ఎంసి ఆక్ట్ 1955 సెక్షన్ 533 (బి) కింద సంబంధిత షాపుల యజమానులకు నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. పశువుల కబేళాలు, రిటైల్ బీఫ్ షాపుల మూసివేత ఆదేశాలను అమలు చేయడంలో వెటర్నరీ,ఆయా మున్సిపల్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

విజయ డయాగ్నస్టిక్స్లో అత్యాధునిక ఓపెన్ ఎంఆర్ఐ

ఖైరతాబాద్, మార్చి 22 (జనం సాక్షి) :

అధునాతన డయాగ్నస్టిక్ ఇమేజింగ్ అందుబాటును విస్తృతం చేస్తూ ఫ్యూజిఫిల్మ్ ఇండియా భారత దేశపు అతి పెద్ద ఇంటిగ్రేటెడ్ బి2 సి డయాగ్నస్టిక్ చైన్ అయిన విజయ డయాగ్నస్టిక్ సెంటర్లో అద్భుతమైన ఓపెన్ ఎంఆర్ఐ యంత్రం 'ఎపెర్టో లూసెంట్' ను ఏర్పాటు చేస్తున్నట్లు ఫ్యూజిఫిల్మ్ ఇండియా ఎండీ కోజీవాడా శు క్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకట నలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఫ్యూజి ఫిల్మ్ ఇండియా, విజయా డయాగ్నస్టిక్ సెంటర్ మధ్య ఈ సహకారం డయాగ్నస్టిక్ టెక్నాలజీలో గణనీయమైన పురోగతిని సూచిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ కేర్ బిజినెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, హెచ్ఓడీ చందర్ శేఖర్ సిబల్, విజయ డయాగ్నస్టిక్ సెంటర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శేషాద్రి వాసన్ పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
23 మార్చి 2024

ఎమ్మెల్సీ పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి)

మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఉప ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు చేయాలని నారాయణపేట స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ ఆదేశించారు. ఈనెల 28 న జరిగే ఎమ్మెల్సీ పోలింగ్‌కు సంబంధించి జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సెక్టార్, జోనల్, రూట్ ఆఫీసర్లు, పి.ఓ, ఏపిఓ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడతూ..ఈ నెల 28న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ జరుగుతుందని, నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించి ఈ నెల 23, 26 న రెండు దఫాలుగా ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు, సిబ్బందికి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో శిక్షణ ఉంటుందని, ఆ శిక్షణలో ఎన్నికల పోలింగ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేస్తారని అదనపు కలెక్టర్ చెప్పారు.ఈ నెల 27 న మహబూబ్ నగర్ లోని డిస్ట్రిబ్యూటర్ సెంటర్‌లో ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేస్తారని, వాటితో పాటు ఒకే నంబర్ కలిగిన రెండు బ్యాలెట్ బాక్స్‌లను అందజేస్తారన్నారు. నారాయణపేట జిల్లాలో ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, మున్సిపల్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు అంతా కలిపి మొత్తం 205 మంది ఎమ్మెల్సీ ఓటర్లు ఉన్నారని, వారికి గుర్తింపు కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు.మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఈ నెల 27 న ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూటర్ సెంటర్ లో ఎన్నికల సామాగ్రిని తీసుకునేటప్పుడు నిశితంగా పరిశీలించి, బ్యాలెట్ పేపర్లను సరిచూసుకొని, పోలీస్ ఎస్కార్ట్ మధ్య నారాయణపేట ఎంపీడీవో కార్యాలయంలోని పోలింగ్ కేంద్రానికి ఎన్నికల

సామాగ్రిని తీసుకువచ్చి ఒక గదిలో భద్రపరచాలన్నారు. మరుసటి రోజు 28 న ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 4 గంటలకు ముగుస్తుందని ఆయన తెలిపారు.సాయంత్రం 4 లోపు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, నాలుగు గంటల లోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఎంత మంది ఓటర్లు ఉన్న వారు ఓటు వేసే వరకు పోలింగ్ కొనసాగుతుందని చెప్పారు. పోలింగ్ కేంద్రంలో ఇన్ సైడ్, అవుట్ సైడ్ లో రెండు సిసి కెమెరాలు ఉండేలా సంబంధిత ఏజెన్సీతో మాట్లాడి వెబ్ కాస్టింగ్ చేయాలన్నారు. 27న ఉదయం నుంచి 28 సాయంత్రం వరకు నారాయణపేట ఎంపీడీవో పోలింగ్ కేంద్రం వద్ద పోలీసు అధికారులు పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. కేంద్రం లోపల ఒక వెయిటింగ్ గదితో పాటు ఓటర్లకు కనీస వసతి సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే ఒక్కో పార్టీ తరపున ఒక ఏజెంట్, ఒక రిలీవర్‌కు మాత్రమే కేంద్రంలో ఉండేందుకు అనుమతి ఉంటుందన్నారు. పోలింగ్ రోజున ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, పోలీసులు, ఇతర సిబ్బందికి భోజన వసతి కల్పించాలని రెవెన్యూ అధికారులకు ఆయన సూచించారు.ఎన్నికల విధుల్లో పాల్గొనే పిఓ, ఏపిఓ, సెక్టార్, జోనల్, రూట్ అధికారులకు ఐడి కార్డులు ఇవ్వాలని చెప్పారు.అయితే ఎమ్మెల్సీ ఓటర్లుగా ఉన్న ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు, ఎమ్మెల్యే లు పార్టీ గుర్తులు, కండువాలు, పార్టీ రంగులు కలిగిన చేతి రుమాళ్ళ తో పోలింగ్ కేంద్రానికి రావడం నిషేధమని, పోలీసు శాఖ అధికారులు ఓటర్లకు పోలింగ్ కేంద్రం బయటే ఈ విషయాన్ని చెప్పి, అలాంటివేమీ లేకుండా వారిని కేంద్రం లోపలికి పంపించేలా తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. పోలింగ్ ముగిగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులు, మిగిలిపోయిన బ్యాలెట్ పత్రాలు, ఇతర సామాగ్రిని సరిచూసుకొని, పూర్తి డిక్లరేషన్‌తో తిరిగి మహబూబ్ నగర్ లోని రిసెప్షన్ సెంటర్‌కు బస్సులో పోలీస్ ఎస్కార్ట్ మధ్య తరలించాలని తెలిపారు.పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లను రిసెప్షన్ సెంటర్ కు తరలించే సమయంలో బస్సును మధ్యలో ఎక్కడా ఆపరాదని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో మధుసూదన్, ఎస్‌డిసి రాజేందర్ గౌడ్, జెడ్పి సీఈఓ శైలజ, డిప్యూటీ సీఈవో జ్యోతి, డిఎస్‌పి నల్లపు లింగయ్య, సెక్టార్, జోనల్, పివో, ఏపీవోలు పాల్గొన్నారు.

వేసవిలో వన్య ప్రాణులకు ప్రత్యేక రక్షణ కల్పించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ బ్యూరో మార్చ్ 22 (జనం సాక్షి)

స్థానిక మెదక్ జిల్లా పోచారం లో ఉన్న వన విజ్ఞాన కేంద్రన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించారు. 4.5 కిలో మీటర్లు సఫారీ వాహనంలో అట వీ ప్రాంతం తిరిగి జింకల ప్రత్యుత్పత్తి కేంద్రంను జింకలని, నెమళ్ళు, మనుబోతులు, పక్షులను, ఇతర అటవీ జంతువుల ను చూశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి కాలం లో ఎండలు ఎక్కువగా ఉండడం వల్ల వన్య ప్రాణులకు ప్రత్యేక రక్షణ కల్పించాలని ,జంతువులకు ఆహారం ,త్రాగు నీరు అందించాలని అధికారులను ఆదేశించారు. వన విజ్ఞాన కేంద్రం ఏర్పాటు,అటవీ విస్తీర్ణం, సందర్శకుల సమయ పాలన గురించి అటవీ అధికారులను అడిగి తెలుసుకు న్నారు. అటవీ జంతువులకు త్రాగు నీరు,ఆహారం ,రక్షణ ఏ విధంగా ఇస్తారు అని అధికారులను వివరాలు అడిగి తెలు సుకున్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి, హవేలీ ఘనపూర్ మండల్ తహసిల్దార్ నారాయణ,అటవీ సెక్షన్ అధికారి శ్రావణ్ కుమార్, బీట్ ఆఫీసర్ ప్రసాద్ గౌడ్, అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలను పక్కబందిగా నిర్వహించాలి

ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

జిల్లా పరిధిలో పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఎస్పి యోగేష్ గౌతమ్ పోలీసు అధికారులకు తెలిపారు. శుక్రవారం ఉదయం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతం ఎక్సైజ్ పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఎన్నికల విధులను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని జిల్లా పరిధిలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, పార్లమెంట్ ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున నారాయణపేట జిల్లా పరిధిలో పక్కడ్బందీగా ఎన్నికలు నిర్వహించేందుకు అక్రమ మద్యం నివారించి తగు చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. జిల్లాలో అక్రమంగా నిర్వహించే బెల్ట్ షాపులలో మద్యం విక్రయాలను అరికట్టాలని, అలాగే జిల్లా సరిహద్దు బార్డర్ చెక్ పోస్టు వద్ద పోలీసులతో పాటు, ఎక్సైజ్ పోలీసులను కూడా నియమించాలని సూచించారు. సరిహద్దు చెక్పోస్ట్‌ల వద్ద అక్రమంగా తరలించే డబ్బు, మద్యం , గంజాయి, బంగారం, ఇతర విలువైన వస్తువులు

రవాణా జరుగకుండా పూర్తి స్థాయి నిఘా ఏర్పాటు చేసి అధికారులు సమన్వయంతో పని చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు.గ్రామాలలో బెల్ట్ షాపులపై, గుడుంబా, గంజాయి మొదలగు వాటి పై సంయుక్తంగా దాడులు నిర్వహించి ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్పి ఎన్ లింగయ్య, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ సుధాకర్, పేట, కోస్గి ఎక్సైజ్ సీఐలు అశోక్ కుమార్, బాలకృష్ణ, ఎస్సైలు రమేష్, గురువయ్య, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలి

బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కే.రామకృష్ణ డిమాండ్

నాగర్ కర్నూల్ ఆర్సీ మార్చి 22(జనంసాక్షి):

, తెలంగాణ రాష్ట్రంలో ప్రవేట్ పాఠశాలలు ప్రైవేట్ జూనియర్ కళాశాలల వారు నిబంధనలకు విరుద్ధంగా ప్రస్తుత విద్యా సంవత్సరం వచ్చే విద్యా సంవత్సరం అడ్మిషన్లు ప్రస్తుతం రిజల్ట్స్ రాకంటే ముందే ముందస్తుగా నిర్వహిస్తూ, ప్రచార హెర్డింగ్ల ద్వారా విస్తృత ప్రచారం చేస్తున్న విద్యాసంస్థలపై విద్యాశాఖ ఇంటర్ బోర్డు అధికారులు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆఫర్ల పేరుతో ఈ తేదీలోపు అడ్మిషన్ తీసుకుంటే ఇంత ఫీజు రాయితీ అంటూ ప్రైవేట్ పాఠశాలలు, ప్రైవేట్ జూనియర్ కళాశాలల వారు రాష్ట్రంలో నిబంధనకు విరుద్ధంగా అడ్మిషన్ల ఫీజుల పేరిట వేలాది రూపాయలు వసూలు చేస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలపై సంబంధిత విద్యాశాఖ అధికారులు తక్షణమే

స్పందించాలని బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే. రామకృష్ణ అన్నారు. అదేవిధంగా కొన్ని కార్పొరేట్ పాఠశాలలో, కళాశాలలో వారి బ్రాంచ్ లో అడ్మిషన్లు అయిపోయిన కూడా వచ్చే విద్యా సంవత్సరం మొదటి టర్మ్ ఫీజు కట్టించుకుంటున్నట్లు అయితే అలాంటి ప్రైవేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా కార్పొరేట్, ప్రైవేట్ కళాశాలల వారు రాష్ట్ర వ్యాప్తంగా ఇండ్ల ముందుకు వెళ్తూ మాయమాటలు చెబుతూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్ ఫీజు లే వేలాదిగా వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రైవేట్ యాజమాన్యాల దోపిడీ ఆగిపోవాలంటే సంబంధిత విద్యాశాఖ అధికారులు పూర్తిస్థాయిలో తనిఖీలు చేయాలని అన్నారు. ఈ రాష్ట్రంలో విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని, ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

సరిహద్దు బోర్డర్ చెక్ పోస్ట్‌లలో తనిఖీలు పక్కగా చేపట్టాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ బ్యూరో మార్చి 22 (జనం సాక్షి)

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బోర్డర్ చెకోపోస్టుల్లో వాహనాల తనిఖీలు పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ అధికారుల కు సూచించారు. శుక్రవారం మెదక్ నియోజకవర్గం హవేలి ఘనపూర్ మండల్‌లోని పోచమ్మ రాల్ వద్ద ఏర్పాటుచేసిన జిల్లా బార్డర్ చెక్ పోస్ట్ ను ఆర్డీవో రమాదేవి తహశీల్దార్ ర్ తో కలసి ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా జిల్లా కలెక్టర్ రిజిస్టర్‌లను పరిశీలించి ఈ సందర్భంగా స్టాటిక్ సర్వే లెన్స్ బృందాలకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలను పారదర్శకం గా నిర్వహించేందుకు నగదు, బంగారం, ఇతరత్రా కానుకల పంపిణీ చేసే అవకాశం ఉన్నందున ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. తనిఖీల ప్రక్రియను వీడియో చిత్రీకరణ చేయాలన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఫ్లయింగ్స్క్వాడ్, స్టాటిస్టికల్ అకౌంటింగ్, వీడియో సర్వేలెన్స్, వ్యయ పరిశీలకుల బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆధారాలు లేకుండా భారీ ఎత్తున నగదు, బంగారం వంటివి తరలిస్తే వెంటనే సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగించాలన్నారు. సీజ్ చేసిన వస్తువులకు వివరాలు కూడిన రశీదులను అందజేయాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రమాదేవి, తాహసిల్దార్ నారాయణ, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్స్ డిమాండ్స్ డేను విజయవంతం చేద్దాం

వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి డి. మాధవరావు

వనపర్తి బ్యూరో మార్చి 21 (జనం సాక్షి)

జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరిస్తూ, మీడియా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ, షహీద్ భగత్ సింగ్ వర్ధంతి రోజైన ఈ నెల 23న దేశ వ్యాప్తంగా ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్(ఐజేయు) ఇచ్చిన జర్నలిస్ట్స్ డిమాండ్స్ డే పిలుపును రాష్ట్ర వ్యాప్తంగా అన్ని

జిల్లా కేంద్రాల్లో విజయవంతంగా నిర్వహిం చాలని, టీయూడబ్ల్యూజే రాష్ట్ర శాఖ తెలిపారు. 23 శనివారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో వనపర్తి జిల్లా అధ్యక్షు లు జి. మధు గౌడ్ ఆధ్వర్యంలో ఉదయం 9.30 గంటలకు నిరసన కార్యక్రమం ఉంటుందని జిల్లా ప్రధాన కార్యదర్శి డీ. మాధవరావు తెలిపారు. జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులతో పాటు అన్ని మండలాల్లో ని జర్నలిస్టులు అందరూ సకాలంలో జిల్లా కేంద్రానికి రాగలరని విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీల బాధ్యులకు, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు వినతి పత్రాలను అందించాలని అన్నారు.

నీటిని పొదుపుగా వాడుకుంటే భవిష్యత్తు బంగారం

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్‌లో నీటిని పొదుపుగా వాడుకుంటే భవిష్యత్తు బంగారమని జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్ అన్నారు. శుక్రవారం ప్రపంచ జల దినోత్సవ సందర్భంగా పాఠశాలలో నీటి పొదుపుల డ్రాయింగ్ ,విద్యార్థులచే ప్రతిజ్ఞ, వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్ మాట్లాడుతూ..1993లో యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ, మార్చ్ 22ను వరల్డ్ వాటర్ డేగా ప్రతిపాదించారు. ప్రపంచంలోని ప్రతిఒక్కరికి శుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన తాగు నీటిని అందించడంతో పాటు, నీటి ప్రాముఖ్యత కల్పించడం ప్రపంచ జల దినోత్సవం ముఖ్య ఉద్దేశం.ఇప్పటికి కూడా భూమి మీద 2.2 మిలియన్ల జనం శుభ్రమైన తాగునీరు దొరక్క అవస్థలు పడుతున్నారు.నీరు ఒక దివ్యౌషధం, మంచి నీటిని తాగడం ద్వారా కొన్ని వేల రాగాలు మన దరిచేరవని మన ఆయుర్వేదం చెపుతుంది. అదే నీరు శుభ్రమైనది కాకపోతే కొన్ని వందల రోగాలు కలుగచేస్తుంది. సాంకేతికత స్థిరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ రోజుల్లో కూడా, ప్రతీ ఒక్కరికి మంచి తాగునీటిని అందిచలేకపోవడం దురదృష్టకరం. ఈ సమస్యకు మార్గాన్ని కనిపెట్టేందుకు మరియు నీటి వాడుకపై అవగాహన

పెంచేందుకు జల దినోత్సవం ఉపయోగప డుతుంది. చిత్రలేఖన పోటీలో విద్యార్థులకు ప్రథమ ప్రథమ బహుమతి ఏ మహేష్ కుమార్ 6వ తరగతి ద్వితీయ అంజలి 9వ తరగతి తృతీయ భారతి 9వ తరగతి బహుమతులు ప్రధానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిజి కనకప్ప, శోభారాణి, మధుసూదన్ రావు, విజయ్ కుమార్, లక్ష్మణ్, హెచ్ భాను ప్రకాష్, సురేఖ నిర్మల కృష్ణవేణి, వెంకటేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే ఆగమైతం..జాగ్రత్తగా ఉండండి

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

ఆదమరిస్తే ఆగమైతం జాగ్రత్తగా ఉండాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్రీడా మైదానంలో, బాలుర కళాశాల మైదానంలో మార్నింగ్ వాక్ సందర్భంగా మహబూబ్ నగర్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి పలువురు వాకర్స్ తో మాట్లాడారు. కలివిడిగా మైదానంలో తిరిగి పలు అంశాలపై వాకర్స్ తో ముచ్చటించారు.ఇండోర్ స్టేడియంలో కాసేపు క్రీడాకారులతో కలిసి ఎంపి అభ్యర్థి వంశీచంద్ రెడ్డి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ బ్యాడ్మింటన్ ఆడి క్రీడాకారులను ఉత్తేజ పరిచారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహబూబ్ నగర్ ఎంపి స్థానానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంచార్జీగా కొనసాగుతున్నారని, మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాను అన్నివిధాలా అభివృద్ధి చేయాలనే ఆలోచన ఆయనకు ఉందని, అభివృద్ధి చేసుకొనుటకు ఇంతకుమించిన అవకాశం మనకు రాదని ఆయన స్పష్టం చేశారు. 1952 లో బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో మన మహబూబ్ నగర్‌కు 100 టియంసిల నీటి ప్రాజెక్టుల కోసం అనుమతులు మంజూరు చేసిన, తదనంతరం 1956 లో తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్ర రాష్ట్రం కలిసిన తరువాత తెలంగాణా రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని, మళ్ళీ ఒకసారి మనం ఆదమరిచి ఓటు కాంగ్రెస్ పార్టీకి కాకుండా ఏ ఇతర పార్టీలకు వేసిన మన భవిష్యత్తును, మన పిల్లల జీవితాలను నష్టం చేసినవారిమి అవుతామని అలా చేస్తే రాబోయే తరం మనలను క్షమించదని ఆయన స్పష్టం చేశారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధికి 3000 కోట్ల తో ఇంజనీరింగ్ కళాశాల, మెడికల్ కళాశాల, అగ్రికల్చర్ కళాశాలతో పాటుగా ఎన్నో ఏండ్ల కలను నిజం చేయడానికి 3000 కోట్ల రూపాయలతో కొడంగల్ నారాయణ పేట ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు లక్ష ఎకరాలకు సాగునీరు అలాగే ఎన్నో గ్రామాలకు తాగు నీరు అందుతుందని , మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీకి 100 కోట్ల నిధులు తేవడం, ఇంజనీరింగ్ కళాశాల మరియు లా కళాశాల ఏర్పాటుకు సంబంధించి మౌఖిక ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఆయన చెప్పారు. అలాగే మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కోసం రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు అనుమతి ఇచ్చారని, ఆర్%డ%బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి 20 కోట్ల రూపాయలు మంజూరు చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎలక్షన్ కోడ్ ముగిసిన వెంటనే ఈ అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో ప్రారంభం అవుతాయని ఆయన చెప్పారు. కాబట్టి మనం ఓటు ద్వారా మహబూబ్ నగర్ ఎంపీ స్థానాన్ని గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇచ్చి, అండగా నిలవాలనీ ఆయన కోరారు . మహబూబ్ నగర్ ఓటర్లు , మేదావులు, అందరూ కూడా విజ్ఞత తోటి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని, ఒకవేళ తప్పుడు నిర్ణయం తీసుకుంటే నష్టపోయేది మహబూబ్ నగర్ ప్రజలు, ఆగిపోయేది మహబూబ్ నగర్ అభివృద్ధి కాబట్టి ఎలాంటి తప్పు చేయకుండా మహబూబ్ నగర్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆయన మహబూబ్ నగర్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్పి వెంకటేష్, బెక్కరి మధుసూదన్ రెడ్డి, జిల్లా ఎస్పీ సెల్ చైర్మన్ సాయిబాబా, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఫయాజ్, జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు అజ్మత్ అలి, ఏర్పుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోసం బోర్డర్ పోలీసుల సమన్వయ సమావేశం

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

కర్ణాటక, తెలంగాణ రాష్ట్రలలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శు క్రవారం ఉదయం కర్ణాటక రాష్ట్రంలోని కాలబుర్గి జిల్లాలోని చించోలి డిఎస్పి సంగమంత్ హిరేమత్ ఆధ్వర్యంలో సేడం సర్కిల్ ఆఫీస్‌లో బార్డర్ పోలీసులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు బార్డర్ పోలీసులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలు సజావుగా జరిగేందుకు కృషి చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ శంకర్ పాల్గొన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌ల వద్ద అధికారులు సమన్వయం పాటిస్తూ ఎప్పటికప్పుడు పకడ్బందీ చర్యలు చేపట్టేలా సమావేశంలో చర్చించారాన్నరు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. బార్డర్ చెక్పోస్ట్‌లలో అక్రమంగా డబ్బు, మద్యం, గంజాయి బంగారం ఇతర విలువైన వస్తువులు రవాణా జరుగకుండా సమన్వయంతో పనిచేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు. బోర్డర్లలోని గ్రామలలో నకిలీ ఓటర్ల పై నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే బార్డర్ పోలీస్ స్టేషన్లలో క్రైమ్‌కు సంబంధించి, రోడ్డు ప్రమాదాలకు సంబంధించి పూర్తి సమాచారాన్ని ఇచ్చిపుచ్చు కొవాలని సూచించారు అన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు డిఎస్పి బాలకృష్ణారెడ్డి, తాండూర్ రూరల్ సిఐ, అశోక్ నారాయణపేట సీఐ శివశంకర్, కొడంగల్ శ్రీధర్ రెడ్డి, కర్ణాటక బోర్డర్‌లో ఉన్న సిఐలు ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

అబద్ధపు కాంగ్రెస్‌ను అడుగడుగునా నిలదీస్తాం

మహబూబ్ నగర్ బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

ఉచితాల పేరుతో మహిళలను మోసం చేస్తున్న అబద్ధపు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీయాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి డికె

అరుణ, మహిళా మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డిలు పార్టీ శ్రేణులకు ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్ర వారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మహిళా మోర్చ ఆధ్వర్యంలో నిర్వ హించిన 'ప్రశ్నిస్తున్న తెలంగాణ మహిళలు శక్తి కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు వారు సూచించారు. కాంగ్రెస్ పార్టీ పని అయిపొయిందని, పాలించే కాంగ్రెస్ లేదన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలలో ఆర్భాటానికి సరిపోయే తప్ప క్షేత్రస్థాయిలో ఎక్కడ అమలు కాలేదని వారు విమర్శించారు. కానీ ప్రధాని నరేంద్ర మోడీ ఒక్కసారి మాట ఇస్తే ఆ మాట నెరవేర్చే వరకు నిద్రపోరన్నారు. ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీని ప్రధానం చేయాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆధునిక మహిళ చరిత్రను పునర్నిర్మిస్తుంది

స్త్రీలు తమచుట్టూ ఉన్న సామాజిక పరిస్థితులను అర్థం చేసుకోవడం ద్వారా వారిని వారు ఎలా అర్థం చేసుకోవాలి? వారిపై వారికిగల అధికారాన్ని ఎలా నిలుపుకోవాలి? అన్ని రకాల అధికారాలలోంచి, భ్రమ (మిథ్)ల నుంచి ఎలా విముక్తి పొందాలి? తమ అంతరంగ జ్ఞానం ద్వారా తమ వ్యక్తిత్వ పరిణామాన్ని ఎలా పెంపొందించుకోవాలి? తద్వారా తమను ఎలా స్థిరీకరించుకోవాలి?

ఈ ప్రశ్నలకు సమాధానాలను అన్వేషించినవి గురజాడ రచనలు. గురజాడ మేధస్సు నుంచి రూపొందిన పూర్ణమ్మ, కన్యక, మధురవాణి, సరళ, కమలిని తమను తాము స్వతంత్ర వ్యక్తులుగా ప్రతిష్ఠించుకున్న విధానము, వారు అలవర్చుకున్న జీవన తాత్త్వికత ఈనాటి స్త్రీలు తెలుసుకోవాలి. పూర్ణమ్మ, కన్యక తమ శరీరాలపైన తమ మనస్సుపైన తమకు గల హక్కును నిలుపుకున్నారు.



పూర్ణమ్మ:

పూర్ణమ్మ తండ్రి కాసులకోసం ఆశపడి ముక్కుపచ్చలారని చిన్నపిల్లను ముదుసలికి కట్టపెట్టాడు. తల్లిదండ్రుల ను ప్రేమిస్తూ, సేవిస్తూ అదే తన కర్తవ్యంగా భావిస్తూ జీవిస్తున్న పూర్ణమ్మ తండ్రి నిర్లక్ష్యానికి గురై ఆ భాదలోనుంచి, అవమానంలోంచి తననుతాను స్వతంత్ర వ్యక్తిగా రూపొందించుకుంది. తన శరీరంపైన, తన మనసుపైన తనకే అధికారం ఉందని దానిపై ఎవరి పెత్తనం సాగదని తన తండ్రికి, ఆనాటి సామాజిక వ్యవస్థకు చెంపపెట్టుగా తన ఆత్మార్పణతో సమాధానమిచ్చింది. "దుర్గను జేరెను పూర్ణమ్మ" అని గురజాడ అన్నాడు. దుర్గ స్త్రీ శక్తికి ప్రతీక. రాక్షసుడి దుర్మార్గాన్ని అంతమొందిచిన స్త్రీ చైతన్య స్వరూపిణి. పూర్ణమ్మ ఆ దుర్గలో లీనంకావడంలోని అంతరార్థం ఆమె చైతన్య స్వరోపిణిగా మారిందని ప్రతీకాత్మకంగా చెప్పవచ్చు.

కన్యక:

ముగ్ధమనోహరమైన కన్యకను రాజు కాంక్షించాడు. ఆమెను బలవంతంగానైనా తన దానిని చేసుకోవాలనుకున్నాడు. కన్యక తన శరీరంపైన, తన మనసుపైన తనకు తప్ప మరెవ్వరికీ అధికారం లేదని ఇతరుల అధికారానికి తానూ లొంగనని అగ్నికి ఆహుతి అయింది. అగ్నిగుండంలో దూకాబోతు "పట్టమేలే రాజువైతే పట్టు నన్నిప్పుడు" అని రాజుకే సవాలు విసిరింది. తన బంధుజనాన్ని పిరికితనం వీడి పౌరుషంతో బతకమంది.

కన్యక స్త్రీ శక్తిస్వరూపిణి. స్త్రీ చైతన్యప్రతీక, తన చైతన్యంతో తన చుట్టూ ఉన్న సమాజానికి జడత్వం నుంచి చైతన్యవంతం చేసింది. పూర్ణమ్మ తన కుటుంబాన్ని చైతన్యపరిచే ప్రయత్నం చేసే కన్యక తన వర్గం వారిని చైతన్య పరిచింది.

వీరు ఇద్దరూ ఆనాటి సమాజంపైన తమ నిరసన స్వరాన్ని వినిపించారు. తమపై తమకుగల అధికారాన్ని నిలుపుకున్నారు.

మధురవాణి (కన్యాశుల్కం), సరళ (సంస్కర్తహృదయం) వేశ్యలుగా స్వతంత్ర జీవనాన్ని గడుపుతున్నారు. ఈ సమాజంలోని ద్వంద్వ వైఖరిని, పురుషాధిపత్యాన్ని ప్రశ్నించారు. పెళ్లి చేసుకొని గౌరవంగా జీవించమని సంస్కర్తలు హితవు చెప్పబోయారు. పెళ్లి చేసుకొని ఎవడో ఒకడికి బానిసగా బతకమంటారా? అని వివాహ వ్యవస్థలోని అసమానతల్ని, డొల్లతనాన్ని బయట పెట్టారు. పాతివ్రత్య భావనలోని బోలుతనం గురించి భార్యాభర్తల సంబంధాలలోని అభద్రతనుగురించి స్పష్టం చేశారు. వివాహ చట్రానికి అవతల తాము స్వేచ్ఛాపూరిత వాతావరణంలో జీవిస్తున్నామని, తాము ఎవరి అధికారానికి లొంగమని, ఎవరినీ తాము బంధించమని నిర్భయంగా చెప్పారు.

బుచ్చెమ్మ, బుచ్చెమ్మ తల్లి, చెల్లెలు, (కన్యాశుల్కం) మెటిల్డా (మెటిల్డా), కరణం భార్య (సంస్కర్త హృదయం) వివాహచట్రంలో తమపై అధికారాన్ని కోల్పోయి బానిసల్లాగా బతుకుతున్నారు. తమదికాని జీవితాన్ని జీవిస్తూ జీవచ్ఛవాలు అయ్యారు.

కమలిని (దిద్దుబాటు) రంగనాథ య్యర్ భార్య (సంస్కర్తహృదయం) వివాహ చట్రంలో ఉంటూ అధికారం కోసం, స్వేచ్ఛకోసం పోరాడుతు న్నారు. అభద్రతాభా వంతో భర్తల పై అపనమ్మకంతో జీవిస్తున్నారు. తమ భర్తలు వేశ్యలను ఉద్ధరించ బోయి వారి వ్యామోహంలో పడతారన్న భయంతో వారిని సరిదిద్దుకునే ప్రయత్నంలో ఉన్నారు.

ఈ ప్రయత్నంలో కమలిని రంగనాదయ్యర్ భార్యకంటే కొంత చైతన్యంతో ఉంది. భర్త ఆ వేశ్యా వ్యామోహం నుంచి బయటపడక పోతే తాను వివాహ బంధంనుంచి తప్పుకుం టానని హెచ్చరించి స్వేచ్ఛకోసం ప్రయత్నించింది. భర్తను ప్రేమిస్తూ, సేవిస్తూ వీరు అదే తమ జీవితధ్యేయంగా భావిస్తూ జీవిస్తున్న వ్యక్తులుగా రూపు దిద్దుకునే ప్రయత్నం చేశారు.

గురజాడ సృష్టించిన కన్యక, పూర్ణమ్మ, మధురవాణి, సరళ, కమలిని వంటి స్త్రీలు తమని తాము స్వతంత్ర వ్యక్తులుగా ఆవిష్కరించుకున్న విధానం, అందుకు వారు అలవారుచుకున్న జీవన తాత్త్వికత ఈనాటి మహిళలు తెలుసుకోవాలి. వారి అంతరంగజ్ఞానం ద్వారా తమ వ్యక్తిత్వాలను స్థిరీకరించుకునే ప్రయత్నంలో "ఆధునిక మహిళా చరిత్రను పునర్నిర్మిస్తుంది" అన్న గురజాడ మాటను అక్షరసత్యం చేశారు.

వైవాహిక చట్రానికి ఆవల ఉన్న మధురవాణి, సరళ ఆ చట్రంలో ఇంకా అడుగిడని కన్యక, పూర్ణమ్మలది పూర్తిస్థాయి చైతన్యం. వివాహబంధంలోనే ఉంటూ ఆ బంధంలో ఇమడలేక తమనితాము వ్యక్తులుగా మలచుకున్న కమలిని, రంగనాథయ్యర్ భార్యలది రూపుదిద్దుకున్న చైతన్యం.

వివాహబంధంలో బందీలై తమనితాము కోల్పోయి నిర్జీవంగా మారిన మెటిల్డా, బుచ్చమ్మలు చైతన్యావగాహన లేనివారు. ఇటువంటి స్త్రీలనుంచి కమలిని వంటి స్త్రీలు రూపొందాలని, ఆమె ఆధునిక మహిళై చరిత్రను పునర్నిర్మిస్తుందని వందేళ్ళనాడు వ్యక్తం చేశారు గురజాడ.

దక్కన్ మహిళల గొంతుక సుగ్రా హుమాయూన్ మీర్జా

బురఖా లేకుండా బయటకు వచ్చిన తొలి మహిళ..



సుగ్రా హుమాయూన్ మీర్జా బురఖాకు అంతం పలికే ఉద్యమంలో కీలక పాత్ర పోషించడంతోపాటూ దక్కన్ మహిళల గొంతుకగా మారారు.

మహిళలు, ముఖ్యంగా ముస్లిం మహిళల జీవితాలను మెరుగుపరచడానికి గళమెత్తిన రచయితగా, సంపాదకురాలిగా, సంఘ సంస్కర్తగా, సాహిత్యకారిణిగా, విద్యావేత్తగా ఈమె గుర్తింపు పొందారు.

బురఖాలో బందీలా ఉండే జీవితం నుంచి ఆమె స్వయంగా స్వేచ్ఛ పొందారు. హైదరాబాద్ దక్కన్ ప్రాంతంలో బురఖా లేకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లిన మొదటి మహిళ ఆమేనని చెబుతారు. అప్పట్లో అలా చేయడం అంత సులభం కాదనేది అందరికీ తెలుసు. అలా చేయడానికి ఎంతో దృఢ సంకల్పం కావాలి.

సుగ్రా హుమాయూన్ మీర్జాలోని ఆ దృఢ సంకల్పమే భవిష్యతులో ఎన్నో తరాల మహిళల కోసం బలమైన పునాదులు వేసింది. ఆమె రచనలు, సామాజిక సేవ, సంస్థను నడిపే సామర్థ్యం మహిళల్లో, ముఖ్యంగా దక్కన్ ప్రాంతంలోని బాలికల జీవితాలపై చాలా ప్రభావం చూపాయి.

మహిళలు చదువుకోవడాన్ని సుగ్రా ప్రోత్సహించారు. మిగతా మహిళలకు తన గళాన్ని వినిపించేందుకు ఆమె కలం పట్టారు. ఆమె స్ఫూర్తితో ఎంతోమంది మహిళలు సమాజ సేవల్లోకి వచ్చారు. ఆమె ఇప్పటికీ మహిళలకు ఒక ప్రేరణగా నిలిచారు.

సుగ్రా 1884లో హైదరాబాద్‌లో జన్మించారు. ఆమె తల్లిదండ్రులు మరియం బేగం, డాక్టర్ సఫర్ అలీ. ఆమె పూర్వీకులు ఇరాన్, టర్కీ నుంచి నగరానికి వచ్చారు. కానీ ఆమె దక్కన్‌నే తన భూమిగా భావించారు. దాని కోసమే తన జీవితాన్ని ధారపోశారు. బాలికలు చదువుకోవాలని తల్లి ఆమెను చాలా ప్రోత్సహించేవారు. దాంతో సుగ్రా ఇంట్లోనే ఉర్దూ, పార్సీ శిక్షణ పొందారు. సుగ్రాకు 1901లో పట్నాకు చెందిన సయ్యద్ హుమాయూన్ మీర్జాతో వివాహం జరిగింది. హుమాయూన్ మీర్జా బారిస్టర్. ఆయన లండన్‌లో చదువుకుని వచ్చారు. న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసేందుకు ఆయన హైదరాబాద్ వచ్చారు.

అక్కడ ఆయన కొంతమంది బారిస్టర్స్ సాయంతో అంజుమన్-ఎ-తరక్కీ-ఎనిస్వాకు పునాదులు వేశారు. అప్పుడే ఆయనకు సుగ్రా గురించి తెలిసింది. సుగ్రాను చూసి ఆయన చాలా ప్రభావితం అయ్యారు. ఆయనతో వివాహం తర్వాత ఆమె పేరు సుగ్రా హుమాయూన్ మీర్జా అయ్యింది. మహిళలు చదువుకోవడం, సమాజ సేవలో పాల్గొనడానికి ఆయన మద్దతుగా నిలిచేవారు. దాంతో సుగ్రా చదువుకోడానికి ఎలాంటి అడ్డంకులూ రాలేదు. దాంతోపాటు ఆమె సమాజ సేవలో మరింత చురుగ్గా పాల్గొనేవారు.

హుమాయూన్, సుగ్రాల మధ్య ఎంత అనుబంధం ఉందో ఆమె ఒక కవితలో చెప్పారు. అందులో "మౌత్ నే కర్ దియా బర్‌బాద్ ముఝే"(మరణం నన్ను నాశనం చేసింది) అని సుగ్రా రాశారు.

ఆధునిక భారతదేశంలో మార్పుకు ప్రతినిధులుగా ఉన్న, చరిత్ర పుటల్లో స్థానం దక్కని పది మంది మహిళల స్ఫూర్తిదాయక కథలను బీబీసీ అందిస్తోంది. వీళ్లంతా మీరు తెలుసుకోవాల్సిన భారతీయ చారిత్రక మహిళలు.

సుగ్రాను హైదరాబాద్ దక్కన్‌లో మొదటి మహిళా సంపాదకురాలుగా భావిస్తారు. అన్-నిసా(స్త్రీ) జేబ్-ఉన్-నిసా పత్రికలకు వచ్చే వార్తలను ఆమె సరిదిద్దేవారు.

హైదరాబాద్, లాహోర్ నుంచి ప్రచురించే ఆ పత్రికల్లో మహిళల జీవితాలకు సంబంధించిన రచనలు ఉండేవి. మహిళల సామాజిక స్థితిని మెరుగుపరచడంపై వాటిలో చర్చ జరిగేది.

ఆ రచనల్లో ఎక్కువగా మహిళలవే ఉండేవి. వాటిలో సుగ్రా రాసే సఫర్‌నామా(ట్రావెలాగ్)ను కూడా ప్రచురించేవారు. అన్-నిసా పత్రికలో ఎక్కువ పనిని సుగ్రానే చూసుకునేవారు.

సుగ్రా 1919లో తయ్యబా బేగమ్‌తో కలిసి అంజుమన్-ఎ-దక్కన్ ఏర్పాటుచేశారు. అంజుమన్ మహిళా విద్య కోసం పనిచేసేది. దీనితోపాటూ అంజుమన్-ఎ-ఖ్వాతీన్-ఎ-ఇస్లాం, ఆల్ ఇండియా విమెన్స్ కాన్ఫరెన్స్ ద్వారా కూడా ఆమె మహిళల్లో చైతన్యం తీసుకురావడానికి పనిచేసేవారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతోమంది నేతలతో, ముఖ్యంగా సరోజినీ నాయుడుతో సుగ్రాకు మంచి సంబంధాలు ఉండేవి.

సుగ్రా 1931లో లాహోర్‌లో జరిగిన ఆల్ ఇండియా విమెన్స్ కాన్ఫరెన్స్ సదస్సులో కూడా పాల్గొన్నారు. అక్కడ అమ్మాయిలకు కూడా అబ్బాయిలతో సమానంగా విద్యాబోధన ఉండాలని వాదించారు. ఒక భార్య ఉన్న పురుషులు మరో పెళ్లి చేసుకోకూడదన్నారు. అంతే కాదు, భార్య ఉన్న వ్యక్తికి తల్లిదండ్రులు ఎవరూ తమ అమ్మాయిని ఇవ్వకూడదని గట్టిగా చెప్పారు.

ఆమె ఒంటరిగాను, భర్త హుమాయూన్ మీర్జాతో కలిసి చాలా దేశాల్లో పర్యటించారు. సుగ్రా ప్రపంచాన్ని ఒక స్త్రీ దృష్టితో చూశారు. యూరప్, ఇరాక్, దిల్లీ, భోపాల్ గురించి ఎన్నో సఫర్‌నామా(ట్రావెలాగ్)లు, నవలలు, కవితలు కూడా రాశారు.

1934లో సుగ్రా అమ్మాయిల కోసం స్వయంగా హైదరాబాద్‌లో 'మదరసా సఫ్దరియా' ప్రారంభించారు. 'సఫ్దరియా గర్ల్స్ హైస్కూల్' పేరుతో ఆ స్కూల్ ఇప్పటికీ నడుస్తోంది. మహిళల జీవితాలను మెరుగుపరచాలనే సుగ్రా హుమాయూన్ మీర్జా కలలను నెరవేర్చడంలో ఆ స్కూల్ నిమగ్నమై ఉంది. సుగ్రా ప్రముఖ రచనల్లో ముషీరెనిస్వా, మోహిని, సర్గుజష్తే హాజరా, సఫర్‌నామా యూరప్, రోజ్‌నామా దెహ్లీ టు భోపాల్, సఫర్‌నామా వాల్టర్ వగైరా, సైరే బిహార్ బెంగాల్, సఫర్‌నామా ఇరాక్ అరబ్, ముకాలాత్-ఎ-సుగ్రా ఉన్నాయి.

సుగ్రా హుమాయూన్ మీర్జా 1958లో మరణించారు. అయితే ఇవన్నీ చేయడానికి ఆమె తన జీవితాంతం ఎన్నో అడ్డంకులు, ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఆమె లాంటి వారికి చరిత్రలో ఎలాంటి స్థానం ఉండాలో అది సుగ్రాకు ఇప్పటికీ లభించలేదు.

జగిత్యాలలో డ్రగ్స్ రాకెట్ ముఠా

- అమ్మాయిలకు గంజాయి అలవాటు
- వ్యభిచార ఉచ్చులోకి లాగే యత్నాలు

జగిత్యాల, మార్చి 22 (జనంసాక్షి) :

యువత జీవితాలను నాశనం చేస్తున్న డ్రగ్స్ వినియోగం అంతకంతకూ వ్యాపిస్తూనే ఉంది. కొన్ని ముఠాలు రహస్యంగా ఈ చీకటి దందాని నడిపిస్తూనే ఉన్నాయి. తమ జేబులు నింపుకోవడం కోసం విద్యార్థుల జీవితాలతో డ్రగ్స్ ముఠాలు చెలగాటమాడుతున్నాయి. వారిని మత్తుకి బానిసలు చేసి జీవితాలను నాశనం చేస్తున్నాయి. చివరికి మైనర్లను సైతం మత్తుకు బానిసలుగా మార్చుతున్నాయి. మాయమాటలతో పిల్లలను డ్రగ్ రాకెట్‌లోకి లాగి, వారి చేత అసభ్యకరమైన పనులకు పాల్పడేలా పురిగొల్పుతున్నాయి. ఇలాంటి షాకింగ్ ఘటన తాజాగా జగిత్యాలలో వెలుగు చూసింది. ఓ తండ్రి చేసిన ఫిర్యాదుతో ఒళ్లు గగుర్పొడిచే ఈ డ్రగ్స్ బాగోతం బయటపడిరది. జగిత్యాలలో పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని కొన్ని రోజుల నుంచి వింతవింతగా ప్రవర్తించడం మొదలుపెట్టింది. మొదట్లో ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు అంతగా ఖాతరు చేయలేదు. అయితే.. ఈమధ్య అమ్మాయి మరింత విచిత్రంగా వ్యవహరిస్తుండటంతో తండ్రికి అనుమానం వచ్చింది. ఎందుకిలా ప్రవర్తిస్తోందని ఆరాతీయగా.. ఆమె గంజాయికి అలవాటు పడిరదని తండ్రికి తెలిసింది. దీంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన శిశు సంరక్షణ కమిటీ.. వెంటనే దర్యాప్తు చేపట్టింది. ఈ విచారణలో భాగంగానే మరిన్ని విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఆ అమ్మాయితో పాటు పదో తరగతి చదువుతున్న ఇతర విద్యార్థినులు సైతం మత్తుకు బానిసైనట్లు తేలింది. మొత్తం 10 మంది బాలికలు గంజాయికి బానిసైనట్లు తెలిసింది. అసలు ఈ అమ్మాయిలకు ఎక్కడి నుంచి గంజాయి అందిందని మరింత లోతుగా విచారించగా.. దీని వెనుక ఓ సెక్స్ రాకెట్ ముఠా ఉన్నట్టు వెలుగులోకొచ్చింది. ఆ బాలికలను గంజాయికి బానిసలను చేయడమే కాదు.. వారిని హైదరాబాద్‌లోని రేవ్ పార్టీలకు కూడా తరలిస్తున్నట్టు వెల్లడ్కెంది. అలా తరలించినందుకు గాను.. ప్రతి పార్టీకి రూ.30 వేలు ఆ ముఠాకు అందుతున్నట్టు తెలిసింది. ఈ తరుణంలోనే నార్కొటిక్ బ్యూరో అధికారులు రంగంలోకి దిగారు. సెక్స్ రాకెట్ ముఠాపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. సూత్రధారులు ఎవరనే విషయంపై ఆరా తీస్తున్నారు. మరోవైపు.. మత్తుకు బానిసైన విద్యార్థినులను స్వధార్ హోంకు తరలించారు. ఈ ఘటనతో విద్యార్థినుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. తమ పిల్లల ఈ పరిస్థితికి కారణమైన వారిని శిక్షించాలని కోరుతున్నారు.

ఖమ్మంపై ఎటూ తేల్చుకోలేకపోతున్న పార్టీలు

- కాంగ్రెస్, బిజెపిల్లో ఎటూ తేలని అభ్యర్థుల వ్యవహారం
- నామా బిజెపిలోకి జంప్ అవుతారని ప్రచారం

ఖమ్మం, మార్చి 22 (జనంసాక్షి) :

ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి విషయంలో కాంగ్రెస్, బిజెపిలు ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఇప్పటికే బిఆర్ఎస్ ఆ పార్టీ నేత నామా నాగేశ్వర రావును మరోమారు తమ అభ్యర్థిగా ప్రకటించింది. అయితే అభ్యర్థుల ఎంపికలో బిజెపి, కాంగ్రెస్ ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. ఇక్కడి నుంచి పోటీపడిన ప్రధాన పోటీదారు రేణుకాచౌదరి రాజ్యసబకు ఎంపిక కావడంతో సమస్య కొంత తీరింది. అయినా అక్కడ కాంగ్రెస్‌కు గట్టి అభ్యర్థులు కానరావడం లేదు. బిజెపి పరిస్థితి కూడా ఇలాగే ఉంది. ఎవరు వస్తారా అని బిజెపి ఎదురు చూస్తోంది. ఈ క్రమంలో బీజేపీలో ఖమ్మం ఎంపీ టికెట్ హీట్ పెంచుతోంది. టికెట్ హామీతోనే బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పిన జలగం వెంకట్రావు కాషాయ కండువా కప్పుకున్నారు. దీంతో ఖమ్మం నుంచి జలగం వెంకట్రావు అభ్యర్థిత్వం దాదాపు ఖరారైంది. కానీ చివరి నిమిషంలో ఖమ్మం టికెట్‌ను బీజేపీ పెండింగ్‌లో పెట్టింది. అయితే ఖమ్మం బీజేపీ టికెట్ తనదేనని జలగం వెంకట్రావు చెబుతున్నారు. ఖమ్మం టికెట్‌పై పార్టీ సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

ఖమ్మం, వరంగల్ బీజేపీ అభ్యర్థులపై బిజెపి స్పష్ట ఇవ్వాల్సి ఉంది. వరంగల్, ఖమ్మం స్థానాలను బీజేపీ పెండింగ్‌లో పెట్టింది. వరంగల్ బీజేపీ టికెట్ ఆరూరి రమేష్‌కు దాదాపు ఖరారైనట్టు సమాచారం. ఖమ్మం స్థానంపై తర్జన భర్జనలో కమలం పార్టీ ఉంది. మరోవైపు ఖమ్మం సిట్టింగ్ ఎంపీ, బీఆర్ఎస్ నేత నామా నాగేశ్వరరావు బీజేపీలో చేరతారని తాజాగా ప్రచారం జరుగుతోంది. ఇంకోవైపు ఖమ్మం టిక్కెట్ ఆశించి.. బీఆర్ఎస్ నేత జలగం వెంకట్రావు బీజేపీలో చేరారు. ఖమ్మం టికెట్ తనకే దక్కుతుందన్న విశ్వాసం ఉందని పేర్కొన్నారు. ఎంపీ సీటు కోసం పలువురు బీజేపీ నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఆ పార్టీ జాతీయ నేతలను కలిసి పోటీచేసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఖమ్మం పార్లమెంట్ టికెట్ రేసులో పలువురు నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఖమ్మం లోక్‌సభ సీటు ఆశిస్తున్నవారిలో ఈవీ రమేష్, వాసుదేవరావు, రంగాకిరణ్, గల్లా సత్యనారాయణ ఉన్నారు. మరోవైపు దక్షిణ తెలంగాణపై కమలం పార్టీ స్పెషల్ ఫోకస్ పెట్టింది. నల్లగొండ, ఖమ్మం పార్లమెంట్ స్థానాల్లో బలమైన అభ్యర్థులను నిలబెట్టాలని బీజేపీ నిర్ణయించింది. మరోవైపు నామా బీజేపీలో చేరితే.. బీఆర్ఎస్ తరుపున పువ్వాడ అజయ్‌ను ఎంపీ అభ్యర్థిగా రంగంలోకి దింపే అవకాశం ఉంది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్న మూడు కుటుంబాలు కూడా ఖమ్మం జిల్లాలో బలమైన రాజకీయ నేపథ్యాన్ని కలిగి ఉన్నాయి. మొత్తానికి ఖమ్మం జిల్లాలో ఈసారి లోక్‌సభ ఎన్నిక మాత్రం రాష్ట్రంలోనే హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో కాంగ్రెస్, బిజెపిల అభ్యర్థులు ఎవరన్నది ఇప్పుడు చర్చగా మారింది.

బిజు జనతాదళ్ ఎమ్మెల్యే మృతి

భువనేశ్వర్, మార్చి 22 (జనంసాక్షి) : ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బిజు జనతా దళ్ ప్రముఖ నేత దామోదర్ రౌత్ (83) మరణించారు. కిడ్నీ సమస్యలతో శుక్రవారం ఉదయం ఆయన మృతిచెందినట్లు అధికారులు తెలిపారు. ఒడిశా మాజీ ముఖ్యమంత్రి బిజూ పట్నాయక్‌కు సన్నిహితులుగా మెలిగారు. ఆయనకు ఓ కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. 1974 నుండి దామోదర్ రౌత్ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఆయన పంచాయితీ రాజ్ శాఖ, ఆరోగ్యం, వ్యవసాయం సహా వివిధ హోదాల్లో పనిచేశారు. పంచాయితీ రాజ్ వ్యవస్థలోని పలు సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించారు. రౌత్ చివరిసారిగా 2014 నుండి 2019 వరకు బాలికుద- ఎర్సమా నియోజవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచారు. అనంతరం 2019 ఎన్నికలకు ముందు బిజెపిలో చేరినప్పటికీ.. వెంటనే తిరిగి బిజెడిలో చేరారు. ఇటీవల బిజెడి ఆయనపై విధించిన బహిష్కరణ వేటును రద్దు చేసింది. దామోదర్ రౌత్ మృతికి ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సంతాపం తెలిపారు. ఇది ఒడిశా రాజకీయాల్లో కోలుకోలేని నష్టమని, ఆయన సేవలు అమూల్యమైనవని అన్నారు.

డబ్బులు తీసుకుని రెవెన్యూ అధికారుల వేధింపులు

రైతుల బలవన్మరణం.. శవంతో కుటుంబీకుల ఆందోళన

జనగామ, మార్చి 22 (జనంసాక్షి) :

జనగామ జిల్లాలో రెవెన్యూ అధికారుల వేధింపులకు ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన బచ్చన్నపేట మండలం పడమటి కేశవాపురం గ్రామంలో చోటు చేసుకుంది. పడమటి కేశవపురం గ్రామానికి చెందిన రైతు రఘుపతి తన ఎకరం భూమి రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. రిజిస్ట్రేషన్ కోసం సీనియర్ అసిస్టెంట్ సుమన్, సర్వేయర్ రవీందర్ కలిసి రూ. 4 లక్షలు వసూళ్లు చేశారు. రైతు రఘుపతి నుంచి రూ. 4 లక్షలు తీసుకొని రెండేండ్లు గడుస్తున్నప్పటికీ రిజిస్ట్రేషన్ చేయలేదు. అప్పుగా డబ్బులు తెచ్చానని, తిరిగి ఇవ్వాలని బాధిత రైతు అధికారులను పలుమార్లు వేడుకున్నాడు. ఇద్దరు అధికారులు డబ్బులు ఇవ్వకుండా వేధింపులకు గురి చేశారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన రైతు రఘుపతి తన వ్యవసాయ పొలం వద్ద ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రైతు కుటుంబ సభ్యులు డెడ్‌బాడీతో బచ్చన్నపేట ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. దీంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. పోలీసులు వచ్చి వారిని సముదాయించారు. అధికారులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

కంటెయినర్‌లో ఉన్నవి డ్రగ్స్ కాదు

- రొయ్యల మేత ఈస్ట్ కొనుగోలు చేశాం
- సంధ్యా ఆక్వా ఎక్స్‌పోర్టు యాజమాన్యం వెల్లడి

విశాఖపట్టణం, మార్చి 22 (జనంసాక్షి) :

వైజాగ్ డ్రగ్స్ కంటైనర్ కేసు కీలక మలుపు తిరిగింది. కంటైనర్‌లో ఉన్న స్టాక్ డ్రగ్స్ కాదని సంధ్యా ఆక్వా ఎక్స్‌పోర్టు యాజమాన్యం తెలుపుతోంది. రొయ్యల మేత కోసం బ్రెజిల్‌లో ఈస్ట్ కొనుగోలు చేశామని.. కంటైనర్‌లో ఎలాంటి డ్రగ్స్ లేవని స్పష్టం చేసింది. కంటైనర్‌లో డ్రగ్స్ లేవని నిరూపిస్తామని స్పష్టం చేసింది. సీబీఐ విచారణకు పూర్తిగా సహకరిస్తామని తెలిపింది. అయితే, ఇప్పటికే పలు దఫాలుగా డ్రగ్ డిటెక్షన్ పరీక్షలు చేసిన సీబీఐ అధికారులు.. మరోసారి పరీక్షలు చేయనున్నారు. మెజిస్ట్రేట్ ఎదుట 140 శాంపిల్స్‌ను పరీక్షించనున్నారు. రిపోర్టు వచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోవాలని సీబీఐ అధికారులు భావిస్తున్నారు. కంటైనర్‌లో ఉన్నవి డ్రగ్స్ అని నిర్ధారణ అయితే వీరభద్రరావు, కోటయ్య చౌదరిని సీబీఐ అదుపులోకి తీసుకునే అవకాశం ఉంది. కాగా, వైజాగ్ సీపోర్టులో డ్రగ్స్ బయటపడ్డ కేసులో సీబీఐ అధికారుల విధి నిర్వహణకు లోకల్ అధికారులు ఆటంకం కలిగించారని జరుగుతున్న ప్రచారంపై వైజాగ్ సీపీ రవిశంకర్ స్పందించారు. దర్యాప్తును ప్రభుత్వ అధికారులు అడ్డుకున్నారన్నది అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు. ఈ కేసును పూర్తిగా సీబీఐ దర్యాప్తు చేస్తుందని తెలిపారు. ఇంటర్‌పోల్ సమాచారంతో సీబీఐ సోదాలు నిర్వహించిందని వైజాగ్ సీపీ వెల్లడించారు. సీబీఐ అధికారుల వినతితోనే లోకల్ అధికారులు అక్కడికి వెళ్లారని తెలిపారు. నార్కోటిక్స్‌పై విశాఖ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారని ఆయన పేర్కొన్నారు. వేల ఎకరాల్లో గంజాయి పంటను ధ్వంసం చేశామని తెలిపారు. విద్యాసంస్థల్లో తరచూ సోదాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నిందితులను ఎప్పటికప్పుడు అరెస్టు చేస్తున్నామని చెప్పారు.

పెరుగుతున్న విద్యుత్ వాడకం

వేసవి డిమాండ్‌తో అధికారుల అప్రమత్తం

హైదరాబాద్, మార్చి 22 (జనంసాక్షి) : వేసవి ప్రారంభంతో తెలంగాణలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. ఇది ఏటా జరిగగే ప్రక్రియే. నిరతంర విద్యుత్ సరఫరా కారణంగా ప్రజలు కూడా బిల్లులకు వెరవకుండా వాడేస్తున్నారు. గత నాలుగైదు రోజులు వాతావరణంలో కొంత మార్పుతో చల్లగా ఉన్నా మళ్లీ ఎండవేడిమి అందుకుంది. దీంతో వినియోగంలో ఆల్‌టైమ్ రికార్డు త్వరలో నమోదుకానుందని విద్యుత్ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణ వచ్చిన నాటి పరిస్థితితో పోల్చుకుంటే ప్రస్తుతం డిమాండ్ అధికమని అంటున్నారు. ముమ్ముందు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతున్నారు. విద్యుత్ ప్రసారంలో సమస్యలు రాకుండా చూడాలని సిఎం రేవంత్ రెడ్డి కూడా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కొందరు విద్యుత్ సమస్యలు సృష్టించాలని చూసినా..వెంటనే గుర్తించి అలాంటి వారికి కత్తెర వేశారు. విద్యుత్ వినియోగం పెరగగనుండడంతో కరెంట్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణలో కరెంటు డిమాండ్ ఆల్ టైమ్ రికార్డుకు దగ్గర్లో ఉంటోంది. గత ఏడాది మార్చి చివర్లో 13 వేల 688 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ను అధిగమించింది. అయితే గతేడాది అత్యధికంగా నమోదైన విద్యుత్ డిమాండ్.. ఈ ఏడు ఇప్పటికే అధికమించింది. ఈ నెలాఖరు లోగా 14 వేల మెగావాట్ల విద్యుత్ వినియోగం దాటే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

ప్రస్తుతం తెలం

కొండేటి హాస్పిటల్‌ను ప్రారంభించిన మంత్రి రాజనర్సింహ

హైదరాబాద్,మార్చి 22 (జనంసాక్షి):
ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు డాక్టర్లు ముందుకు రావాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి దామోదరం రాజనర్సింహ అన్నారు.శుక్రవారం మహేశ్వరం మండలం తుక్కుగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన కొండేటి హాస్పిటల్ ను మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రులు వ్యాపార దృక్పథంతో కాకుండా సేవ దృక్పథంతో వైద్య సేవలు అందించాలని, పేద ప్రజలకు కూడా వైద్య సేవలు అందించాలని సూచించారు.కొండేటి హాస్పిటల్ మంచి వైద్య సేవలు అందించి అందరి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ సునీత రెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ,మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, కే లక్ష్మారెడ్డి, టి పి సి సి కార్యదర్శి కొండేటి మల్లయ్య, డాక్టర్ ప్రమోద్ కుమార్, డాక్టర్ కే సౌమ్య, డాక్టర్ కొండేటి దీప్తి తదితరులు పాల్గొన్నారు.

జీవకోటికి నీరే ప్రాణాధారం

భవిష్యత్ తరాలకోసం ప్రతి నీటి బొట్టును కాపాడాలి

ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత ఉండాలి

జిల్లా కలెక్టర్ వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
జీవకోటికి నీరే ప్రాణధారమని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.శుక్రవారం ప్రపంచ నీటి దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ఉద్యోగులకు ఇంకుడు గుంతల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని గ్రామాలు,మున్సిపాలిటీలలో ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత ఉంటేలా అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు.మానవులు చేసిన తప్పిదం వల్ల నేడు నీటి సమస్యలు ఎదుర్కొంటున్నామని అన్నారు. నీటిని కొనుక్కొని తాగే స్థాయికి వచ్చామని, ఉన్న వనరులను జాగ్రత్తగా వాడుతూ భవితరాల భవిష్యత్తు కోసం ప్రతి నీటి బొట్టుని మనం కాపాడాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దీని కోసం ప్రతి ఒక్కరూ నీటిని వృధాగా పోకుండా ఒడిసి పట్టుకోవాలని, దీనికి ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై ఉండాలని అన్నారు.నీరు వృధాగా పోకుండా ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, గ్రామ, మండల కేంద్రాలలో సాముహిక ఇంకుడు గుంతలు విరివిగా నిర్మించాలని సూచించారు.స్వీప్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరితో నీరు పోసి మొక్కని కాపాడాలి..ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి అని నినాదం చేశారు.అనంతరం ఉద్యోగులతో నీటి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ పిడి మధుసూదన్ రాజు, జడ్పీ సీఈఓ వివి అప్పారావు ,మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, సూపరింటెండెంట్ పద్మారావు, ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాసరాజ్, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధిష్టానం ఆదేశిస్తే లక్ష్మి పోటికి సిద్ధమే

- భువనగిరి ఎంపీ టికెట్ అధిష్టానం నిర్ణయామే
- బిసిలకు అవకాశం ఇవ్వాలన్నదే నా అభిప్రాయం
- కెసిఆర్ దుకాణం బంద్.. జగదీశ్వర్ రెడ్డి నోరు జాగ్రత
- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మునుగోడు మార్చి 22 (జనంసాక్షి): భువనగిరి ఎంపీ టికెట్ అధిష్టానమే నిర్ణయిస్తుందని ఎంపీ టికెట్ కోసం కోమటిరెడ్డి లక్ష్మి దరఖాస్తు చేయలేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.శుక్రవారం మునుగోడు లోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్ని పత్రికలు కోమటిరెడ్డి బ్రదర్స్ పై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని కోమటిరెడ్డి లక్ష్మి టికెట్ ఆశించలేదని రాజకీయంగా మమ్ములను డౌన్ చేసే విధంగా వార్తలు రాస్తున్నారన్నారు.భువనగిరి ఎంపీ టికెట్ బిసి వర్గానికి ఇవ్వాలని అధిష్టానానికి నా అభిప్రాయాన్ని వ్యక్తం చేశానన్నారు.కరోనా సమయంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్గా కోమటిరెడ్డి లక్ష్మి ఐదు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రజలను ఆదుకున్నారని అన్నారు. జనగాం నియోజకవర్గంలో పేద వృద్ధుల కోసం వృద్ధాశ్రమం కట్టించి వృద్ధులకు సేవ చేస్తున్నామని అన్నారు.ఆనాడు కాంగ్రెస్ పార్టీ బతికించడం కోసం ఎమ్మెల్సీగా ఓడిపోతామని తెలిసికూడా అధిష్టానం ఆదేశాల మేరకు పోటీ చేసిందని అన్నారు. మాకు పోరాటం చేయడమే తెలుసు గాని పదవుల కోసం ఆరాటం పడడం తెలవదన్నారు.సర్వేల ద్వారా ప్రజలు కోరుకుంటే అధిష్టానం ఆదేశిస్తే కోమటిరెడ్డి లక్ష్మి పోటీ చేయడానికి సిద్ధమేనన్నారు.కోమటిరెడ్డి లక్ష్మి అయితేనే అధిక మెజార్టీతో గెలవగలదని ప్రజలలో చర్చలు జరుగుతుందని నా దృష్టికి వచ్చిందన్నారు.గతంలో భువనగిరి పార్లమెంట్ ఎంపీగా నేను ప్రస్తుతం మా అన్న చేసిన సేవలు కావచ్చు ఆర్థిక సహాయం కావచ్చు అందుకే కోమటిరెడ్డి కుటుంబానికి అవకాశం కల్పించాలని ప్రజలు కోరుకుంటున్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి ఎంపీని భారీ మెజార్టీతో గెలిపిస్తానని అన్నారు.తెలంగాణ లో మెజారిటీ స్థానాలు గెలిపించడం కోసం ప్రచారం చేస్తానన్నారు. బలమైన అభ్యర్థులకు అవకాశం కల్పిస్తే12 నుంచి14 స్థానాలు గెలుస్తున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో బిజెపి పార్టీకి ఆదరణ లేదని ఎద్దేవా చేశారు. కాలేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో హరీష్ రావు వణికిపోతుండు.ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కవిత జైలుకెళ్ళింది. కేటీఆర్ ట్రాఫిక్ రాత్రి విమానం ఎక్కి విదేశాలకు పారిపోతాడనీ అన్నారు.ఆనాడు ప్రతిపక్షం లేకుండా చేసిన కేసీఆర్ ఈనాడు తెలంగాణలో దుకాణం బంద్ చేసుకొనున్నాడు.చావు తప్పి కన్నులతో పోయినట్లు అవంతి సొమ్ము ఖర్చు పెట్టి నాలుగు వేల ఓట్ల మెజార్టీతో గెలిచిన నువ్వు కోమటిరెడ్డి బ్రదర్స్ పై నోరు జారుతున్నవ్ జాగ్రత్తగా ఉండు లేకపోతే నేను సూర్యాపేటకు వస్తా అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేసుకుంటూ అభివృద్ధి పథంలో అందరం కలుపుకొని ముందుకు సాగుతున్నామని అధైర్య పడొద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈకార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వేన్ రెడ్డి రాజు,ఎంపీపీలు తాడూరి వెంకటరెడ్డి,గుత్త ఉమా ప్రేమ్చందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ వంకుడోతు బుజ్జి,బోయ దేవేందర్, మునుగోడు మండల పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు,నాయకులు జాజుల అంజయ్య గౌడ్,జాల వెంకన్న,బూడిద లింగయ్య,పాల్వాయి చెన్నారెడ్డి,పాలకూరి యాదయ్య,పాల్వాయి జితేందర్ రెడ్డి,బొల్లం వెంకన్న,దోటి వెంకన్న,కోడి గిరిబాబు, తాటికొండ సైదులు,నకెరకంటి యాదయ్య,ఎండి అన్వర్, గోపగోని పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్ష నాయకుల అరెస్టుతో భాజపా లబ్ది పొందేందుకు ప్రయత్నం

కేంద్రంలో బిజెపి ఓటమే సిపిఎం లక్ష్యం

నల్గొండటౌన్ మార్చి 22 (జనంసాక్షి):
కేంద్రం ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల ముఖ్య మంత్రులను, నాయకులను అరెస్టు చేసి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు భాజపా ప్రయత్నిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. కార్పొరేట్ సంస్థలపై ఐటి, ఈడి, సిబిఐ దాడులు చేయడంతో ఎలక్ట్రోల్ బాండ్స్ కొన్ని భాజపాకు వేల కోట్ల రూపాయలు అందజేశారని, వాటి వివరాలను దాయడంతో సుప్రీంకోర్టుకు సిపిఎం పోయిందని, ఆ వివరాలను బహిరంగపరచాలని మా పార్టీ డిమాండ్ చేయడం జరిగిందని గుర్తు చేశారు. తీరా ఎన్నికల ముందే సీఏఏ చట్టాన్ని ముందుకు తెచ్చి బిజెపి లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తుందని చెప్పారు. ప్రతిపక్ష పార్టీలు వివిధ రాష్ట్రాలలో అధికారంలో ఉన్న దగ్గర గవర్నర్ల వ్యవస్థను ప్రయోగించి ఆ రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన బిల్లులను ఆమోదించడం లేదని అన్నారు. భాజపా తిరిగే అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగం, నిఘా సంస్థలు మరింత నిర్వీర్యమవు తాయని చెప్పారు. తెలంగాణలో రజాకార్ సినిమా పేరుతో హిందూ, ముస్లింల మధ్య గొడవ సృష్టించడానికి బిజెపి ప్రయత్నిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో భువనగిరి స్థానం నుండి సిపిఎం పార్టీ పోటీ చేస్తుందని చెప్పారు.భువనగిరి సిపిఎం అభ్యర్థిగా మహమ్మద్ జహంగీర్ను ప్రకటించినట్లు తెలిపారు. భువనగిరి నుండి మా అభ్యర్థి జహంగీర్ ప్రచారం ప్రారంభించినట్లు తెలిపారు. సిపిఎం, సిపిఐ కు భిన్న అభిప్రాయాలు లేవని పరస్పర సహకారంతోనే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ఓటమి లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. కాంగ్రెస్ తో సర్దుబాటు ఉంటే మంచిదని సిపిఎం భావిస్తుందని తెలిపారు. కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ తో సర్దుబాటు చేసుకోవడం ద్వారా బిజెపిని నిలువరించడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయని అన్నారు. ప్రభుత్వ గృహాలలో పేదలు వేసుకున్న గుడిసెలకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ గృహాలు ఇచ్చి ఐదు లక్షలతో పాటు కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రధాని ఆవాస్ యోజన పథకం కింద మరో 10 లక్షలు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. తమకు ఇల్లు, ఇంటి స్థలం వస్తుంది అని ఆశతో పేదలు కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లు వేసి గెలిపించుకున్నారని వారి ఆశలు వమ్ము చేయవద్దని అన్నారు. రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణ భవిష్యత్తుపై మనుగడపై పునరు నిర్మాణం పై మరమ్మత్తుల కోసం రాష్ట్రస్థాయిలో నిపుణుల కమిటీ వేయాలని కోరారు. నిపుణుల కమిటీ తో పాటు మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంలో ప్రజలకు అనేక అనుమానాలు సందేహాలు ఉన్నాయని ప్రాజెక్టు డిజైనింగ్ లోపాలు నిర్మాణంలో అవినీతి బిల్లుల చెల్లింపులు అక్రమాలు తదితరు అంశాలను వెలికి తీసేందుకు న్యాయవిచారణ కమిటీ వేయాలని జూలకంటి డిమాండ్ చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రబిలో వేసిన వరి పంట చాలావరకు కోతలు మొదలైనప్పటికీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం వలన మధ్య దళారిలకు అమ్ముకుంటున్నారని, తగిన ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రావడం లేదన్నారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన బోనస్ కూడా ఈ సీజన్ నుండే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా వేసిన పంటలు సగానికి పైగా ఎండిపోతున్నాయని సాగునీరు అందక రైతులు ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. ఇంకా వేసవి ప్రారంభం కాకముందే అక్కడక్కడ మంచినీటి ఎద్దడి ఏర్పడుతుందని, మంచినీటి ఎద్దడి నివారణకు సాగర్ ఎడమ కాలువ, ఏఎంఆర్పి ద్వారా చెరువులను నింపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే విషజ్వరాలు కొన్ని గ్రామాలలో వచ్చినాయని గుర్తు చేశారు ఆ గ్రామాలలో ప్రభుత్వం వెంటనే మెడికల్ క్యాంపులు నిర్వహించి కావలసిన వైద్య సౌకర్యం కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, దబ్బికార్ మల్లేష్, బండ శ్రీశైలం, కందాల ప్రమీల, సిహెచ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

కూసుమంచి, మార్చి22(జనంసాక్షి)
పల్లె దవాఖానలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టర్, కూసుమంచి మండలం జుజ్జులరావుపేట గ్రామంలోని పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. షుగర్, బి పి. వ్యాధిగ్రస్థులకు ప్రతి నెలా మందులు ఇవ్వాలన్నారు. పాము, కుక్క కాట్లకు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఇడిడి చార్ట్ ప్రదర్శించాలన్నారు. గర్భిణులకు అవసరమైన పరీక్షలు సమయానుసారం చేయించాలని ఆయన తెలిపారు. పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ అన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఇఇ వెంకట్ రెడ్డి, కూసుమంచి ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి , తహసీల్దార్ సురేష్, అధికారులు తదితరులు ఉన్నారు.

చెక్‌పోస్ట్‌ల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

కూసుమంచి, మార్చి22(జనంసాక్షి)
చెక్‌పోస్ట్‌ల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. లోకసభ సాధారణ ఎన్నికల సందర్భంగా కూసుమంచి మండలం నాయకన్ గూడెం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను శుక్రవారం కలెక్టర్ తనిఖీ చేశారు. చెక్ పోస్టు ఏర్పాట్లు, వాహనాల తనిఖీ రిజిష్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పటిష్ట నిఘా చర్యలు చేపట్టి విస్తృత తణిఖీలు నిర్వహించాలని, నగదు, మద్యం రవాణాను నియంత్రించాలని అన్నారు. పోలీసు సిబ్బంది విధులు నిర్వహణ, ఎన్ని వాహనాలు తనిఖీ చేసింది అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఆయన తెలిపారు. వాహనాల తనిఖీ సంబంధించి రిజిస్టర్ లో ఏ వాహనం, నెంబరు, సమయం నమోదు చేయాలన్నారు. ప్రతి చెక్ పోస్ట్ లో వీడియోగ్రఫీ కి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అప్రమత్తంగా వుంటూ, 24 గంటల పటిష్ట నిఘా పెట్టాలని ఆయన అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఇఇ వెంకట్ రెడ్డి, కూసుమంచి ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి , తహసీల్దార్ సురేష్, అధికారులు తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్..

కూసుమంచి మార్చి 22 (జనం సాక్షి) :
దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలకు షెడ్యూల్డ్ విడుదల కావడంతో తెలంగాణ రాష్ట్రంలో మే 13 వ తేదీన జరిగే పార్లమెంటు ఎన్నికల ను దృష్టిలో ఉంచుకొని శుక్రవారం రోజున కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం జిల్లా పరిషత్తు పాఠశాలను, ఈశ్వర మాధవరం జిల్లా పరిషత్ పాఠశాలను, పెరిక సింగారం, రాజుపేట, జిజులరావుపేటలోని పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసే పాఠశాలలను జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ పరిశీలించారు ఆయన ఈ సందర్భంగా మండల అధికారులకు పలు సూచనలు చేశారు పోలింగ్ కేంద్రాలకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని పాఠశాలల్లో ఏర్పాటు చేసే పోలింగ్ కేంద్రాలకు ప్రహరీ గోడలు లేనట్లయితే వాటిని వెంటనే నిర్మించాలని ప్రహరీ గోడలపై ఓటర్లకు అవగాహన కలిగే విధంగా చూడగానే ఇక్కడ పోలింగ్ కేంద్రం ఉన్నట్లుగా కనిపించే విధంగా ప్రహరీలపై గోడ రాతలు రాయించాలని ఎన్నికలు మే నెల లో ఉన్నందున ఓటర్లకు మరియు పోలింగ్ సిబ్బందికి మంచినీటి సౌకర్యంతో పాటుగా అన్ని వసతులను ఏర్పాటు అయ్యే విధంగా చూడాలని ఆయన మండల అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సురేష్, మండల అభివృద్ధి అధికారి వేణుగోపాల్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి రామాచారి ఇతర మండల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎన్నికల నేపథ్యంలో రూ.50వేల వరకు మాత్రమే అనుమతి

సీజ్ అయిన నగదును జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా పొందవచ్చు..

జిల్లా కలెక్టర్ వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
ఎన్నికల నేపథ్యంలో సీజ్ అయిన నగదు విడుదల కోసం కలెక్టరేట్ లో గ్రీవెన్స్ కమిటి కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు.ఎన్నికల ప్రవర్తన నియ మావళి అమలులోకి వచ్చిన నేపథ్యంలో రూ.50 వేల లోపు నగదును మాత్రమే తీసుకెళ్లేందుకు అనుమతి ఉంటుందని తెలిపారు.ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంలో నగదు తీసుకుని వెళ్లవద్దని ప్రజలకు సూచించారు.నిబంధనలు అతిక్రమించి ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే ఆ మొత్తాన్ని సీజ్ చేసి జిల్లా ట్రెజరీలో జమ చేస్తారని తెలిపారు. రూ.10 లక్షలకు పైగా ఎక్కువ నగదు పట్టుబడి విడుదల కోసం సంబంధిత ఆదాయపు పన్ను అధికారులకు తెలియపరిచి నగదు విడుదల కోసం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోబడునని తెలిపారు.అత్యవసరంగా తీసుకు వెళ్లే డబ్బులకు అధికారులకు ఆధారాలుగా నగదు డ్రా చేసిన అకౌంట్ పుస్తకం లేదా ఏటీఎం చీటి, వస్తువులు, ధాన్యం విక్రయ నగదు అయితే సంబంధిత బిల్లు, భూమి విక్రయించిన సొమ్ము అయితే డాక్యుమెంట్లు, వ్యాపారం, సేవల నగదు అయితే లావాదేవీలు వివరాలు చూపించాల్సి ఉంటుందని తెలిపారు. ఆధారాలు లేక సీజ్ అయిన నగదు విషయమై అప్పీలు, ఆధారాలు పొంది దరఖాస్తు చేసుకోవడానికి కలెక్టరేట్ లోని జిల్లా గ్రీవెన్స్ కమిటీ కార్యాలయం ఏర్పాటు చేయనైనదని తెలిపారు.జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఇంచార్జ్ జడ్పీ సీఈఓ వివి అప్పారావు సెల్ నెంబర్ 8374566222 ని సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ వివి అప్పారావు, డిఆర్డిఓ పిడి మధు సూదన్ రాజ్, జడ్పీ డిప్యూటీ సీఈవో శిరీష,ఎఓ సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస రాజు తదితరులు పాల్గొన్నారు.

చెక్ పోస్టుల్లో గట్టి భద్రత

సీజ్ చేసిన వాటికి రశీదు ఇవ్వాలి

గ్రీవెన్స్ సెల్ లో ఆధారాలు చూపాలి

ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలి

ఎన్నికల అధికార్లి కలెక్టర్ వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
అన్ని చెక్ పోస్టులలో గట్టి భద్రత చేపట్టినట్లు జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు శుక్రవారం తెలిపారు.లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో స్వాధీనం చేసుకున్న నగదు, బంగారు ఇతర వస్తువులు ట్రెజరీ స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరుచుట జరుగుతుందని తెలిపారు.ఇప్పటి వరకు నగదు రూ. 27.08 లక్షలు, మద్యం 1156 లిటర్లు, బంగారం 229 గ్రాములు వాటి విలువ రూ.15.48 లక్షలు, అలాగే రెడీమేడ్ వస్తువుల విలువ రూ.24.67 లక్షలు ఉంటుందని తెలిపారు.జిల్లాలోని అన్ని చెక్ పోస్టులలో గట్టి భద్రత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అబ్కారీ శాఖ, ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి టీమ్స్ నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, లిక్కర్ కేసులు ఎక్కువ నమోదు చేయాలని తెలిపారు.నగదు, బంగారం, వెండి, ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్న బాధితులు కలెక్టరేట్ లోని జీ 38 గ్రీవెన్స్ సెల్ లో ఆధారాలు చూపితే అందజేస్తామని తెలిపారు.

కవితపై తప్పుడు కేసు బనాయించి, అక్రమంగా అరెస్టు చేశారు

కవిత బాధితురాలు, నిందితురాలు కాదు

న్యాయవ్యవస్థపై సంపూర్ణ విశ్వాసముంది

కడిగిన ముత్యం మాదిరిగా బయటకు వస్తారు

ఢిల్లీ మీడియా సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం బ్యూరో, మార్చి 22 (జనంసాక్షి):
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు ఢిల్లీలో శుక్రవారం ఎంపీలు నామ,కే.ఆర్.మన్నెలతో కలిసి మీడియాతో మాట్లాడారు . ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)తప్పుడు కేసు బనాయించి అక్రమంగా అరెస్టు చేసిందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆవేదన వ్యక్తం చేశారు.కేసును టీవీ సీరియల్స్ మాదిరిగా రెండేళ్లు సాగదీసి ఎన్నికల వేళ ఇప్పుడు తెరపైకి తెచ్చారని ఈడీ వైఖరిని ఆయన నిశితంగా ఎండగట్టారు.ఎంపీ రవిచంద్ర శుక్రవారం ఢిల్లీలో లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు, రాజ్యసభలో తన సహచర సభ్యులు కే.ఆర్.సురేష్ రెడ్డి,మహబూబ్ నగర్ లోకసభ సభ్యులు మన్నె శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ,ఈడీ 2004 నుండి 2014 వరకు కేవలం 200 కేసులు మాత్రమే నమోదు చేస్తే, 2014 నుండి ఈ 10 సంవత్సరాలలో 2954 పైగా కేసులు పెట్టిందని వివరించారు.ఈ కేసుతో అసలు కవితకు ఎటువంటి సంబంధం లేదని,ఆమె బాధితురాలు మాత్రమే కానీ నిందితురాలు కాదని ఆయన స్పష్టం చేశారు.న్యాయవ్యవస్థపై తమకు సంపూర్ణ విశ్వాసం ఉందని, ధర్మం తప్పకుండా గెలుస్తుందని,కడిగిన ముత్యం మాదిరిగా కవిత ఈ కేసును బయటకు వస్తారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.

ఐదు లక్షల నగదు పట్టి వేత..

చింతపల్లి మార్చి 22(జనంసాక్షి):
చింతపల్లి మండల కేంద్రంలో గడియ గౌరారం ఎక్స్ రోడ్ వద్ద ఎస్సై వారి సిబ్బందితో కలిసి లోక్ సభ ఎన్నికల దృష్ట వాహనాలు తనిఖీ చేయు చుండగా వెల్దండ శ్రీనివాస్ రెడ్డి ,తండ్రి పెద్ద జంగారెడ్డి వయసు 39 సంవత్సరాలు, వృత్తి. వ్యవసాయం ,గ్రామం లింగన్న బావి ,గొట్టుముక్కల గ్రామపంచాయతీ, దేవరకొండ మండలం అను వ్యక్తి ఎన్నికల నిబంధ నలకు విరుద్ధంగా తన యొక్క మోటార్ సైకిల్ మీద ఐదు లక్షల రూపా యలు తరలించుచుండగా చింతపల్లి ఎస్సై వాహనాలు తనిఖీ చేయడం అట్టి బ్యాగులో ఉన్నటువంటి ఐదు లక్షల రూపాయలను పట్టుబడి చేసి మధ్యవర్తుల సమక్షంలో పంచనామ నిర్వహించి వాటిని సేఫ్ కస్టడీలో పెట్టి డిటిఓ నల్గొండకు చింతపల్లి ఎస్సై బి యాదయ్య పంపించారు.

ఈ-కామర్స్ ఎన్నికల సందడి

దిల్లీ(జనంసాక్షి): దేశవ్యాప్తంగా ఎన్నికల సందడి నెలకొంది. పార్టీలు అభ్యర్థులను ప్రకటిస్తున్నాయి. ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నాయి. కార్యకర్తలు, నాయకులు సభలు, సమావేశాల్లో నిమగ్నమయ్యారు.అయితే, ఈ హడావుడి ఇప్పుడు ఈ-కామర్స్ సైట్లలోనూ కనిపిస్తోంది. భాజపా కమలం బ్యాడ్జ్‌లు, ఆప్ లోగోతో గడియారాలు, కాంగ్రెస్ కండువాలు.. ఇలా ఎలెక్షన్ థీమ్‌తో వివిధ రకాల వస్తువులు ఆన్‌లైన్‌లో హల్‌చల్ చేస్తున్నాయి.ఈ-కామర్స్ సైట్లలోని సెర్చ్ బార్‌లో రాజకీయ పార్టీ పేరు ఎంటర్ చేస్తే చాలు జెండాలు, లాకెట్లు, పెన్నులు, కండువాలు.. ఇలా రకరకాల వస్తువులు తెరపై దర్శనమిస్తున్నాయి. వాస్తవానికి ఈ ట్రెండ్ 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలోనే ప్రారంభమైంది. కానీ, 2020 కరోనా సంక్షోభం కావడంతో ఆదరణ తగ్గింది. కాని ఇప్పుడు ఈ-కామర్స్ సైట్లకు ఆదరణ పెరిగిన నేపథ్యంలో ఈసారి తాకిడి మరింత ఎక్కువగా ఉంది. అన్నీ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నప్పుడు వీటిని మాత్రం ఎందుకు విక్రయించొద్దనే ఉద్దేశంతోనే విక్రేతలు ఎలక్షన్ ఆధారిత వస్తువులను సైతం తమ సైట్లలో అందుబాటులో ఉంచుతున్నారని పరిశ్రమ వర్గాలు తెలిపాయి.కొన్ని పార్టీలు సొంతంగా వెబ్‌సైట్లను ప్రారంభించి పలు రకాల వస్తువులను విక్రయిస్తుండడం గమనార్హం. ఇటీవలే నమో మర్చండైజ్ వెబ్‌సైట్ ప్రారంభమైంది. అందులో టీ-షర్టులు, పుస్తకాలు, బ్యాడ్జ్‌లు, రిస్ట్‌బ్యాండ్‌లు, కీచైన్లు, స్టిక్కర్లు, టోపీలు, పెన్నులు ఇలా రకరకాల వస్తువులు అందుబాటులో ఉన్నాయి. 'మోదీ కా

పరివార్', 'ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్', 'మోదీ కీ గ్యారంటీ'.. ఇలా వివిధ రకాల నినాదాలతో వాటిని రూపొందించారు.రాజకీయ పార్టీలకు సంబంధించిన వస్తువులను గత కొంతకాలంగా ఈ-కామర్స్ వెబ్‌సైట్లలో ఉంచుతున్నామని ఓ విక్రేత తెలిపారు. కానీ, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో వాటికి ఇప్పుడు డిమాండ్ పెరిగిందన్నారు. భాజపా, కాంగ్రెస్‌కు సంబంధించిన వస్తువులకు భారీ గిరాకీ ఉందని వెల్లడించారు. ఈసారి ప్రాంతీయ పార్టీల వస్తువులకు సైతం డిమాండ్ పెరిగిందని మరో సెల్లర్ తెలిపారు. సమాజ్‌వాదీ పార్టీ లోగోతో కీచైన్‌లు, టీఎంసీ ఏసీ అడాప్టర్ నైట్ ల్యాంప్‌లు, సీపీఎం బానెట్ జెండాలకు ఆర్డర్లు వస్తున్నాయని చెప్పారు.మరోవైపు ఒకప్పుడు దుకాణాల్లో మాత్రమే ఎలక్షన్లకు సంబంధించిన వస్తువులను విక్రయించిన వ్యాపారులు.. నెమ్మదిగా ఆన్‌లైన్ వైపు మళ్లుతున్నారు. గత దశాబ్దకాలంగా పరిస్థితి పూర్తిగా మారిందని.. ఆన్‌లైన్ ప్రచారానికి ప్రాధాన్యం పెరిగిన నేపథ్యంలో వస్తువులనూ ఆ వేదికగా అందుబాటులో ఉంచాల్సివస్తోందని వివరించారు. ఈనేపథ్యంలో ఆయా వస్తువులను ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లపై విక్రయిస్తున్నామని తెలిపారు. లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు ఏడు విడతల్లో జరగనున్నాయి. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి.

జొమాటో సీఈఓ రహస్య వివాహం

ప్రముఖ ఆహార డెలివరీ యాప్ జొమాటో సీఈఓ దీపిందర్ గోయల్ రెండో పెళ్లి చేసుకున్నారు. మోడల్ గ్రేసియా మునోజ్‌ను వివాహం చేసుకున్నారని సన్నిహిత వర్గాలను ఉటంకిస్తూ మీడియా కథనాలు వెలువడ్డాయి.నెల క్రితమే ఈ పెళ్లి జరగ్గా.. తాజాగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. మునోజ్ ఇన్‌స్టాగ్రామ్ బయో ప్రకారం.. ఆమె మెక్సికోలో జన్మించారు. ప్రస్తుతం భారత్‌లో ఉన్నారు. గతంలో మోడలింగ్ చేసిన ఆమె.. ఇప్పుడు సొంతంగా స్టార్టప్ నడుపుతు న్నారు. గోయల్‌కు ఇది రెండో పెళ్లి. అంతకుముందు కంచన్ జోషితో వివాహం జరిగింది. దీపిందర్.. 2008లో హరియాణాలోని గురుగ్రామ్ కేంద్రంగా జొమాటో సంస్థను స్థాపించారు. కన్సల్టింగ్ సంస్థలో ఉద్యోగాన్ని వదిలి.. ఆహార డెలివరీ యాప్ ప్రారంభించారు. దేశంలో వెయ్యికి పైగా నగరాల్లోకి దీని కార్యకలాపాలు విస్తరించాయి.

22వేలు దాటిన నిఫ్టీ

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం తీవ్ర ఒడుదొడుకులను ఎదుర్కొన్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల బలహీన సంకేతాలు, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ సూచీలపై ప్రభావం చూపించాయి.అటు ఐటీ షేర్లలో నష్టాలు మార్కెట్ సెంటిమెంట్‌ను మరింత దెబ్బతీశాయి. దీంతో రోజంతా ఊగిసలాడిన సూచీలు.. చివరకు స్వల్ప లాభాలను దక్కించుకున్నాయి. సెన్సెక్స్ 190 పాయింట్లు ఎగబాకగా.. నిఫ్టీ 22వేల మార్క్ పైన స్థిరపడింది.ఈ ఉదయం 72,231 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైన సెన్సెక్స్ కాసేపటికే 72,172 పాయింట్ల ఇంట్రాడే కనిష్ఠానికి పడిపోయింది. మధ్యాహ్నం తర్వాత కాస్త కోలుకున్న సూచీ ఒక దశలో 73వేల మార్క్‌ను దాటింది.

బడ్జెట్ ధరలో లావా కొత్త ఫోన్

దేశీయ మొబైల్ తయారీ కంపెనీ లావా కొత్త ఫోన్‌ను భారత మార్కెట్‌లోకి లాంచ్ చేసింది. లావా ూ2 పేరిట శుక్రవారం ఆవిష్కరించింది.కేవలం ఒక వేరియంట్‌లో మాత్రమే ఈ ఫోన్ లభిస్తుంది. 8జీబీ+128జీబీ వేరియంట్ ధర రూ.8,999గా కంపెనీ నిర్ణయించింది. ప్రారంభ ఆఫర్‌లో భాగంగా ధర రూ.7,999గా ప్రకటించింది. మార్చి 27 మధ్యాహ్నం 12 గంటల నుంచి వీటి అమ్మకాలు ప్రారంభం అవుతాయని కంపెనీ తన వెబ్‌సైట్లో పేర్కొంది. లావా ఈ-స్టోర్‌తో పాటు అమెజాన్ వెబ్‌సైట్ ద్వారా కొనుగోలు చేయొచ్చని పేర్కొంది.ఈ ఫోన్ ఫీచర్ల విషయానికొస్తే.. ఆండ్రాయిడ్ 13తో వస్తోంది. ఇందులో 6.5 అంగుళాల హెచ్‌డీ పంచ్ హోల్ డిస్‌ప్లే ఇచ్చారు. ఙటెమూాఅ ు616 ఆక్టాకోర్ ప్రాసెసర్‌తో ఈ

ఫోన్ పని చేస్తుంది. లావా ూ2కు రెండేళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్ ఇస్తామని కంపెనీ చెబుతోంది. ఫోన్ వెనకవైపు 50 ఎంపీ డ్యూయల్ ఏఐ కెమెరా, సెల్ఫీ కోసం ముందువైపు 8 ఎంపీ కెమెరా అమర్చారు. ఇంపీరియల్ గ్రీన్, మెజిస్టిక్ పర్పుల్, రాయల్ గోల్డ్.. రంగుల్లో ఫోన్ లభిస్తుంది. 5000ఎంఏహ్ బ్యాటరీ, 18చి ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయం ఉంది. వైఫై, బ్లూటూత్, యూఎస్‌బీ టైప్-సీ కనెక్టివిటీ ఫీచర్లు ఉన్నాయి.

రూ.49తో 25జీబీ డేటా

- ఐపీఎల్ వేళ జియో కొత్త ప్లాన్..

ఐపీఎల్ వేళ ప్రముఖ టెలికాం సంస్థ రిలయన్స్ జియో కొత్త డేటా ప్లాన్ తీసుకొచ్చింది. ప్రీపెయిడ్ యూజర్ల కోసం "అన్‌లిమిటెడ్ డేటా" పేరుతో రూ.49 రీఛార్జి ప్లాన్ ప్రవేశపెట్టింది.జియో తీసుకొచ్చిన కొత్త డేటా ప్లాన్ ఒక రోజు వ్యాలిడిటీతో 25జీబీ డేటా అందిస్తోంది. యాక్టివ్ బేస్ ప్లాన్ ఉంటేనే దీన్ని రీఛార్జ్ చేసుకునే అవకాశం ఉంటుంది.అత్యధిక డేటా కోరుకొనే వారి కోసం జియో ఇప్పటికే రెండు డేటా ప్యాక్‌లను అందిస్తోంది. 90 రోజుల వ్యాలిడిటీ, 150జీబీ డేటాతో రూ.667 ప్లాన్ తీసుకొచ్చింది. అయితే ఇది కేవలం డేటా వోచర్ మాత్రమే. రోజువారీ పరిమితి ఏమీ ఉండదు. కావాలంటే మొత్తం ఒకేసారి వాడుకోవచ్చు. మరోవైపు రూ.444 ప్లాన్‌లో 100 జీబీ డేటా వస్తుంది. దీని వ్యాలిడిటీ 60 రోజులు. ఈ రెండు డేటా ప్యాక్‌లకు బేస్ ప్లాన్ ఉండాల్సిందే. వీటికి వాయిస్ కాలింగ్, ఎస్సెమ్మెస్ వంటి ప్రయోజనాలేమీ ఉండవు. మ్యాచులను ఎంజాయ్ చేయాలనుకునేవారు ఈ ప్లాన్లను పరిశీలించొచ్చు.



ఎయిర్‌టెల్ కొత్త ఆఫర్.. ఎమర్జెన్సీలో వ్యాలిడిటీ లోన్!

ప్రముఖ టెలికాం సంస్థ ఎయిర్‌టెల్ మరో కొత్త ఆఫర్‌ను తీసుకొచ్చింది. ఇప్పటికే తమ కస్టమర్లకు డేటాను అప్పుగా ఇస్తున్న ఈ సంస్థ తాజాగా వ్యాలిడిటీ లోన్‌ను ప్రవేశపెట్టింది.యాక్టివ్‌గా ఉన్న ప్లాన్ గడువు ముగిసిన వెంటనే అత్యవసరంగా దీన్ని యూజర్లకు అందిస్తుంది. కేవలం ప్రీపెయిడ్ కస్టమర్లకు మాత్రమే ఇది అందుబాటులో ఉంది.ఎమర్జెన్సీ వ్యాలిడిటీ లోన్‌లో భాగంగా యూజర్లు 1.5జీబీ డేటా, అపరిమిత వాయిస్ కాలింగ్ సదుపాయాన్ని పొందొచ్చు. దీని వ్యాలిడిటీ ఒకరోజు మాత్రమే. బేస్ ప్లాన్ కాలపరిమితి ముగిసిన వెంటనే రీఛార్జ్ చేసుకోలేని వారికి అత్యవసర సమయంలో ఇదెంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఐవీఆర్ ప్రీకాల్ అనౌన్స్‌మెంట్ లేదా యూఎస్ఎస్‌డీ కోడ్ డయల్ చేసి వ్యాలిడిటీ లోన్‌ను పొందొచ్చు. లేదా గడువు ముగియగానే సీఎల్ఐ 56323 నుంచి వచ్చే మెసేజ్‌కు '1'తో రిప్లయ్ ఇచ్చి కూడా లోన్ కోసం అభ్యర్థించొచ్చు. ఈ లోన్‌ను ఎయిర్‌టెల్ తర్వాత రీఛార్జ్ నుంచి రికవర్ చేసుకుంటుంది. కొత్త ప్లాన్‌లో ఒక రోజు గడువును తగ్గించడం ద్వారా రికవరీని చేపడుతుంది.

మంత్రిగా 'పొన్ముడి' ప్రమాణస్వీకారం

జనంసాక్షి:సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన మరుసటి రోజు తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి శుక్రవారం చెన్నైలోని రాజ్‌భవన్‌లో డీఎంకే ఎమ్మెల్యే కే పొన్ముడితో ప్రమాణం చేయించారు.పొన్ముడిని తిరిగి తన కేబినెట్‌లో చేర్చుకోవడంపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ చేసిన సిఫార్సును గవర్నర్ ఆమోదించారు. ప్రస్తుతం మంత్రి ఆర్ఎస్ రాజకన్నప్పన్ నిర్వహిస్తున్న సాంకేతిక విద్య, ఎలక్ట్రానిక్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ సహా ఉన్నత విద్య వంటి వాటిని పొన్ముడికి కేటాయించాలని స్టాలిన్ గవర్నర్‌కు సిఫార్సు చేశారు.పొన్ముడిని మంత్రిగా నియమించేందుకు నిరాకరిస్తూ వచ్చిన తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవికి సుప్రీంకోర్టు చీవాట్లు పెడుతూ.. 24 గంటల్లో ఈ అంశంపై నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. దీంతో ఈ రోజు గవర్నర్ పొన్ముడి చేత మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పొన్ముడి గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందించారు.పొన్ముడి ప్రమాణ స్వీకారోత్సవం తర్వాత, సీఎం స్టాలిన్ తన ఎక్స్ ఖాతాలో సుప్రీంకోర్టు సకాలంలో జోక్యం చేసుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

నిందితులను పట్టుకోవడానికి భారత్‌తో కలిసి పనిచేస్తున్నాం: అమెరికా

వాషింగ్టన్: ఖలిస్థానీ వేర్పాటువాది గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు కుట్రపన్నిన వారిని పట్టుకోవడానికి భారత్‌తో కలిసి పనిచేస్తున్నామని అమెరికా పేర్కొంది."భారత్, అమెరికా దేశాల మధ్య ఇది తీవ్రమైన అంశం. మా దేశ భూభాగంపై మా పౌరుడిని చంపడానికి భారత్‌కు చెందిన ఓ వ్యక్తి తన దేశంతో కలిసి కుట్రపన్నారని న్యాయ విభాగం ఆరోపించింది. దీన్ని మేం తీవ్రమైన

అంశంగా తీసుకుని భారత్ దృష్టికి తీసుకెళ్లాం" అని బుధవారం కాంగ్రెస్‌లో విచారణ సందర్భంగా స్టేట్ ఫర్ సౌత్ అండ్ సెంట్రల్ ఏసియా సహాయ కార్యదర్శి డొనాల్డ్ లూ తెలిపారు. కాగా భారత ప్రభుత్వ ఉద్యోగితో కలిసి పన్నూ హత్యకు కుట్రపన్నారని ఆరోపిస్తూ నిఖిల్ గుప్తా అనే వ్యక్తిపై గత నవంబరులో అమెరికా ప్రాసిక్యూటర్స్ నేరాభియోగాలు మోపారు. దీనిపై దర్యాప్తు చేయడానికి భారత్ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

బరిలో 'గోవిందా'..

ముంబై నార్త్-వెస్ట్ స్థానం నుంచి పోటీ

లోక్‌సభ ఎన్నికలు దగ్గరకొస్తున్నకొద్దీ మహారాష్ట్రలో రోజుకో కొత్త అభ్యర్థి పేరు తెరమీదకు వస్తోంది. తాజాగా బాలీవుడ్ నటుడు గోవింద ముంబై నార్త్-వెస్ట్ స్థానం నుంచి శివసేన (ఏక్‌నాథ్ షిండే) టిక్కెట్‌పై లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయవచ్చని ప్రచారం సాగుతోంది.నటుడు గోవిందా ఐదు రోజుల క్రితం మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేను కలిశారు. ఈసారి ముంబై వాయువ్య స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ గజానన్ కీర్తికర్‌కు టికెట్ ఇవ్వడానికి షిండే వర్గం సుముఖంగా లేదు. ఈ నేపథ్యంలో గోవిందా ఇక్కడి నుంచి పోటీ చేస్తారని భావిస్తున్నారు.'హీరో నెం 1'గా ప్రసిద్ధి చెందిన గోవిందా అసలు పేరు గోవింద్ అర్జున్ అహుజా. 2004లో ఆయన కాంగ్రెస్ టిక్కెట్‌పై ఉత్తర ముంబై నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. మహారాష్ట్రలో మొత్తం 48 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏలో సీట్ల పంపకంపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి.

జాతీయం అంతర్జాతీయం

జనంసాక్షి

మెదక్ నుంచి వెంకట్రామిరెడ్డి.. నాగర్ కర్నూల్ నుంచి ప్రవీణ్ కుమార్

అభ్యర్థులను ప్రకటించిన బీఆర్ఎస్.. తాజాగా మరో రెండు పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. నాగర్ కర్నల్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మెదక్ నుంచి మాజీ ఐఏఎస్ అధికారి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డికి టిక్కెట్లు ఖరారు చేశారు. ఈ ఇద్దరిలో ఒకరు ఐపీఎస్‌గా.. మరొకరు ఐఏఎస్‌గా పనిచేసిన వారు. ఇద్దరూ వారి వారి వృత్తుల్లో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నవారే. ప్రవీణ్ కుమార్ వీఆర్ఎస్ తీసుకుని రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. బీఎస్పీలో చేరిన ఆయన్ను తెలంగాణ అధ్యక్ష పదవి కూడా వరించింది. అయితే.. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో పొత్తు విషయంలో నెలకొన్న విబేధాలతో బీఎస్పీకి రాజీనామా చేసి.. కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మొదట్నుంచీ నాగర్‌కర్నూలు నుంచి పోటీచేయాలని భావించారు.. అనుకున్నట్లుగానే ఆయనకే టికెట్ దక్కింది. మెదక్ సీటు విషయానికొస్తే.. మొదట ఒంటేరు ప్రతాప్ రెడ్డిని ఫైనల్ చేసినట్లు వార్తలు వచ్చాయి. ఇక మిగిలింది అధికారిక ప్రకటనే అని కూడా టాక్ నడిచింది. ఒంటేరు స్థానంలో వెంకట్రామిరెడ్డిని ప్రకటించేసింది. ఉమ్మడి మెదక్ జిల్లాతో ఈయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. ఉమ్మడి మెదక్‌కు కలెక్టర్‌గా, ఇంచార్జీ కలెక్టర్‌గా కూడా పనిచేసిన అనుభవం ఉంది. దీంతోపాటు కేసీఆర్‌కు అత్యంత ఆప్తుడిగా కూడా ప్రత్యేక గుర్తింపు ఉంది. మరోవైపు.. వెంకట్రామిరెడ్డికి టికెట్ దక్కడంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కీలక పాత్ర పోషించినట్లుగా తెలుస్తోంది. ఇదే స్థానం నుంచి బీజేపీ నుంచి మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు పోటీ చేస్తుండగా.. కాంగ్రెస్ నుంచి ఎవరనే విషయం ఇంకా తేలలేదు. ఇప్పటి వరకూ అభ్యర్థుల జాబితా ఇలావుంది. చేవెళ్ల : కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాబాద్, వరంగల్ : డాక్టర్ కడియం కావ్య, మల్కాజ్‌గిరి : రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ : ఆత్రం సక్కు, జహీరాబాద్ : గాలి అనిల్ కుమార్, నిజామాబాద్ : బాజిరెడ్డి గోవర్ధన్,
కరీంనగర్ : బోయినిపల్లి వినోద్ కుమార్, పెద్దపల్లి : కొప్పుల ఈశ్వర్, మహబూబ్ నగర్ : మన్నె శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం : నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ : మాలోత్ కవిత, మెదక్ : వెంకట్రామిరెడ్డి నాగర్ కర్నూలు : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లు పోటీ చేస్తున్నారు. నల్లగొండ,భువనగిరి,సికింద్రాబాద్, హైదరాబాద్ అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది.

అధికారం మత్తు లాంటిదే..

చట్టబద్ధ అరెస్టులపై మాట్లాడలేం

అన్నా హజారే సన్నాయి నొక్కులు

మీ ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం విధానం గురించి తెలిసి చాలా బాధనిపించింది. మద్యం లాగానే అధికారం కూడా మత్తునిస్తుంది. మీరు అధికారం మత్తులో ఉన్నట్లు కనిపిస్తోంది" అని ఆ లేఖలో పేర్కొన్నారు. తాజాగా ఆ లేఖ వైరల్ అవుతోంది.

ట్రంప్ ఆస్తుల స్వాధీనానికి చర్యలు..!

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆస్తుల స్వాధీనానికి న్యూయార్క్ అటార్నీ జనరల్ చర్యలు మొదలుపెట్టారు. ఓ మోసం కేసులో 355 మిలియన్ డాలర్లు, దానిపై వడ్డీని చెల్లించాలని ఆయన్ను, ఆయన కుమారులు జూనియర్ ట్రంప్, ఎరిక్ ట్రంప్, ట్రంప్ ఆర్గనైజేషన్‌ను న్యూయార్క్ న్యాయస్థానం ఆదేశించింది.దీంతో ఈ మొత్తం 454 మిలియన్ డాలర్లకు చేరింది. చెల్లింపుల కోసం ట్రంప్ ఇప్పటి వరకు ఎలాంటి యత్నం చేయకపోవడంతో అటార్నీ జనరల్ తదుపరి చర్యలు చేపట్టారు. ఉత్తర మాన్‌హట్టన్‌లోని ఆయన ప్రైవేటు ఎస్టేట్ సెవన్ స్ప్రింగ్స్, గోల్ఫ్ కోర్సు స్వాధీనం చేసుకునే అవకాశాలున్నాయి.ఆస్తుల విలువపై ఏళ్ల తరబడి అసత్యాలు చెప్పి బ్యాంకులు, బీమా కంపెనీలను మోసం చేశారని న్యూయార్క్ న్యాయస్థానం పేర్కొంది. ఈ కేసు ఓడిపోతే కచ్చితంగా అపరాధ రుసుం చెల్లించేలా గ్యారెంటీ మొత్తాన్ని ఇచ్చి తీరాలని వెల్లడించింది. మరోవైపు ఇది రాజ్యాంగ విరుద్ధమని ట్రంప్ అంటున్నారు.సెవన్ స్ప్రింగ్స్ ఎస్టేట్ దాదాపు 230 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. దీనిని 1919లో నిర్మించారు. ట్రంప్ ఆర్గనైజేషన్ 7.5 మిలియన్ డాలర్లకు 1996లో కొనుగోలు చేసింది. దీనిని సమూలంగా మార్చాలని ట్రంప్ భావించినా ఆ ప్రణాళిక అమలు కాలేదు. ఆయన కుటుంబం తరచూ ఈ ఎస్టేట్‌కు వచ్చివెళుతుంటుంది. ఆయన గోల్ఫ్ కోర్స్‌లో 75,000 చదరపుటడుగుల క్లబ్ హౌస్ ఉంది. దీనిని 1922లో ఏర్పాటు చేశారు.ఇప్పటికే పలు కేసుల్లో ట్రంప్‌పై నేరాభియోగాలు నమోదయ్యాయి. ఇటీవల లైంగిక వేధింపులకు సంబంధించిన పరువునష్టం కేసులో అమెరికన్ మాజీ కాలమిస్ట్ జీన్ కరోల్‌కు 83.3 మిలియన్ డాలర్లు అదనంగా చెల్లించాలన్నారు

అమెరికాలో వరుస ఘటనలు

భారత విద్యార్థులకు ఇంద్రానూయీ సూచనలు అమెరికాలో వెలుగుచూస్తున్న భారతీయ, భారత మూలాలున్న విద్యార్థుల మరణాలు, అదృశ్యం ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. వీటిపై పెప్సీకో మాజీ సీఈఓ ఇంద్రానూయీ స్పందించారు.స్థానిక చట్టాలను గౌరవిస్తూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ మేరకు ఆమె మాట్లాడిన వీడియోను న్యూయార్క్‌లోని భారత రాయబార కార్యాలయం ఎక్స్‌లో పోస్టు చేసింది."ఇటీవల కొందరు విద్యార్థులు ఎదుర్కొన్న దురదృష్టకర పరిస్థితుల గురించి విన్నాను. అందుకే మీతో మాట్లాడేందుకు ఈ వీడియో రికార్డు చేశాను. ఈ పరిస్థితుల్లో మీరు జాగ్రత్తగా ఉండటం ముఖ్యం. చట్టానికి లోబడి ఉండండి. రాత్రి పూట చీకటి ప్రదేశాలకు ఒంటరిగా వెళ్లకండి. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి. దయచేసి అతిగా మద్యం సేవించకండి. ఇవన్నీ విపత్తుకు దారితీసే అంశాలు. కుటుంబాలకు దూరంగా అమెరికాకు వచ్చిన కొత్తల్లో స్నేహితులు, కొత్త అలవాట్ల వంటివాటిపై జాగ్రత్తగా ఉండండి.భారతీయ విద్యార్థులు కఠోర శ్రమ, విజయానికి

చిరునామాలు. అదే సమయంలో కొందరు ఫెంటానెల్ వంటి డ్రగ్స్‌కు బానిసలవుతున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. అవి ప్రాణాంతకం. మానసిక, శారీరక ఆరోగ్యంతో పాటు కెరీర్ అవకాశాలను దెబ్బతీస్తాయి. అలాగే మీ వీసా స్టేటస్ గురించి తెలుసుకోవాలి. పార్ట్‌టైం ఉద్యోగం విషయంలో దానికున్న చట్టబద్ధతను అర్థం చేసుకోవాలి. అమెరికాలో విదేశీ విద్యార్థిగా మీకున్న హద్దులు తప్పక తెలుసుకోవాలి" అని ఇంద్రానూయీ సూచించారు. విద్యాసంస్థల పట్ల అవగాహనతో ఉండాలని, స్కామ్‌లు, సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.తాజాగా అమెరికాలో చదువుతున్న హైదరాబాద్‌కు చెందిన అబ్దుల్ మహమ్మద్ అనే విద్యార్థి మార్చి 7వ తేదీ నుంచి అదృశ్యమయ్యాడు. తమకు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు ఫోన్‌కాల్ వచ్చిందని అబ్దుల్ తండ్రి మహమ్మద్ సలీం పేర్కొన్నారు. అడిగిన మొత్తం ఇవ్వకపోతే కుమారుడి కిడ్నీ విక్రయిస్తామని హెచ్చరించినట్లు చెప్పారు. కొద్దివారాల క్రితం వివేక్ సైనీ అనే విద్యార్థి నిరాశ్రయుడి చేతిలో ప్రాణాలు కోల్పోయాడు. అంతేగాకుండా కొందరు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటనలు కూడా వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే.

బండి సంజయ్ ఆస్తులపై శ్వేత పత్రం విడుదల చేయాలి

వైద్యుల అంజన్ కుమార్, పిసిసి కార్యదర్శి

కరీంనగర్ ఎంపీగా పొన్నం ప్రభాకర్ చేసిన అభివృద్ధిపై, ఇప్పుడు బండి సంజయ్ చేసిన అభివృద్ధిపై టవర్ సర్కిల్ వద్ద బహిరంగ చర్చకు సిద్ధమా..

గంగులను గెలిపించాలనే గట్టి పోటీ ఇవ్వకుండా నియోజకవర్గాన్ని వదిలి ప్రజాహిత యాత్ర చేపట్టిన బండి సంజయ్..

కరీంనగర్ బ్యూరో, మార్చి 22 (జనంసాక్షి) :
కార్పొరేటర్ స్థాయి నుండి ఎంపీగా ఎదిగిన బండి సంజయ్ కు వేల కోట్లు ఎలా వచ్చాయో శ్వేతపత్రం విడుదల చేయాలి అని పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం రోజు నగరంలోని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో అంజన్ కుమార్ మాట్లాడుతూ... రేపు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్ మరోసారి గెలుపొందనున్నారని బిజెపి శ్రేణులు భ్రమ పడుతున్నారని, ఐదు సంవత్సరాలలో మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం తప్ప కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఏ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయని బండి సంజయ్ కి ఓటు వేయడానికి ప్రజలు సిద్ధంగా లేరనే విషయాన్ని బిజెపి శ్రేణులు గుర్తించాలన్నారు. గుట్కా మట్కా లాంటి చిల్లర వ్యాపారాలు చేసుకునే బిజెపి నేతలకు పొన్నం ప్రభాకర్ ని విమర్శించే స్థాయి లేదు. గతంలో కరీంనగర్ ఎంపీగా ఉన్నటువంటి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ టు తిరుపతి రైలు, మాతా శిశు సంరక్షణ కేంద్రం, పాస్పోర్ట్ కేంద్రం, నియోజకవర్గ స్థాయిలో కేంద్రీయ విద్యాలయాలు, బీడీ కార్మికుల ఆసుపత్రి, ఎఫ్ఎం రేడియో స్టేషన్, మోడల్ స్కూల్, సైనిక్ స్కూల్, స్పోర్ట్స్ స్కూల్ లాంటి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని, పదవి కంటే పార్టీ ముఖ్యమనే సిద్ధాంతాన్ని నమ్మిన పొన్నం ప్రభాకర్ ఇటీవల జరిగిన ఎన్నికల్లో కరీంనగర్ నుండి పోటీ చేయాలని నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు కోరినప్పటికీ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకే వారు హుస్నాబాద్ నుండి పోటీ చేసి గెలవడం జరిగిందని, హుస్నాబాద్ నియోజకవర్గంలో గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టు భూ నిర్వాసితుల సమస్యలపై ఉద్యమం, నియోజకవర్గస్థాయిలో ప్రజల సమస్యలు రైతాంగ సమస్యలు తదితర అంశాలపై వారు చేసిన పోరాటపటిమను, ప్రజా సమస్యలను పరిష్కరించాలనే వారి పట్టుదలను విద్యార్థి దశ నుండి ఎంపీగా దిగిన వారి నాయకత్వ లక్షణాలను గుర్తించిన హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు వారిని గెలిపించడం జరిగిందని అది వారి గొప్పదనం అని అన్నారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఎన్నికల సమయంలో ఈ నియోజకవర్గంలో నుండి బిజెపి పార్టీ నుండి ఎమ్మెల్యేగా బరిలో నిలిచినప్పటికీ గంగుల కమలాకర్ ను గెలిపించాలనే వ్యూహంలో భాగంగానే ఎన్నికల సమయంలో ప్రజాహిత యాత్ర పేరుతో నియోజకవర్గంలో ప్రచారం చేయకుండా పరోక్షంగా గంగుల ఎన్నికకు సహకరించింది వాస్తవం కాదా అని ప్రశ్నిస్తున్నామని బండి సంజయ్ సమర్థుడైన నాయకుడు అయితే బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి ఎందుకు తొలగించినారో వాస్తవాలు తెలియజేయాలన్నారు. బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేసిన బండి సంజయ్ రాష్ట్రానికి గాని హిందూ సమాజానికి కానీ ఒరగబెట్టింది ఏమిటి, 30 రోజుల్లో ఆరు నియోజకవర్గాల్లో ప్రజా హిత యాత్ర చేపట్టిన బండి సంజయ్ తమ పార్టీ అభ్యర్థులను గెలిపించడం కంటే తనకు తాను సొంత డబ్బా కొట్టుకునే ప్రయత్నమే చేశారు బండి పాదయాత్ర చేపట్టిన నియోజకవర్గాల్లో ఒక్క సీటు గెలవక పోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా బండి సంజయ్ ఎందుకు కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేయలేదని, కరీంనగర్ జైల్లో కెసిఆర్ కు గదులు సిద్ధం చేశామని త్వరలోనే అరెస్టు చేసి జైలుకు తరలిస్తామని నాడు ప్రగల్భాలు పలికిన బండి సంజయ్ ఎందుకు మౌనంగా ఉండిపోయారు అలాగే మాజీ మంత్రి గంగుల కమలాకర్ మైనింగ్ మాఫియాలో ఈడీ విచారణను ఎదుర్కొన్నప్పటికీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ పార్లమెంటు సభ్యునిగా మైనింగ్ మాఫియాలో జరిగిన అవక తవకలపై నిజా నిజాలు ప్రజలకు ఎందుకు తెలియజేయలేదు, ఈ వ్యవహారంలో మంత్రి గంగుల నుండి పెద్ద మొత్తంలో బండి సంజయ్ కు ముడుపులు అందినాయని వస్తున్న ఆరోపణలను బండి సంజయ్ ఎందుకు ఖండించలేదన్నారు.
స్మార్ట్ సిటీ పనుల వ్యవహారంలో అవినీతి జరిగిందని కాంగ్రెస్ నాయకునిగా నేను ఢిల్లీలో ఫిర్యాదు చేసినప్పటికీ దీనిపై బండి సంజయ్ ఎందుకు స్పందించలేదు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలపై ఆ పథకాలను వినియోగించుకుంటున్న ప్రజలను, మీ పార్టీ కార్యకర్తలను అడిగి తెలుసుకోవాలి తప్ప అనవసరంగా కాంగ్రెస్ పార్టీ పై బురదజల్లే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి రోళ్ళ సతీష్, మాజీ అధ్యక్షులు ఎండి ఇమ్రాన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహమ్మద్ అమీర్, యూత్ కాంగ్రెస్ నాయకులు అరుణ్ కుమార్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఓసీపీ-3 స్టోర్స్‌ని తనిఖీ చేసిన

కార్పోరేట్ జీఎం

యైటింక్లయిన్ కాలనీ మార్చి 22 (జనంసాక్షి) :
సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రాజెక్టులో కార్పోరేట్ స్టోర్స్ జీఎం మాచరయ్య స్టోర్స్‌ని తనిఖీ నిర్వహించారు. శుక్రవారం ఏరియా ఇంజనీర్ నర్సింహరావు, స్టోర్స్ డీజీఎం రామకృష్ణతో కలిసి స్టోర్స్‌లోని మెటిరియల్ రికార్డులను, మెటిరియల్ ఎన్ని నిల్వ ఉన్నాయో వాటిని పరిశీలించారు. స్టోర్స్‌లో పేరుకొనిపోయిన స్క్రాప్‌ను టెండర్ ద్వారా తీసివేయాలని సూచించారు. ఆయన వెంట ఆర్జీ-1 సెక్యూరిటీ అధికారి వీరా రెడ్డి తదితరులు ఉన్నారు.

శానిటేషన్,హాజరు రికార్డులను తనిఖీ చేసిన కమీషనర్ శ్రీకాంత్

యైటింక్లయిన్ కాలనీ మార్చి 22 (జనంసాక్షి) :
పట్టణములోని కార్పోరేషన్ పరిధిలోని ఐదు డివిజన్లో నగర పాలక సంస్థ కమిషనర్ సీహెచ్. శీకాంత్ శుక్రవారం శానిటేషన్ పనులను పరిశీలించి, సిబ్బంది హాజరు, పలు రికార్డులు పరిశీలించి పలు సూచనలు చేశారు. రోజూ వారీగా ఇండ్ల నుండి చేత్త సేకరించాలని, కాలువలు, రోడ్డులు శుభ్రపరచాలని ఆదేశించారు. సింగిల్ యూస్ కవర్లు గ్లాసులు వాడకం నిషేధం ఉన్నప్పటికీ పలు హోటల్స్ టిఫిన్ సెంటర్లు వాడుతున్నారని తెలిసి తనిఖీలు చేశారు. సింగిల్ యూస్ కవర్లను వాడరాదని వాటికి బదులు జ్యూట్ బ్యాగులు వాడాలని హోటల్స్ టిఫిన్ సెంటర్ యజమానులకు తెలిపారు. లేనిపక్షంలో కవర్లను సీజ్ చేసి అపరాధ రూసుం విధించడం జరుగుతుందని తెలిపారు. ట్రేడ్ లైసెన్స్ రద్దుచేసి దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం మార్చి 31 ముగుస్తుండడంతో 90శాతం వడ్డీ మాఫీ ఆస్తి పన్నులు చెల్లింపులో భాగంగా ఉన్నందున ప్రజలు తొందరగా వారి ఇంటి పన్నులు, నల్లా బిల్లులు, ట్రేడ్ లైసెన్స్ చెల్లించి నగరపాలక సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్వైజర్ అడప సోమేశ్, సిసి శ్రీనివాస్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

నూతన వధువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

యైటింక్లయిన్ కాలనీ మార్చి 22 (జనంసాక్షి) :
పట్టణములోని ఎన్‌సీఓఏ క్లబ్‌లో శుక్రవారం జరిగిన ఎంగేజ్‌మెంటు కార్యక్రమానికి ఆయన హాజరై వధువరులను ఆశీర్వదించారు. ఆర్జీ-2 ఏరియాలో సివిల్ కాంట్రాక్టర్ తన్నీరు రమేష్ కుమార్తె ఎంగేజ్‌మెంటు నిర్వహించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

జీఎం (సేఫ్టీ) కే.హెచ్.ఎన్.గుప్తాకు సన్మానం..

గోదావరిఖని, మార్చి 22, (జనంసాక్షి):
ఇటీవలే రామగుండం రీజియన్‌కు జీఎం (సేఫ్టీ)గా బదిలీపై వచ్చిన కే.హెచ్.ఎన్. గుప్తాను ఆర్జీ-1 పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి ఆహ్వానించారు.

రిటైర్డ్ కార్మికులకు రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాఫీలు ఇవ్వాలి..

● బీఓటి చట్టంలో మార్పులు చేయాలి.. ● అళవందార్ వేణుమాధవ్..

గోదావరిఖని, మార్చి 22, (జనంసాక్షి):
సింగరేణిలో పనిచేసి కార్మికులకు, ఉద్యోగులకు రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్‌లు వెంటనే ఇచ్చే ఏర్పాట్లు చేయాలని సింగరేణి రిటైర్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి అళవందార్ వేణుమాధవ్ సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థలో విశ్రాంత ఉద్యోగులకు రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కొరకు కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ రీజినల్ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం సింగరేణి జిఎం పర్సనల్ (వెల్ఫేర్) 2023 జూలై 27న ప్రకటన జారీ చేయడం జరిగిందని, ఈ ప్రకటన చూసిన రిటైర్డ్ కార్మికులు సుదూర ప్రాంతాల్లో నివసిస్తున్న వృద్ధ పెన్షన్ దారు లందరు అధిక ప్రయాస పడి తమ ఆధార్ కార్డ్, జీవిత భాగస్వామి ఆధార్ కార్డ్, పెన్షన్ తీసుకునే బ్యాంక్ (ఫార్మర్, సర్వేవర్ మోడ్)లో జిరాక్స్ కాపీలు, భార్య భర్తలు కలిసి దిగిన ఫోటోలు, పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీ జిరాక్స్ కాపీలను పని దిగిపోయిన గని సంక్షేమ అధికారి కార్యాలయంలో ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గత ఆరునెలల నుండి సవరించిన పెన్షన్ ఆర్డర్ కొరకు రిటైర్డ్ కార్మికులు ఎదురు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కొన్ని గనుల నుంచి సీఎంపిఎఫ్ కార్యాలయంకు చేరిన దరఖాస్తులను పరిశీలించి కొంత మందికి మాత్రమే సవరించిన పెన్షన్ ఆర్డర్లు వచ్చినాయని, ఇంకా చాలా మంది కి రివైజ్డ్ పిపిఓ కాఫీలు రాలెదని ఆయన పేర్కొన్నారు. ఇంకా చాలా చోట్ల పని దిగిపోయిన గని కార్యాలయాల నుంచి కోల్ మైన్స్ ప్రావిడెంట్ కార్యాలయం కు విశ్రాంత ఉద్యో గుల పత్రాలను పంపడంలో చాలా జాప్యం జరుగు తుందని ఆయన తెలిపారు. సీఎంపిఎఫ్ ఆఫీసుకు చేరిన పత్రాలను పరిశీలించి వెంటనే పాత వారి రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ జారీ చేయాలని ఆయన యాజమాన్యాన్ని కోరారు.
11వ వేజ్ బోర్డ్‌లో పెరిగిన జీతాలను అనుసరించి పెరిగిన పెన్షన్ లెక్కలు సరిచేసి పెన్షన్ పేమెంట్ ఆర్డర్ జారీ చేయాలని బొగ్గు పెన్షన్ దారులు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. కోల్ మైన్స్ పెన్షన్ స్కీం-1998 ప్రకారం గనుల వద్ద ఉన్న రికార్డ్ లో ఉన్న భార్య పేరుతో మాత్రమే నామినీ గా గుర్తించడం జరుగుతుందని, దురదృష్టవశాత్తు భార్య మరణిస్తే పెన్షన్ దారుడు చట్టబద్ధంగా మరో స్త్రీ ని వివాహమాడితే అట్టి రెండవ భార్య పేరును నామినీగా గుర్తించక పోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, సింగరేణి లో ఇలాంటి వారు వందల మంది ఉన్నారని ఆయన తెలిపారు. కనుక చట్టబద్ధం గా వివాహం చేసుకున్న రెండవ భార్యను నామినీగా గుర్తించి పెన్షన్ దారుని తదనంతరం రెండవ భార్యకు కూడా పెన్షన్ వచ్చే విధంగా కోల్ మైన్స్ పెన్షన్ స్కీం సవరించాలని బొగ్గు పెన్షన్ దారులు వేడుకుంటున్నారని ఆయన అన్నారు. ఎన్నో ధర్నాలు చేసిన తరువాత కోల్ మైన్స్ పెన్షన్ స్కీం-1998 ప్రకారం కనీస పెన్షన్ 350 రూపాయల నుంచి కనీస పెన్షన్ 1,000 రూపాయలకు పెంచుతు న్నామని కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారని వెయ్యి రూపాయల పెన్షన్ నేటి ద్రవ్యోల్బణంకు సరి తూగేనా.. ఇది కేవలం కంటి తుడుపు చర్య మాత్రమే నని ఆయన అన్నారు. పెన్షన్ ఫండ్ బలోపేతం కొరకు బొగ్గు యాజమాన్య సంస్థలు, బోర్డ్ ఆఫ్ ట్రస్ట్ సభ్యులు కృషి చేసి కనీస పెన్షన్ పది వేల రూపాయలకు తగ్గ కుండా కృషి చేస్తేనే అవసాన దశలో ఉన్న బొగ్గు పెన్షన్ దారులు తృప్తిగా జీవిస్తారని ఆయన పేర్కొన్నారు.

'ఖని'లో జాతీయ ఓటర్ అవగాహన సదస్సు..

గోదావరిఖని, మార్చి 22, (జనంసాక్షి):
'నీ ఓటే నీ భవిష్యత్-దేశ భవిష్యత్'ను మారుస్తుందని సామాజిక వేత్త అందె సదానందం అన్నారు. శుక్రవారం గోదావరిఖనిలోని మహర్షి డిగ్రీ కళాశాలలో పెద్దపల్లి నెహ్రూ యువక కేంద్ర ఆధ్వర్యంలో జరుగుతున్న 'జాతీయ ఓటర్ అవగాహన' కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా సంకల్ప యూత్ వెల్ఫేర్ అసోసి యేషన్ నిర్వహణలో స్థానిక ట్రినిటి కళాశాలలో ఎన్‌వైపీ అధ్యక్షు లు కె.యాదవరాజు అధ్యక్షతన ఓటరు చైతన్య కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అందె సదానందం, విశిష్ట అతిథిగా దేవి లక్ష్మినర్సయ్య, సామాజిక వేత్త, జేసీఐ మెంబర్ ఎండీ తాజుద్దీన్, ఎన్ఎస్ఎస్ అధికారి సాయిశ్రీ, సెక్రటరీ సంకల్ప సంస్థ, విద్యార్థులు, యువత పాల్గొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు విలువ ఎంతో గొప్పదని, ప్రజల అభివృద్ధి పాటుగా దేశాభివృద్ధి కాంక్షించేదే ఓటు అని, ఓటు ద్వారా మనకు నచ్చిన వ్యక్తిని ఎన్నుకొనే అవకాశం కల్పించిన రాజ్యాంగం ఎంతోగొప్పదని పలువురు అన్నారు. అందుకు ప్రతి ఒక్క ఓటరు స్వార్థానికి, ప్రలోభాలకు లొంగక ఓటు వేసి నిజాయితీ పరులను ఎన్నుకుంటే ప్రజలకు బాగుంటుందన్నారు. ప్రజాస్వామ్యం కల కాలం వర్ధిల్లుతుందని, అదే స్వార్థపరులకు ఓటువేస్తే నీతో పాటుగా ఈ దేశభవిష్యత్తు నిర్మాణం జరగకుండా ఉంటుం దన్నారు. అందరు సమాజ చైతన్యం కోసం కృషి చేసి ప్రజలను 100శాతం ఓటింగులో పాల్గొనేలా చేసే బాధ్యత యువతదేనని సందేశమిచ్చారు, అనంతరం దేశ స్వాతంత్రం కోసం అసువులు భాసిన ధీరకిషోరాలు భగత్‌సింగ్, రాజ్‌గుర్, సుఖ్దేవుల 93వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి..

- రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్..

గోదావరిఖని, మార్చి 22, (జనంసాక్షి):
పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ గోదావరిఖని పట్టణం కేంద్రంలో ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునెలా వారిలో నమ్మకం, భరోసా, భద్రత కలిగేలా గోదావరిఖనికి వచ్చిన సీఆర్పీఎఫ్ బలగాలతో గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి గాంధీచౌక్ మీదుగా లక్ష్మినగర్, రమేష్‌నగర్, తిలక్‌నగర్, పరరామ్‌నగర్ నుండి జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియం వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనకు తావులేకుండా చేయడంలో భాగంగా స్థానిక పోలీసులు, సీఆర్‌పీఎఫ్ బలగాలు ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలందరికీ ఎన్నికల పట్ల భద్రత, భరోసా కల్పించడానికి ఫ్లాగ్‌మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా సమస్యత్మక గ్రామాల పై ప్రత్యేక దృష్టి సారించి కమీషనరేట్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా అల్లర్లు సృష్టించాలని చూస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికలలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సీపీ తెలిపారు. జిల్లాలో అక్రమంగా డబ్బు, మద్యం, ఇతర విలువైన వస్తువులు అక్రమ రవాణా అరికట్టేందుకు చెక్ పోస్ట్ దగ్గర, జిల్లా పరిధిలో ఆకస్మికంగా పకడ్బందీగా నాఖబంది, వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన, అసిస్టెంట్ కమాండెంట్ పరమానంద్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్‌లు ఇంద్రసేనారెడ్డి, రవీందర్, గోదావరిఖని 2వ టౌన్ ఇన్‌స్పెక్టర్ రవీందర్, లింగమూర్తి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్,ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాల సిబ్బంది పాల్గొన్నారు.

అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యారులకు జాతీయ స్థాయి మ్యాథ్స్ , సైన్స్ ఒలంపియాడ్లో అత్యుత్తమ ర్యాంకులు

కరీంనగర్ బ్యూరో, మార్చి 22 (జనంసాక్షి) :
భారతదేశంలో విద్యార్థులందరికి గణిత శాస్త్రంలోని పలు సంస్కరణలను తెలపాలని గొప్ప వ్యక్తి శ్రీ శ్రీనివాస రామానుజన్ గారిని వారు తెలుపుబడిన సూత్రాలు నేటికి ఎంతో మందికి మార్గదర్శకమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో విద్యార్థులు జాతీయ స్థాయిలో బహుమతులు సాధించిన సందర్భంగా నిర్వహింపంబడినటువంటి ప్రత్యేక అభినందన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గణిత శాస్త్రంలో అనేక విషయాలు ఉన్నాయని ఆ విషయాల ద్వారా గణిత శాస్త్రాన్ని సులభంగా నేర్చుగోగల్గుతున్నారని అభిప్రాయపడుతూ ప్రతి ఒక్కరు వారు తెలుపబడిన నిబంధనలను పాటించి గణిత శాస్త్రంలో ముందంజలో ఉండాలని చెప్పారు. విద్యార్థులకు వివిధ దశల్లో ప్రోత్సహం అందిస్తూ ముందంజలో నిలుపుతున్నామని తెలుపూతూ విద్యార్థులందరూ క్రమం తప్పకుండా వివిధ విషయాలలో పట్టు సాధించి వారికి ప్రత్యేక పరీక్షను నిర్వహించి అర్హత సాధించిన వారిని వివిధ పోటీపరీక్షలకు ఎంపిక చేస్తూన్నామని తెలిపారు. ఈ క్రమంలో ప్రముఖ పోటి పరీక్షల సంస్థ అయిన ఒఎంఎన్ అకాడమి వారు నిర్వహించినటువంటి జాతీయ స్థాయి మ్యాథ్స్ ఓలంపియాడ్ లో పాఠశాలకు చెందిన పి. మయాంక్ రెడ్డి. ఎ. విహాన్ కృష్ణ. 3వ తరగతి, రహమాన్, ఆరాధ్య, క్రిషిక్ ప్రిన్స్, 4 వతరగతి తదితర విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించడమే కాకుండా బహుమతులను గెల్చుకున్నారని తెలిపారు. విజేతలందరికి పుష్పగుచ్చాలను అందచేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ , నిర్వహణ బృందం పాల్గొన్నారు.

రామగుండం నియోజకవర్గంలో.. బీఆర్ఎస్ ఇంచార్జీల నియామకం..

మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్..

గోదావరిఖని, మార్చి 22, (జనంసాక్షి):
పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికను పురస్కరించుకొని రామగుండం నియోజకవర్గంలో బి.ఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా పనిచేయాలని రామగుండం మాజీ శాసనసభ్యులు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ కోరారు. పెద్దపల్లి పార్లమెంటు నుంచి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అందులో భాగంగానే రామగుండం నియోజకవర్గంలోని 50 డివిజన్‌లకు,అంతర్గాం పాలకుర్తి మండలాల 28 గ్రామాలకు ఇంచార్జీలను ప్రకటించారు. రామగుండం కార్పోరేషన్ పరిధిలో 1వ డివిజన్‌కు ముదాం శ్రీనివాస్ 2వ డివిజన్‌కు ఎన్వీ రమణరెడ్డి 3వ డివిజన్ కుమ్మరి శ్రీనివాస్ 4వ డివిజన్‌కు నడిపెల్లి అభిషేక్‌రావు 5వ డివిజన్‌కు కల్వచర్ల కృష్ణ వేణీ 6వ డివిజన్ కు కాల్వ శ్రీనివాస్ 7వ డివిజన్‌కు బస్వరాజ్ గంగరాజు 8వ డివిజన్‌కు అల్లం అయిలయ్య 9వ డివిజన్‌కు కవిత సరోజిని 10వ డివిజన్‌కు అడ్డాల గట్టయ్య 11వ డివిజన్‌కు వడ్డెపల్లి శంకర్ 12వ డివిజన్‌కు బోడ్డు రవీందర్ 13వ డివిజన్‌కు రాకం వేణు 14వ డివిజన్‌కు మాధవరావు బయ్యపు ప్రభంజన్ రెడ్డి భక్కయ్య యాదవ్ 15వ డివిజన్‌కు కుమార్‌నాయక్ 16వ డివిజన్‌కు మందల కిషన్ రెడ్డి 17వ డివిజన్‌కు మెడి సదానందం 18 వ డివిజన్ కు బాదె అంజలి దేవి 19వ డివిజన్ కు తాళ్ల రాజయ్య 20 వ డివిజన్‌కు కన్నూరి సతీశ్ కుమార్ 21వ డివిజన్‌కు బోడ్డుపల్లి శ్రీనివాస్ 22వ డివిజన్‌కు కౌశిక లత హరి 23 వ డివిజన్‌కు బుర్ర శంకర్‌గౌడ్ 24వ డివిజన్‌కు సమ్మిరెడ్డి 25 వ డివిజన్‌కు పున్నం శశికుమార్ 26 వ డివిజన్ కు ఆడప శ్రీనివాస్ 27 వ డివిజన్‌కి అచ్చే వేణు 28వ డివిజన్‌కు యాసర్ల తిమ్మెతి 29వ డివిజన్‌కు నూనే శరత్ 30వ డివిజన్‌కు చల్లగయరుగుల మొగిళి 31వ డివిజన్‌కు అడ్డాల రామస్వామి 32వ డివిజన్‌కు అయుత శివకుమార్ 33వ డివిజన్ కు బోబ్బలి సతీశ్ 34 వ డివిజన్‌కు రాజు 35 వ డివిజన్‌కు పాముకుంట్ల భాస్కర్ 36 వ డివిజన్ కు కరక శ్రీనివాస్ 37 వ డివిజన్‌కు పెంట రాజేష్ 38వ డివిజన్ కు జంగపల్లి సరోజిన 39 వ డివిజన్‌కు మేకల కోమురయ్య 40 వ డివిజన్‌కు చల్లా రవీందర్ రెడ్డి 41వ డివిజన్ కు గాధం నందు 42వ డివిజన్‌కు పిల్లి రమేష్ తాళ్ల శ్యాం 43వ డివిజన్‌కు మేతుకు దేవరాజ్ 44వ డివిజన్‌కు ఇనుముల సత్యం 45వ డివిజన్‌కు జిట్టవేన ప్రశాంత్ ముదిరాజ్ 46వ డివిజన్‌కు మేరుగు చంద్రమౌళి 47వ డివిజన్‌కు మేకల సమ్మయ్య 48వ డివిజన్‌కు ముప్పిడి సత్యప్రసాద్ 49వ డివిజన్‌కు నూతి తిరుపతి 50వ డివిజన్‌కుశ్రీరామ్మెజు మహేష్ లను నియమించారు. ఎల్కలపల్లి గ్రామానికి పల్లె శ్రీనివాస్ యాదవ్ గుంటూరు పల్లి గ్రామానికి రాగం శ్రీనివాస్ బసంత్ నగర్కు ముత్యం సంతోష్ గౌడ్ పాలకుర్తి కి విసారపు రమేష్ ఈసాలతక్కళ్లపల్లి కి ఎర్రం స్వామి కొత్తపల్లి శ్రీకాంత్ ఉపసర్పంచ్ రామరావుపల్లెకు మేకల శ్రీనాథ్ పూట్నూర్‌కు రావుల సాగర్ జయ్యరం సత్యనారాయణ గుడిపల్లి కొప్పు రాజేశం కుక్కలగూడూర్ గొంద్ర చందర్ వెంనూర్ కొల లత లింగాపూర్‌కు ఆర్కనపల్లి శ్రీనివాస్ కుందనపల్లి ఆలేటీ గణేష్ రాయదండి ధర్మాజీ కృష్ణ పెద్దంపెట్ కొలిపాక మధుకర్ రెడ్డి టిటిఎస్ అంతర్గాం నూకరాజు విల్లేజ్ అంతర్గాం తుంగపిండి సతీశ్ గోలివాడకు ధరని రాజేష్ మ్యుర్మ్ సంకటి సుధాకర్ ఎల్లంపల్లి ఆరుముళ్ల మహేష్ బ్రాహ్మణపల్లి బండారి ప్రవీన్ ఆకెనపల్లి మేరుగు పోశం సోమన్ పల్లి కొల్లూరి సతీశ్ పోట్యాల ఎదులపూరం వెంకటేష్ మద్దిర్యాల సందెల మల్లయ్య చికలయ్య బరుపటి విస్సంపెట ఎగ్లాస్ పూర్ కు రాములులను నియమించారు.

విరాటపర్వం

భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ మరో మైలురాయిని అధిగమించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో పరుగుల వీరుడిగా రికార్డులు నెల కొల్పిన విరాట్.. టీ20ల్లో చరిత్ర సృష్టించాడు. పొట్టి ఫార్మాట్‌లో 12 వేల పరుగుల క్లబ్‌లో చేరాడు. ఐపీఎల్ 17వ సీజన్ ఆరంభ పోరులో చెన్నై సూపర్ కింగ్స్‌పై కోహ్లీ ఈ ఫీట్ సాధించాడు. తద్వారా టీ20 క్రికెట్‌లో ఈ ఘనతకు చేరువైన తొలి భారత క్రికెటర్‌గా కోహ్లీ చరిత్రపుటల్లోకెక్కాడు. అతడు 360 ఇన్నింగ్స్‌లోనే 12 వేల పరుగులు సాధించడం విశేషం. ఐపీఎల్ 17వ సీజన్ ఆరంభ పోరుకు ముందు కోహ్లీ ఖాతాలో11,994 పరుగులు ఉన్నాయి. చెపాక్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌పై అతడు మరో ఆరు పరుగులు చేసిన రన్ మెషీన్ 12 వేల క్లబ్‌లో చోటు దక్కించు కున్నాడు. ప్రస్తుతానికి టీ20ల్లో అత్యధిక పరుగుల వీరుల జాబితాలో విరాట్ నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. అంతేకాదు చెన్నైపై వెయ్యి పరుగులు పూర్తి చేసుకున్నాడు. గత సీజన్‌లో విరాట్ ఢిల్లీ క్యాపిటల్స్‌పై కూడా 1,000 పరుగులు బాదాడు.

సీఎస్కే జట్టులోకి పేసర్ మతీశా పతిరణ

ఐపీఎల్‌లో తొలి మ్యాచ్‌కు ముందు చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు గుడ్‌న్యూస్ వచ్చింది. గాయం కారణంగా జట్టుకు దూరమైన యంగ్ పేసర్ మతీశా పతిరణ ఫిట్‌నెస్ సాధించాడు. ఈ విషయాన్ని పతిరణ మేనేజర్ ట్విట్టర్ వేదికగా ప్రకటించాడు. అయితే పతిరణకు లంక బోర్డు క్లియరెన్స్ ఇచ్చిన తర్వాతే అతడు సీఎస్కే జట్టులో చేరనున్నాడు. దీంతో ఒకట్రెండు మ్యాచ్‌లకు పతిరణ దూరమయ్యే అవకాశం ఉంది.ఇదిలా ఉండగా.. ఐపీఎల్ 2024 మహా సంగ్రామం నేటి నుంచి ప్రారంభం కానుంది. టోర్నీ తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో ఏ జట్టు గెలుస్తోందనని క్రికెట్ అభిమానులు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. సీఎస్కే కెప్టెన్‌గా ఎంఎస్ ధోని తప్పుకున్న సంగతి తెలిసిందే. సీఎస్కే కెప్టెన్‌గా రుతురాజ్ గైక్వాడ్ వ్యవహరించనున్నాడు. ఈ క్రమంలో ధోని ఎలా బ్యాటింగ్ చేస్తారో, హెలికాప్టర్ షాట్ల గురించి అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఏది ఏమైనా సీఎస్కే హాట్ ఫేవరేట్‌గా నేడు బరిలోకి దిగనుంది.

దోనీవి అన్ని షాకింగ్ నిర్ణయాలే!

ఎంఎస్ ధోని మరోసారి అందరికీ షాకిస్తూ కెప్టెన్సీ నుంచి హఠాత్తుగా తప్పుకున్నాడు. ఐపీఎల్ ప్రారంభానికి కొన్ని గంటల ముందు మహీ చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. మహి మనసులో ఏముందో ఎవరికీ తెలియదు. ఎంఎస్ ధోనీ తన జీవితంలోని ప్రతి ప్రధాన నిర్ణయాన్ని ఎవరికీ తెలియకుండా హఠాత్తుగా ఈ పద్ధతిలోనే తీసుకున్నాడు. క్రికెట్‌లోకి వచ్చాక కూడా పెద్ద జుట్టుతో శాశ్వతంగా కీపర్ బ్యాట్స్‌మెన్‌గా ఆడేందుకు సిద్ధమయ్యాడు. వృత్తిపరంగానే కాదు, వ్యక్తిగత జీవితంలోనూ ధోని ఇలాంటి రహస్య నిర్ణయాలను తీసుకున్నాడు. జులై 4, 2010న ఎంఎస్ ధోనీ ప్రైవేట్ ఈవెంట్‌లో సాక్షిని వివాహం చేసుకున్నాడు. కొంత మంది బంధువులు, సన్నిహితులు మాత్రమే వివాహానికి హాజరయ్యారు. ఆయనకు ఇప్పుడు ఒక కుమార్తె కూడా ఉంది. ఆమె పేరు జీవా. ధోనీ తన జీవితాన్ని చాలా వ్యక్తిగతంగా ఉంచుకుంటాడు. 2014లో భారత జట్టు ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. 35 ఏళ్ల ధోనీ కెరీర్ దూసుకుపోతోంది. అంతా బాగానే ఉంది, కానీ సిరీస్ మధ్యలో, ధోని అకస్మాత్తుగా రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ నిర్ణయంపై క్రికెట్ ప్రపంచం ఆశ్చర్యపోయింది. నాలుగు టెస్టుల సిరీస్‌లో మూడో మ్యాచ్ ముగిసిన వెంటనే, అతను టెస్టుకు వీడ్కోలు పలికాడు. వైట్ జెర్సీలో మళ్లీ భారత్‌కు ఆడలేదు.2017లో ధోని తీసుకున్న మరో షాకింగ్ నిర్ణయాన్ని ప్రపంచం చూసింది.

అట్టహాసంగా తొలి మ్యాచ్ ప్రారంభోత్సవం

గంటల కొద్దీ నిరీక్షణ ముగిసింది. అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తరుణం రానే వచ్చింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్17వ సీజన్ ప్రారంభమైంది. సీఎస్కే వర్సెస్ ఆర్‌సీబీ తొలి మ్యాచ్ ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. బాలీవుడ్ నటులు అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్ తమ అద్భుతమైన డ్యాన్స్‌తో ప్రేక్షకులను అలరించారు. డ్యాన్స్ అనంతరం సోనూ నిగమ్, ఏఆర్ రెహమాన్ తమ గాత్రాల్లో మ్యాజిక్‌ను చాటారు. ఈ స్టార్లను చూసి స్టేడియంలో మ్యాచ్ చూసేందుకు వచ్చిన ప్రేక్షకులు డ్యాన్స్ చేస్తూ కనిపించారు. ఇప్పుడు కలర్‌ఫుల్ ఐపీఎల్ ప్రోగ్రామ్ వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో ఎక్కువగా వైరల్ అవుతున్నాయి. వాస్తవానికి, బాలీవుడ్ నటులు అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్ బడే మియాన్ ఛోటే మియాన్ పాటలో ప్రదర్శనను దొంగిలించారు. అక్షయ్ కుమార్ స్టేజ్‌పై అద్భుతంగా నటించి అభిమానులను ఎంతగానో అలరించాడు. జై-జై శివ శంకర్, హరే కృష్ణ హరే రామ్, చురకే దిల్ మేరా, దేశీ బాయ్, బాలా-బాలా, మస్త్ మలన్ ఝూమ్, హిందుస్తానీ వంటి అనేక పాటలపై అక్షయ్ డ్యాన్స్ చేశాడు. ఇంతలో, టైగర్ ష్రాఫ్ వేదికపై డ్యాన్స్ స్టంట్స్ చేస్తూ కనిపించాడు. వీరిద్దరి వీడియో సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది, ఇందులో అక్షయ్-టైగర్ తమ చేతుల్లో త్రివర్ణ పతాకాన్ని పట్టుకుని మైదానం మొత్తాన్ని చుట్టుముట్టారు.

గుజరాత్ టైటాన్స్ జట్టులోకి జార్ఖండ్ క్రిస్‌గేల్ ఎంట్రీ

ఐపీఎల్ 2024 కోసం రంగం సిద్ధమైంది. నేటి నుంచి ఈ భారత రిచ్ లీగ్ మొదలుకానుంది. అయితే, ఇప్పటికే అన్ని జట్లు తమ స్క్వాడ్‌ను సిద్ధం చేసుకున్నాయి. అయితే, కొన్ని జట్లకు ఆటగాళ్ల గాయాలతో ఇబ్బందులు ఎదురయ్యాయి. కొన్ని జట్లు ఇప్పటికే రీప్లేస్‌మెంట్ చేయగా.. మరికొన్ని జట్లు మాత్రం అదే పనిలో నిలిచాయి. అయితే, జార్ఖండ్‌కు చెందిన పలువురు ప్లేయర్లు ఐపీఎల్‌లో తమదైన ముద్ర వేసేందుకు సిద్ధమయ్యారు. కానీ, ఈ ఏడాది ఐపీఎల్ వేలంలో అదే రాష్ట్రం నుంచి కొనుగోలు చేసిన ఆటగాడు రాబిన్ మింజ్ మాత్రం తన లక్‌ను టెస్ట్ చేసుకోకుండా వెనుదిరగాల్సి వచ్చింది. ఐపీఎల్ 2024 నుంచి అతను ఔట్ కావడమే ఇందుకు కారణం. అతని బహిష్కరణకు కారణం అతని స్పోర్ట్స్ బైక్. అతను రోడ్డుపై ప్రయాణిస్తున్న సమయంలో ప్రమాదానికి గురయ్యాడు. దాని కారణంగా అతను పూర్తిగా ఫిట్‌గా తిరిగి రావడంలో విఫలమయ్యాడు. ఫలితంగా అతని గుజరాత్ ఫ్రాంచైజీ అతనిని తొలగించి, ఐపీఎల్ 2024 కోసం కర్ణాటకకు చెందిన వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ బీఆర్ శరత్‌ను చేర్చుకుంది. జార్ఖండ్‌లోని బొకారో నుంచి వస్తున్న వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ రాబిన్ మింజ్‌ను గుజరాత్ టైటాన్స్ రూ.3.60 కోట్లకు కొనుగోలు చేసింది. కానీ, వేలం జరిగిన కొద్ది రోజులకే ఐపీఎల్‌లో మొదటి గిరిజన ఆటగాడిగా మారబోతున్న రాబిన్ మింజ్ తన కవాసకి సూపర్‌బైక్‌ను నడుపుతూ ప్రమాదానికి గురయ్యాడు. అయితే, ఈ ప్రమాదంలో అతనికి పెద్దగా గాయాలు కాలేదు.. ఐపీఎల్ 2024లో అతను పునరాగమనం చేస్తాడని తెలిపారు. కానీ, ఇప్పుడు బయటకు వచ్చిన వార్త రాంచీ ఎయిర్‌పోర్ట్‌లో పనిచేసే రాబిన్ మింజ్, అతని తండ్రిని షాక్‌కి గురి చేసింది.

గుజరాత్ టైటాన్స్ రాబిన్ మింజ్ స్థానంలో బీఆర్ శరత్‌ను చేర్చుకుంది. కర్ణాటకకు చెందిన రైట్ హ్యాండ్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ బీఆర్ శరత్‌ను గుజరాత్ ఫ్రాంచైజీ అతని ప్రాథమిక ధర రూ. 20 లక్షలకు కొనుగోలు చేసింది. 27 ఏళ్ల శరత్‌కు 20 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు కాకుండా 43 లిస్ట్, 28 టి20 మ్యాచ్‌ల అనుభవం ఉంది. ఐపీఎల్‌ను టీ20 ఫార్మాట్‌లో ఆడతారు. కాబట్టి, ఈ ఫార్మాట్‌లో క్రికెట్‌లో బీఆర్ శరత్ ప్రదర్శనపై దృష్టి పెట్టడం ముఖ్యం. టీ20 క్రికెట్‌లో బీఆర్ శరత్ 42 సిక్స్‌లు, ఫోర్లతో 328 పరుగులు చేశాడు. అతను మొత్తం 28 టి20 మ్యాచ్‌లలో ఈ పరుగులు చేశాడు. ఇందులో 42 సిక్సర్లు-ఫోర్లలో 30 ఫోర్లు, 12 సిక్సర్లు ఉన్నాయి. ఈ కాలంలో బీఆర్ శరత్ స్ట్రైక్ రేట్ 118.84గా ఉంది.

మరోవైపు, ఐపీఎల్ 2024 నుంచి నిష్క్రమించిన రాబిన్ మింజ్ కూడా వికెట్ కీపర్‌గా ఉన్నాడు. ఎడమచేతితో బ్యాటింగ్ చేసేవాడు. ఆ 21 ఏళ్ల ఆటగాడికి మ్యాచ్‌ల అనుభవం లేదు. కానీ, స్టైల్ చాలా దూకుడుగా ఉంటుంది. అందుకే అతన్ని జార్ఖండ్‌కు చెందిన క్రిస్ గేల్ అని కూడా పిలుస్తుంటారు.

మరో ప్రపంచ రికార్డు అంచున ఎంఎస్ ధోనీ

ఐపీఎల్ 2024కి ముందు ఎంఎస్ ధోని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. ఈ సీజన్‌లో మహీ ఆటగాడిగా తన ప్రతిభను కనబరచనున్నాడు. కెప్టెన్సీ భారం నుంచి విముక్తి పొందిన ధోనీ.. మరోసారి సుదీర్ఘ సిక్సర్లు బాదాలని అభిమానులు ఆశిస్తున్నారు. దీంతో పాటు వికెట్ వెనుక చిరుతపులిలాంటి మహి చురుకుదనాన్ని చూసేందుకు అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్‌లో ఇప్పటి వరకు ఎవరూ చేరుకోలేని స్థానాన్ని ధోనీ సాధించే అవకాశం ఉంది.ఐపీఎల్ 2024లో ఎంఎస్ ధోని మరో ప్రపంచ రికార్డు సృష్టించనున్నాడు. ఐపీఎల్‌లో వికెట్ కీపర్‌గా, ధోనీ 138 క్యాచ్‌లు, బ్యాట్స్‌మన్‌ను 42 సార్లు స్టంప్ చేశాడు. ఐపీఎల్‌లో అత్యధికంగా అవుట్ చేసిన ఆటగాడిగా మహీ రికార్డు సృష్టించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్‌లో వికెట్ వెనుక నుంచి మరో నలుగురు బ్యాట్స్‌మెన్‌ల ఇన్నింగ్స్‌ను ముగించడంలో ధోనీ విజయవంతమైతే, %ు%-20 క్రికెట్‌లో 300 అవుట్‌లు చేసిన ప్రపంచంలోనే మొదటి వికెట్ కీపర్‌గా నిలవనున్నాడు. టీ-20 క్రికెట్‌లో ఇప్పటివరకు మొత్తం 296 వికెట్లు తీసిన ధోనీ ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో మహీ తర్వాత, వికెట్ వెనుక నుంచి మొత్తం 276 వికెట్లు తీసిన దినేష్ కార్తీక్ పేరు ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. పాకిస్థాన్ మాజీ వికెట్ కీపర్ కమ్రాన్ అక్మల్ పేరు మూడో స్థానంలో నమోదైంది.

ఎంఎస్ ధోని ఐపీఎల్ 2024లో ఆటగాడిగా చివరిసారిగా కనిపిస్తాడని చాలా మంది భావిస్తున్నారు. గత సీజన్ ముగింపులో, ధోనీ తన అభిమానుల కారణంగా ఈ లీగ్‌లో మరో ఏడాది ఆడాలనుకుంటున్నట్లు చెప్పాడు. సీఎస్కే కెప్టెన్సీ నుంచి కూడా ధోనీ తప్పుకున్నాడు. ఆ తర్వాత ఈ సీజన్ ధోనీకి చివరి సీజన్ అని అందరూ నమ్ముతున్నారు. మహీ కెప్టెన్సీలో ఐదుసార్లు చెన్నై ఛాంపియన్‌గా నిలిచింది.

వేగవంతమైన చెరువు సుందరీకరణ పనులు

- రేగులకుంట చెరువు పరిరక్షణకు కట్టుబడి ఉన్నా
- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి, మార్చి 22 (జనంసాక్షి) :

రేగులకుంట చెరువు పరిరక్షణకు తాను కట్టుబడి ఉన్నానని... ఎలాంటి పరిస్థితులు ఎదురైనా వెనకడుగు వేయబోనని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఈ మేరకు సేల్స్ ఫోర్స్ ఐటీ పరిశ్రమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ నిధుల క్రింద కోటి యాభై లక్షల రూపాయలను వెచ్చించి చేపడుతున్న రేగులకుంట చెరువు సుందరీకరణ పనులను శుక్రవారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేగులకుంట చెరువు సుందరీకరణ పనులు పూర్తయితే చెరువు దశ దిశ మారనుందని, చెరువు భూమి అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించే బాధ్యతను తాను స్వయంగా తీసుకోవడం జరిగిందన్నారు. రేగులకుంట చెరువులోకి పరిసర ప్రాంతాల నుండి మురుగునీరు వచ్చి చేరుతున్నందున నిరంతా కలుషితమైందని... రేగులకుంట చెరువు సుందరీకరణ పనులద్వారా తిరిగి పూర్వవైభవాన్ని సంతరింపజేసుకునేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామన్నారు. సేల్స్ ఫోర్స్ ఐటి పరిశ్రమ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సామాజిక బాధ్యతలో భాగంగా రేగులకుంట చెరువు సుందరీకరణ పనులను నిర్వహించడానికి కోటి యాభై లక్షలు విరాళంగా అందించడం ఆహ్వానించప్పదగ్గ పరిణామం అని... ఇలాంటి సామాజిక సేవలో మరిన్ని కంపెనీలు ముందుకు వస్తే శేరిలింగంపల్లి ని అద్భుత ప్రగతి పథంవైపు మళ్ళిస్తానని అరికపూడి ధీమాను వ్యక్తం చేశారు.

చెరువు సుందరీ కరణ క్రమంలో చెరువు కట్టలు మరింత దృఢంగా నిర్మించడానికి నేటిపారుదల శాఖ అధికారులు పకడ్బందీ వ్యూహంతో వ్యవహరించాలని, రేగులకుంట చెరువులోకి మురుగు నీటిని రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. చెరువు చుట్టూ భూగర్భ డ్రైనేజీ మురుగునీటి కాలువను నిర్మించాల్సిన అవసరం ఉందని, చెరువు అలుగు మరమ్మత్తులు, ఇతర పునరుద్ధరణ పనులు, ఉదయం సాయంత్రం ఆదాచారులకు వెసులుబాటుగా ఉండేలా మార్నింగ్ వాక్ ట్రాక్ ను సుందరీకరణ పనులలో భాగంగా నిర్మించనున్నామని ఎమ్మెల్యే వివరించారు. వీలైనంత త్వరలో రేగులకుంటను అభివృద్ధిపరిస్తే ఓవైపు మురుగునీరు, అనారోగ్య సమస్య సమసిపోయి ఆహ్లాదకరమైన చెరువుతోపాటు మార్నింగ్ వాక్ ట్రాక్ ఎమ్మెల్యే భరోసాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సేల్స్ ఫోర్స్ ఐటీ కంపెనీ ప్రతినిధులు చైతన్య తాళ్లూరి, రాము, మాదాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నాయకులు రాజశేఖర్, అవినాష్, కాశీనాథ్ యాదవ్, సీతారామయ్య పాల్గొన్నారు.

నీటి వనరులు ఆక్రమణలకు గురికాకుండా పరిరక్షించాలి

ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించాలి

జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్

హైదరాబాద్ సిటీ,మార్చి22(జనంసాక్షి):

నగరంలోని నీటి వనరులు ఆక్రమణలకు గురి కాకుండా పరిరక్షించడానికి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.శుక్రవారం బుద్ధాభవన్ లోని ఈ వి డిఎం కార్యాలయ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జీహెచ్ఎంసి పరిధిలో గల అన్ని చెరువుల వద్ద ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ బౌండరీ లకు సంబంధించిన మ్యాప్‌లను చెరువుల వద్ద ప్రదర్శించాలని కమిషనర్ సూచించారు.లేక్ ప్రొటెక్షన్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఈ కమిటీ సభ్యులచే వాట్సప్ గ్రూపులను చైతన్య పరచాలని,మొబైల్ యాప్ ఇవ్వాలని,అందులో ఇన్స్పెక్షన్ రిపోర్ట్ పెట్టాలన్నారు.ఎఫ్ టి ఎల్ ,బఫర్ లో అక్రమ నిర్మాణాలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని,అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే వెంటనే నోటీసులు జారీ చేసి చర్యలు చేపట్టాలని సూచించారు.అంతేకాకుండా చెరువు బఫర్ జోన్ లో నిర్మించే భవనాలు ఉన్న పక్షంలో నోటీస్ లు జారీ చేయాలన్నారు.ఈ సమావేశంలో ఈ వి డి ఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, అడిషనల్ కమిషనర్లు శివకుమార్ నాయుడు,సునంద,జోనల్ కమిషనర్లు హేమంత్ బోర్కడే,స్నేహ షబరీష్,అభిలాష అభినవ్,రవి కిరణ్ ,వెంకన్న, ముకుందా రెడ్డి, ప్రాజెక్టు ,లేక్స్ సీ ఈ దేవానంద్, ఎస్ ఈ ఆనంద్, ఈ ఈ లు,చీఫ్ ఎంటామాలజి డా రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

రెవిన్యూ యంత్రాంగం మెలుకువతో ఉన్నాట్టా..? లేనట్టా..?

- మట్టి మాఫియాతో కనుమరుగవుతున్న మట్టి గుట్టలు
- ప్రతిరోజు వందల లారీల్లో మట్టి తరలింపు
- రాత్రి పగలు యధేచ్ఛగా తవ్వకాలు
- పట్టించుకోని రెవిన్యూ అధికారులు
- పై అధికారులకు తప్పుడు సమాచారమిస్తున్న కిందిస్థాయి సిబ్బంది..?

పాలేరు ఆర్‌సి ఇంచార్జీ, జనంసాక్షి :

శిశుపాలుడు ఎన్ని తప్పులు చేసినా శ్రీకృష్ణుడు ఎంతో ఓర్పుతో మన్నిస్తూ వస్తాడు.. ఇక అతని వందో తప్పు పూర్తయ్యాక మాత్రం శిరస్సు ఖండించి హతమారుస్తాడు.. ఇదే తీరున ఎవరి పాపాల భారమైనా పండే వరకూ వేచి చూడాల్సి వస్తుందేమో..! ఖమ్మం రూరల్ మండలంలో మట్టి రాయుళ్ళా ఆగడాలు కూడా శిశుపాలుడి పాపాలు మాదిరిగానే పెరిగిపోతున్నాయి... ప్రభుత్వ భూముల్లో ఉన్న గుట్టలను అక్రమంగా తరలిస్తూ ప్రతి రోజు లక్షల రూపాయలను భూ కబ్జాదారులు అర్జిస్తున్నారు. ఈ విషయం రెవిన్యూ, మైనింగ్, పోలీస్ అధికారులకు తెలిసి కూడా మిన్నకుండి కళ్లుండి కబోదుల్లా వ్యవహరిస్తున్నారు. ఇక నిబంధనల మాటకొస్తే అధికార యంత్రాంగానికి చిన్నా చితకా.. పేదాసాదా గుర్తుకొస్తారు గానీ ఇలాంటి మట్టి బాబులు మాత్రం కంటికి కనిపించరు... తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నప్పటికి గ్రామాల్లో ఇప్పటికి టిఆర్ఎస్ నాయకులదే హవా నడుస్తుంది. ఇందుకు నిదర్శనమే గ్రామాల్లో నడుస్తున్న మట్టి తవ్వకాలు.. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ మట్టి తవ్వకాల దళారులపై ఉక్కుపాదం మోయ్యవల్సిన అవసరం ఎంతైనా ఉంది...

జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉన్న ఖమ్మం రూరల్ మండలంలో రియల్ ఎస్టేట్ వెంచర్లు పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. చిన్నాచితకా ఎన్ని వెంచర్లు పుట్టుకొచ్చినా కొందరు మాత్రం తమ హవాను కొన సాగిస్తూనే ఉన్నారు. ఈ వెంచర్లకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం లే అవుట్ అనుమతులు, ల్యాండ్ కన్వర్షన్లు నిక్కచ్చిగా ఉంటాయా..? అంటే ఏదో తు.తు మంత్రంగానే ఉంటాయి. ఏదో కొద్ది పాటి భూమికి అనుమతులు తీసుకుని ఆ పేరిట పదుల ఎకరాల్లో వెంచర్లు వేసి వ్యాపారం సాగించడం ఇప్పుడు రియల్టర్లకు అలవాటుగా మారిపోయింది. కానీ అధికారులకు వారి నిబంధనలు గుర్తుకొచ్చేనరికి చిన్నా చితకా రియల్ ఎస్టేట్ వెంచర్లు గుర్తుకొస్తాయి. అప్పుడు హడావుడిగా బయల్దేరి వాటిపై తమ ప్రతాపాన్ని చూపిస్తారు.

యధేచ్ఛగా మట్టి తవ్వకాలు..!!

ఖమ్మం రూరల్ మండల పరిధిలోని వెంకటాయపాలెం, ఆరెకోడు, ఆరెకోడుతండా, తనగంపాడు, తెల్దారుపల్లి, మద్దులపల్లి గ్రామాల్లో యధేచ్ఛగా మట్టితవ్వకాలు నిర్వహిస్తున్నారు. ఈ తంతంగా అంతా రెవిన్యూ, మైనింగ్ అధికారులకు తెలిసినప్పటికి ఈ ఒక్కరోజు అయినా ఈ తోలకాలపై దాడులు నిర్వహించలేదన్న ఆరోపణలు విని వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకోని ఈ మట్టితోలకాల ఆగడాలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

కులగణన ప్రక్రియపై కసరత్తు మొదలు పెట్టండి

- జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి
- బీసీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశంతో జాతీయ బీసీ దళ్ ప్రతినిధి బృందం భేటీ

హైదరాబాద్, మార్చి 22 (జనంసాక్షి) :

లోక్ సభ ఎన్నికల కోడ్ అమలుకు ముందే జీవో ఎంఎస్ నెంబర్ 26 ద్వారా ప్రభుత్వం కుల గణన చేపడుతున్నట్టు ప్రకటించినందున తక్షణమే ఈ ప్రక్రియపై కసరత్తును మొదలు పెట్టాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి కోరారు. ఈ మేరకు శుక్రవారం నాడు ఒక ప్రతినిధి బృందం సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంతో ప్రత్యేకంగా భేటీ అయింది. బలహీనవర్గాలు దశాబ్దాలుగా తమ వాటా తమకు ఇవ్వాలని కోరుతున్న నేపథ్యంలో రాష్ట్రం ప్రభుత్వం ముందుకు వచ్చి సామాజిక ఆర్థిక కులగణనకు ముందుకు రావడం శుభ పరిణామమని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఉత్తర్వులను జారీ చేయడం హర్షించదగ్గ పరిణామం అని అన్నారు. ఈ సందర్భంగా బుర్ర వెంకటేశంతో మాట్లాడుతూ కులగణన ప్రక్రియ చేపట్టడానికి ముందు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించడానికి ఒక సమగ్రమైన ప్రశ్నావళిని రూపకల్పన చేయవలసి ఉంటుంది.

ఎన్యుమరెటర్లకు శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది, నియమ నిబంధనలతో కూడిన కరదీపికను రూపొందించాల్సి ఉంటుంది. ఇవన్నీ ముందస్తుగా పూర్తి చేసుకుంటే కుల సర్వేకు మార్గం సులువు అవుతుందని ప్రతినిధి బృందం తెచ్చారు ప్రతినిధి బృందం ఆయన దృష్టికి తెచ్చారు. జూన్ నెల వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుంది. ఆలోపుగా పైన పేర్కొన్న మిగతా విషయాలన్నీ పూర్తి చేసుకుంటే త్వరితగతిన సర్వేను చేపట్టి పూర్తిచేసే అవకాశం ఉంటుందని సూచించినట్లు ప్రతినిధి బృందం పేర్కొంది.

బుర్ర వెంకటేశం హామీ

దుండ్ర కుమారస్వామి నేతృత్వంలో కలిసిన ప్రతినిధి బృందానికి కుల సర్వే పూర్తి చేయడంలో ప్రభుత్వం అన్ని చర్యలను చేపడుతున్నదని హామీ ఇచ్చారు. ఇప్పటికే జీవో 26 విడుదల చేసినందున విధివిధానాల ఖరారులో మిగతా అన్ని అంశాలను ప్రభుత్వం దశలవారీగా చేపడుతుందని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇందుకు ప్రభుత్వం చిత్తశుద్ధిగా కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేంద్ర బాబు, శ్రీనివాస్ సుందర్, రాజేందర్ పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
23 మార్చి 2024

ఆదర్శమూర్తుల పేరిట పురస్కారం అనుసరణీయం

- సుప్రీంకోర్టు న్యాయమూర్తి(రిటైర్డ్) జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి
- జహీరుద్దీన్ అలీఖాన్ స్మారక పురస్కారాల పోస్టర్ ఆవిష్కరణ

హైదరాబాద్, మార్చి 22 (జనంసాక్షి) : సమాజానికి సేవలందించిన మహనీయులు, ఆదర్శమూర్తుల పేరిట పురస్కారాలు అందించడం అనుసరణీయమని సుప్రీం కోర్టు న్యాయమూర్తి (రి) జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల సంఘం (టీయూజేఎస్) ఆధ్వర్యంలో జహీరుద్దీన్ అలీఖాన్ స్మారక పురస్కారాలకు (2023-24) సంబంధించిన పోస్టర్‌ను జుబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యమ జర్నలిస్టుల సంఘం పురుడు పోసుకున్న అతికొద్ది రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనీయమన్నారు. మానవీయ కథనాలకు రాష్ట్ర స్థాయి పురస్కారం అందించడం, అందుకు భారీ నగదు బహుమతులు కూడా ప్రకటించడం పట్ల సంఘం నేతలను అభినందించారు. తెలుగు, ఉర్దూ ప్రింట్ మీడియా జర్నలిస్టులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పురస్కారాలు పాత్రికేయులను మరింత ప్రోత్సహిస్తాయని, ప్రతి ఒక్కరూ సమాజానికి దోహదపడే వార్తా కథనాలను అందించి ఉత్తమ జర్నలిస్టుగా గుర్తింపు పొందాలని ఆయన అభిలాషించారు. ఈ సందర్భంగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని టీయూజేఎస్ అధ్యక్షులు ఎంఎం రహమాన్, ప్రధాన కార్యదర్శి టి రమేష్ బాబు, పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు పసునూరి రవీందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సయ్యద్ అబీద్ హుస్సేన్ (అబ్బాస్), జర్నలిస్టు రవితేజ తదితరులు పాల్గొన్నారు.

కలుషితమంటూ కట్టుకథలు!

- మున్సిపల్‌ను బదునాం చేస్తే సహించం
- మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి

జగిత్యాల ప్రతినిధి, మార్చి 22 (జనంసాక్షి) : గతంలో మున్సిపల్ పరిపాలన కు ఇప్పటి మున్సిపల్ పరిపాలన కు చాలా మార్పు ఉంటుంది. పరిపాలన చేపట్టి నెల కూడా కావడం లేదు అప్పుడే కట్టుకథలతో బురదలడం మొదలుపెట్టారు. పట్టణ ప్రజలకు కలుషిత తాగునీరు అందిస్తున్నారని ప్రచారం చేయడం సరైంది కాదని మున్సిపల్ చైర్ పర్సన్ ఆడవాళ్ళ జ్యోతి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో జనం సాక్షితో మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో జగిత్యాల మున్సిపాలిటీ పీకల్లో అవినీతిలో కోల్పోయిందని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మున్సిపాలిటీ లో ఉన్న అనేక అవినీతి లోపాలను సరి చేస్తున్నామని అన్నారు. పట్టణ ప్రజలకు తాగునీరు అందించే ఫిల్టర్ బెడ్ పరిశీలన చేశామని ఓరి ట్యాంకులను కూడా శుభ్రపరచామని కలుస్తనీరు ఇప్పటివరకు సరఫరా కాలేదని మీడియా ముందే ఫిల్టర్ బెడ్ దగ్గర పట్టణ ప్రజలకు అందించే నీటిని తాను తాగి చూపించానని చైర్ పర్సన్ మున్సిపల్ వాటర్ తాగిన ఫోటో ఒకటి విడుదల చేశారు. మున్సిపాలిటీలో ఉన్న లోపాలను ఎత్తిచూపాలే కానీ కట్టుకథలు అల్లి ప్రజలను గందరగోళంలో పడవేయొద్దని విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని వేసవిని దృష్టిలో పెట్టుకొని నీటి ఎద్దడి లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

పాలిటెక్నిక్ విద్యార్థిని బలవన్మరణం

భూపాలపల్లి, మార్చి 22 (జనంసాక్షి) : పురుగుల మందుతాగి పాలిటెక్నిక్ విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడింది. ఈ విషాదకర సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. చిట్యాలకు చెందిన భీముని వైష్ణవి (20) బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఈఐ సెకండ్ ఇయర్ చదువుతున్నది. కాగా, కళాశాల లెక్చరర్లు సాంబయ్య, మాలతి, నాగరాజుల వేధింపుల కారణంతోనే వైష్ణవి ఆత్మహత్యకు పాల్పడిందని తండ్రి నరసింహులు చిట్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పీఆర్సీ కమీషన్‌ను కలిసిన ఉపాధి, శిక్షణా శాఖ గెజిటెడ్ అధికారుల సంఘం

హైదరాబాద్, మార్చి 22 (జనంసాక్షి) : తెలంగాణ ఉపాధి, శిక్షణా గెజిటెడ్ సంఘం ఆధ్వర్యంలో పీఆర్సీ కమిషనర్ కలిసి గత పీఆర్సీ-2020లో ఉద్యోగులకు జరిగిన ఆర్థిక నష్టాన్ని తెలిపారు. ఐటీఐల స్థితిగతులు, పారిశ్రామిక రంగంలో ఐటీఐ పాత్రపై పీఆర్సీ కమిషనర్ శివశంకర్ అడిగి తెలుసుకున్నారు. ఐటీఐ అడ్మిషన్లు, ఎగ్జామ్స్, నాప్స్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. టెట్ గోవా రాష్ట్ర అధ్యక్షులు పి. శ్రీనివాస్ రోజురోజుకు పెరుగుతున్న పని ఒత్తిడి గురించి తెలియజేశారు. టెట్ గోవా కార్యదర్శి సీతారాములు డిపార్ట్‌మెంటు గురించి వివరించారు. టీజీవో హైద్రాబాద్ అధ్యక్షులు కృష్ణా యాదవ్ పేద విద్యార్థులకు ఉపాధి చూపేది ఐటీఐ అని కమిషనర్‌కు వివరించారు. టెట్ గోవా కోశాధి కారి పీవీరావు వర్క్ లోడ్ పెరిగి పోతుందని, సెంట్రల్ స్కీమ్స్ ఇంప్లిమెంట్ చేస్తున్నామని తెలిపారు. అసోసియేట్ అధ్యక్షులు జుమ్లా నాయక్ లాస్ట్ పీఆర్సీలో ఒక స్టేజ్ తగ్గిందని, కనీసం ఈ పీఆర్సీలో నైన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. టెట్ గోవా తరపున పీఆర్సీ కమీషన్‌కు డిపార్ట్‌మెంటు అన్ని విషయాలు వివరంగా తెలిపారు. ప్రతి విషయాన్ని క్లుప్తంగా తెలుసుకుని సానుకూలంగా స్పందించారు.

శాలివాహనుడి స్ఫూర్తితో కుమ్మరులు రాజ్యాధికారం చేపట్టాలి

- రిటైర్డ్ డీఐజీ డాక్టర్ జె.పూర్ణ చందర్‌రావు
- శాలివాహనుడి జయంతి వేడుకలు

హైదరాబాద్, మార్చి 22 (జనంసాక్షి) : శాలివాహనుడి స్ఫూర్తితో కుమ్మరులు రాజ్యాధికారాన్ని చేపట్టాలని రిటైర్డ్ డీఐజీ డాక్టర్ జె.పూర్ణచందర్‌రావు అన్నారు. శాలివాహన ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ టాంక్ బండ్ వేదికగా శాలివాహనుడి జయంతి ఘనంగా నిర్వహించారు. సేవా అధ్యక్షులు డాక్టర్ రవి శంకర్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ డీఐజీ పూర్ణచందర్‌రావు ప్రసంగిస్తూ శాలివాహనుడు కుమ్మరుల ముద్దు బిడ్డని చారిత్రక పురుషుడని , భారతదేశంను పాలించిన రాజులలో గొప్పవాడని ఈ వీరుని పేరున శాలివాహన శకం ప్రారంభమైందని , విదేశీ రాజుల గుండెల్లో నిద్రపోయిన సింహస్వప్నమని బహుజనులకు స్ఫూర్తి ప్రదాత విక్రమార్కున్ని జయించిన వీరుడుకుమ్మరులు,బహుజనులు శాలివాహనుడిని స్ఫూర్తిగా తీసుకుని రాజ్యాధికారం చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ కుమ్మర సంఘం,880/2014 రాష్ట్ర శాఖ, తెలంగాణ ఎకానమిక్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కనకయ్య మాట్లాడుతూ కుమ్మర కులంలో జన్మించిన శాలివాహనుడు రాజ్యం ఏలడం ఆదర్శనీయమన్నారు. శాతవాహనులే శాలివాహనులనిదక్షిణభారతదేశం పాలించడంతోపాటు ఉజ్జయినినీ రాజదానిగా చేసుకునీ ఉత్తర భారతదేశంను పాలించిన విక్రమార్కున్ని ఓడించగా భారతదేశం అంతా శాలివాహనుడి ఏలుబడిలోనికి వచ్చిందన్నారు. శాతవాహనులు కోటిలింగాలను, ప్రతిష్ఠాన పురంను,ధాన్యకటకంలను రాజదానులుగా చేసుకుని 400 సం"రాలకు పైగా 32 మంది రాజులు పాలించారు. వీరిలో హాలుడు,గౌతమిపుత్ర శాతకర్ణి, పులోమావి, యజ్ఞశ్రీ శాతకర్ణి ముఖ్యులనీ, స్త్రీల అభివృద్ధికి సంక్షేమానికి అత్యంతగౌరవం ఇచ్చారన్నారు. శాలివాహనుడు 400,000వేలకు పైగా పద్యాలు రచించారనీ రాజకవనీ అన్నారు. కుమ్మర సంఘాల నాయకులు మాట్లాడుతూ కుమ్మరులు ఐక్యంకావాలని ఐక్యతతో బలంపుంజుకునీ చైతన్యమై శాలివాహనుడిని ఆదర్శంగా తీసుకొని ఆత్మగౌరవంతో హక్కుల రక్షణకు ముందుకు సాగాలన్నారు. కుమ్మర సామాజిక వర్గానికి చెందిన మహాపురుషులు శాస్త్రవేత్తలు రచయితల వర్ధంతులు 'జయంతుల నిర్వహణలో బి 'సి వర్గాలను బహుజనులు భాగస్వాములు చెయ్యటానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. శాలివాహన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని కోరుతూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శాలివానుని విగ్రహానికి పూల మాల వేసి జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కుమ్మర సంఘం రాష్ట్ర నాయకులు నడికుడి జయంతరావు, బండారు బిక్షపతి, ఎం.శివానంద్, దర్పల్లి మహేందర్, సేవా ఎడ్యుకేషన్ ట్రస్ట్ మోహన్‌రావు, క్షీరసాగర్ మోహన్‌రావు, ఎలిశాల కృష్ణ, దశరథరావు, సైదయ్య, రాము ప్రజాపతి, నేదునూరి సరిత కుమారి తదితరులు హాజరయ్యారు.

సకల జనులంతా చల్లగా ఉండాలి

హైదరాబాద్, మార్చి 22 (జనంసాక్షి) : హైదరాబాద్ లోని జైపూర్ కాలనీ,నాగోల్ శ్రీ శిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ 12వ వార్షికోత్సవం సందర్భంగా దేవాలయంని దర్శించుకుని సాయి నాధుడిని దర్శనం చేసుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన..ఆశీర్వాదం తీసుకున్న తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ఈ కార్యక్రమంలో చైర్మన్ కొలను వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొరివి జంగయ్య గుప్తా, కోశాధికారి రావుల రంజిత్ గౌడ్ వ్యవస్థాపక అధ్యక్షుడు గుణగంటి రాములు గౌడ్ సోమయ్య పాల్గొన్నారు.

శాలివాహనుని జీవిత చరిత్రను పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి

- తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర కోశాధికారి నమిలకొండ ప్రభాకర్

కరీంనగర్, మార్చి 22 (జనంసాక్షి) : తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో శాలివాహన జయంతో త్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ కుమ్మర సంఘం రాష్ట్ర కోశాధికారి నమిలికోండ ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర 'ప్రభుత్వాలు నూతన విద్యావిధానంలో బహుజన మూలాలు ఉన్న రాజుల చరిత్రను వెలికి తీయాలని శాలివాహనుని జీవితచరిత్రను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి నాంపెల్లి శంకర్, మాట్లాడుతూ కుమ్మర కులస్థులు శాలివహనున్ని స్ఫూర్తిగా తీసుకొని రాజ్యాధికారంలో భాగస్వాములు కావాలన్నారు. కుమ్మర వృత్తి సృజనకు కుమ్మర్లు ప్రతిభకు పాలనా వ్యవస్థలో అగ్రగామిగా నిలిచిన వ్యక్తులను యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి కొరేపు లక్ష్మయ్య కుమ్మర కుల బంధువులు పాల్గొన్నారు. శాలివాహనుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రభుత్వం శాలివాహనుని జయంతిని అధికారికంగా నిర్వహించాలని సమావేశం తీర్మానిస్తూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఎస్సీ వర్గీకరణ పేరుతో బీజేపీ, బీఆర్ఎస్ రాజకీయం

- వాడుకుని వదిలేస్తున్న రెండు పార్టీల నేతలు
- మాదిగలకు అన్యాయం చేస్తున్న మందకృష్ణ మాదిగ
- మల్లు రవి గెలుపు కోసం కృషి చేస్తానన్న సంపత్

హైదరాబాద్, మార్చి 22 (జనంసాక్షి) : ఎస్సీ వర్గీకరణ పేరుతో రాజకీయ ప్రయోజనాల కోసం మాదిగలను బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వాడుకుంటున్నాయని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అన్నారు. శుక్రవారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... రెండున్నర దశాబ్దాలుగా ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వర్గీకరణ పేరుతో మాదిగల హక్కులను మోసం చేసే కుట్రలు జరుగుతున్నాయని చెప్పారు. మాదిగ జాతిని బీజేపీ, బీఆర్ఎస్ అణగదొక్కాయని ధ్వజమెత్తారు. ఏ ఎండకు ఆ గొడుగు పడుతున్న ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను హెచ్చరించారు. మాదిగల ఆత్మ గౌరవాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి తాకట్టు పెట్టొద్దని అన్నారు. రిజర్వేషన్లకు మొదటి అడుగు వేసిందే కాంగ్రెస్ అని చెప్పారు. పలు సందర్భాల్లో కాంగ్రెస్‌నే న్యాయబద్ధంగా రిజర్వేషన్లను అమలు చేయగలదని మంద కృష్ణ మాదిగ చెప్పలేదా అని ప్రశ్నించారు. ప్రధాని మన్మోహన్ హయాంలో వర్గీకరణ రాష్ట్రాలకు అప్పజెప్పాలనీ ఉషా మెహ్రో కమిషన్‌ను కాంగ్రెస్ వేసిందని తెలిపారు. పదేళ్లపాటు మాదిగలను బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు నిలువునా ముంచాయని విరుచుకుపడ్డారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో మాదిగలు ఆగమవుతుంటే మంద కృష్ణ మాదిగ ఎక్కడున్నారని ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉషా మెహ్రో కమిషన్ వేసిందని మంద కృష్ణకు తెలియదా..? అని నిలదీశారు. 341(జీ) సవరించి ఉషా మెహ్రో కమిషన్ నివేదికను బీజేపీ ప్రభుత్వం ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదు..? అని నిలదీశారు. బీజేపీనే దళితుల వ్యతిరేక పార్టీ, దళితుల హక్కులను కాలరాసే పార్టీ అని చెప్పారు. మనువాద పార్టీ బీజేపీని భుజాన ఎత్తుకోవడం మంద కృష్ణకు మంచిది కాదన్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. మాదిగలకు తమ పార్టీలోనే న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ చరిత్రే సామాజిక న్యాయమని చెప్పారు. మోదీ కౌగిలింతలకు మందకృష్ణ లొంగిపోయారా..? అని ఎద్దేవా చేశారు. బీజేపీని మోయమంటున్న మంద కృష్ణ పదేళ్లలో ఆ పార్టీ దళితులకు ఏం చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. దళిత బిడ్డ అయినందుకే సంపత్ కుమార్‌కు కాంగ్రెస్ టికెట్ ఇవ్వలేదని మంద కృష్ణ అంటున్నారని చెప్పారు. గ్రామీణ బిడ్డ అయినా తనను గుర్తించి కాంగ్రెస్ ఎమ్మెల్యేను చేసిందని తెలిపారు. కాంగ్రెస్ తనకు గాడ్ ఫాదర్‌లాంటిదని అన్నారు. మరో 20 ఏళ్ల పాటు సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలో ఉంటుందని చెప్పారు. దళితుల ఆత్మ గౌరవాన్ని మంద కృష్ణ మోదీకి తాకట్టు పెట్టారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ లేకుంటే ఆయన ఎక్కడ ఉండేవారో తెలుసుకోవాలని అన్నారు. మంద కృష్ణ కళ్లకు బీజేపీ ముసుగు తొడిగిందని మండిపడ్డారు. మాదిగల జాతికే వ్యతిరేకమైన కమలం పార్టీని ఆయన ఎందుకు మోస్తున్నారో, ఎలా అంటకాగుతున్నారో జవాబు చెప్పాలని అన్నారు. తనకు అన్యాయం జరుగుతుందని హై కమాండ్‌కు లేఖ రాశానని అధిష్ఠానం నిర్ణయం తీసుకున్నాక ఆ నిర్ణయానికి కట్టుబడి ఉన్నానని చెప్పారు. కాంగ్రెస్ గొడుగు కింద ఎదిగానని.. ఆ గొడుగు కిందే ఒదిగి ఉంటానని సంపత్ కుమార్ అన్నారు. అంతకు ముందు... సంపత్ కుమార్‌తో నాగర్ కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి శుక్రవారం నాడు భేటీ అయ్యారు. సంపత్ ఇంటికి వెళ్లి తనకు సహకారం అందించాలని కోరారు. ఇప్పటి వరకు నాగర్ కర్నూల్ స్థానాన్ని సంపత్ ఆశించారు. సీఎం రేవంత్‌రెడ్డిని సంపత్, మల్లు రవి కలిశారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్‌లో కాంగ్రెస్ విజయానికి చేయాల్సిన వ్యూహంపై చర్చించారు. మల్లు రవి, సంపత్ కుమార్‌లతో సుదీర్ఘంగా చర్చించారు. నాగర్ కర్నూల్‌లో విజయం సాధించేందుకు ఇద్దరు నాయకులకు సీఎం రేవంత్ దిశా నిర్దేశర చేశారు.

కాంగ్రెస్‌లో చేరికలు ముమ్మరం

- కండువా కప్పుకున్న హస్తినాపురం కార్పోరేటర్

హైదరాబాద్, మార్చి22 (జనంసాక్షి) : కాంగ్రెస్‌లోకి వలసతు కొనసాగుతున్నాయి. హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జీ దీపాదాస్ మున్షీ, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు సమక్షంలో ఆమె కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవస్థానం మాజీ చైర్మన్ ఈశ్వరమ్మయాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, జీహెచ్ఎంసీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105